తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 305 పేజీలు: 16 వెల: 6.50



3-12pg2exHMNWJQE.qxd:3-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1





సోమవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సిఆర్డీయే 41వ అథారిటీ సమావేశం

# అమరావతి నిర్మాణం

>>రోడ్డుకూ అనుమతి రావడంతో దీనికి అనుగుణంగా దాని మధ్యలో ఉన్న ప్రాంతం మొత్తాన్ని కలపేలా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఇప్పటికే ఇన్నర్‌రింగురోడ్డుకు సర్వే నెంబర్లు కూడా ప్రకటించామన్నారు. కేంద్రం కూడా నిధులు ఇస్తామని చెబుతున్న నేపథ్యంలో అతిత్వరలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని పరిధిలోకే ప్రస్తుతమున్న విజయవాడ కార్పొరేషన్, తాడిగడప, కొండపల్లి మున్సిపాలిటీతోపాటు, కీలకమైన మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కూడా రానుంది. వీటిల్లో విజయవాడ నగరంలో సుమారు 61.88 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉంటే, మంగళగిరి తాడేపల్లి 194.41 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. తాడిగడప 5.23 చదరపు కిలోమీటర్ల పరిధిలోనూ, కొండపల్లి 11.58 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనూ ఉంది. రెండోవిడతగా ఇన్నర్‌రింగురోడ్డు మధ్యలోఉండే ఈ ప్రాంతాలన్నీ అమరావతికి పూర్తిస్థాయిలో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్‌కు కూడా ఎంటిఎంసి శివారుగా ఉండే నంబూరు, అలాగే మంగళగిరి, కృష్ణాకెనాల్ జంక్షన్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు. వీటికి అనుగుణంగా ప్లాను రూపొందించే ప్రక్రియలో సిఆర్‌డిఎ అధికారులు ఉన్నట్లు తెలి సింది. అమరావతి, మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్లు కలిస్తే 411 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం అవుతుంది. దీనికి 61 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న విజయవాడ, 65 చదరపు కిలోమీరట్ల పరిధిలో ఉన్న గుంటూరు కూడా కలిపితే సుమారు 530 చదరపు కిలోమీటర్లకుపైగా పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కొత్త రైల్వేలైను ప్రధాన జంక్షన్‌ను నంబూరు వద్ద పెట్టేలా ప్లాను రూపొందించినట్లు తెలిసింది. అయితే నగర విస్తీర్ణం పెరుగుదల అలాఉంచితే దానిపేరుతో ప్రస్తుతం అమరావతి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పట్టణీకరణ చేయడం ద్వారా కొంత పన్నుల రూపంలోనూ, డెవలప్ మెంట్ ఛార్జీల రూపంలో సిఆర్‌డిఎకూ ఆదాయం పెరుగుతుందనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. మంగళగిరి, విజయవాడలతో పాటు గుంటూరు, తెనాలి నగరాలను కూడా రాజధానికి అనుసంధానం, విలీనం చేయడంద్వారా భవిష్యత్‌లో భారీ మెట్రోపాలిటన్‌నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే విజయవాడ,గుంటూరు,తెనాలి నగరాల వాటి ప్రత్యేక ఉనికిని కోల్పోయే అవకాశంఉంది.వీటిని అమరావతిలో అంతర్భాగంగా ఉంచడంపట్ల గతంలోనే వ్యతిరేకత వచ్చింది. న్యాయస్ధానాలను ఆశ్రయించే పరిసితులు 2018కి ముందే వచ్చాయి.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అమరావతి రాజధానివిస్తరించే దిశలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందంటున్నారు.

# 16 గం. రాత్రి.. 8గం. పగలు!

>> కాగా శీతాకాలపు అయనాంతంపై వివిధ దేశాల్లో వేరు వేరు నమ్మకాలున్నాయి. శీతాకాలపు అయనాంతం వచ్చినపుడు ఉత్తర భారత దేశంలో భగవాన్ శ్రీకృష్ణుడికి నైవేద్యం సమర్పించి గీతా పారాయణం చేస్తారు. రాజస్తాన్‌లోని కొన్ని చోట్ల పుష్య మాస పండగను చేస్తారు. ఇక హిందువులకు ఎంతో ముఖ్యమైన సూర్యుని ఉత్తరాయణ ప్రక్రియ శీతాకాలపు అయనాంతం నుంచి మొదలవుతుంది. అందుకే భారతదేశంలోశీతాకాలపు అయనాంతానికి ప్రత్యేక ప్రాముఖ్యత వుంది.

## హైకోర్టులో ఊరట

>> మార్ఫింగ్ పోస్టులు చేశారంటూ వర్మపై రాష్ట్ర వ్యాప్తంగా పలు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. తదుపరి విచారణను హైకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. రాంగోపాల్ వర్మ తన పోస్టింగ్‌ల్లో చిత్రాల్లో సిఎం చంద్రబాబు, కుటుంబసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసారని ఆరోపణతో పలు జిల్లా పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి, వీటిని కొట్టివేయాలంటూ రాంగోపాల వర్మ ఎపి హైకోర్టును ఆశ్రయించారు.

# బియ్యం మాఫియాపై కొరడా

>> సీపోర్టు యాజమాన్యాన్ని అరబిందో కోసం బెదిరించి 41.12 శాతం వాటా రాయించుకున్న అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గత మూడేళ్లలో ఒక్క కాకినాడ పోర్టు నుంచే 48 వేల 537 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం ఎగుమతి కావడం బియ్యం మాఫియా వివరీతధోరణికి నిదర్శనంగా పేర్కొన్నారు. రేషన్ మాఫియాకు కళ్లెం వేసే దిశగా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పవన్ విజ్ఞప్తి మేరకు అక్రమ బియ్యం రవాణాకు సంబంధించి ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఖాళీ ఏర్పడిన మూడు రాజ్యసభ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపైనా పవన్ కళ్యాణ్ తన అభిప్రాయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అభ్యర్థుల విషయంలో పలు పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, ఎవరిని నిలబెడతారనేది ఇంకా అధికారికంగా కూటమి నేతలు ఎవరూ ప్రకటించలేదు. మూడు స్థానాల నుంచి ఒక్కో పార్టీ తరఫున ఒక్కొక్కరు పోటీలో ఉంటారా? రెండు చోట్ల టిడిపి, ఒక చోట బిజెపి అభ్యర్థి నిలుస్తారా? అనేది ఇంకా అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.నాలుగో విడత నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో జనసేన తరఫున ప్రతిపాదిత పేర్ల గురించి పవన్ కళ్యాణ్ చర్చించినట్లు తెలిసింది. సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతోన్న వ్యక్తిత్వ హననం, దుష్ప్రచారాల విషయంలో కొంత వరకు నియంత్రణ వస్తున్నా, ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉందని పవన్ సూచించినట్లు తెలిసింది. ఇటీవల చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు చనిపోయినందున ముఖ్యమంత్రిని ఈ భేటీలో పరామర్శించినట్లు తెలిసింది. ఆ మధ్య పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, గజేంద్రసింగ్ సెకావత్,నిర్మలా సీతారామన్ తదితరులను కలిసి రాష్ట్రానికి సంబంధించి పలు విషయాలు వారి దృష్టిలో ఉంచారు. ఢిల్లీ పర్యటనపై కూడా చంద్రబాబుకు పవన్ వివరించినట్లు. జలజీవన్ మిషన్, పంచాయతీరాజ్ పరిధిలో అభివృద్ధి నిధుల కేటాయింపు తదితర విషయాలను వివరించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ముఖ్యమంత్రితో భేటీలో పవన్ ఈ విషయాలను సిఎంకు వివరించినట్లు సమాచారం.కాకినాడలో పిడిఎస్ అక్రమ రవాణా, కోట్ల రూపాయల మేర ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నట్లు విజిలెన్స్ విచారణలో బయటపడిన విషయం తెలిసిందే. దీనిపై కూడా ఇరువురి మధ్య చర్చకు రానుంది. రేషన్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని పవన్ కోరుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై కూడా సిఎంతో చర్చించే అవకాశం ఉంది. ఖాళీ అయిన మూడు రాజ్యసభ సీట్ల వ్యవహారంపై కూడా చర్చ జరుగుతుంది. బిజెపి నుంచి ఆర్.కృష్ణయ్య, టిడిపి నుంచి బీద మస్తాన్‌రావు సీటు ఖరారైనట్లు, మోపిదేవి సీటు జనసేనకు ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది. దీనిపై కూడా సిఎంతో ఈ భేటీలో చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో మూడో సీటును జనసేనకు ఇవ్వాలా లేదా టిడిపి నుంచి మరో అభ్యర్థిని ఎంపిక చేయాలా అనే దానిపై ఇప్పటికే సస్పెన్స్ ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇప్పటికే రాజ్యసభ సీట్ల రేసు నుంచి జనసేన తప్పుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్న దశలో టిడిపి మూడో సీటును ఎవ్వరికి ఇవ్వాలనుకుంటుందో చంద్రబాబు ఆయనకు వివరించినట్లు చెబుతున్నారు.ఇదే సందర్భంలో రాజ్యసభ సీటు జనసేన కోరితే ఇవ్వాలని సిఎం చంద్రబాబు పవన్‌తో వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.ఇక పవన్‌తో చర్చించిన పలు అంశాలపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకునే క్రమంలో ఉన్నట్లు సిఎం చంద్రబాబు ఆయనకు వివరించారంటున్నారు.అంతకు ముందు తన ఇంటికి వచ్చిన పవన్ కళ్యాణ్‌కు సిఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికారు.ఆయనకు కరచాలనం చేసారు.

**నేడు ఎపి మంత్రి మండలి సమావేశం**

ఎపి కేబినెట్ సమావేశం మంగళవారం జరుగుతుంది. కేబినెట్ భేటీకి ముందురోజు జరుగుతున్న ఈ సమావేశంపై అందరి దృష్టి ఉంది. కేబినెట్ మీటింగ్ ఒక రోజు ముందే నిర్వహించారని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 4న ఈ భేటీ జరగాలి. అయితే ఒక రోజు ముందే మంగళవారం జరపాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ భేటీ జరుగుతుంది.

# వారంలో కొత్త వక్ఫ్ బోర్డు!

>> పాటించకుండానే జూనియర్ న్యాయవాదులను ఎంపిక చేశారని వెల్లడించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. మార్చి 2023 నుంచి వక్ఫ్‌బోర్డు కార్యకలాపాలు స్తంభించాయి. దీనికితోడు వివిధ కోర్టుల్లో కేసుల కారణంగా ఛైర్మన్ ఎన్నిక చేపట్టలేదు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఎన్నికపైనా హైకోర్టు స్టే విధించింది. వక్ఫ్‌బోర్డు దీర్ఘకాలంగా పనిచేయకపోవడంతో దాని చట్టబద్ధతను ప్రశ్నిస్తూ దాఖలైన రిట్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వక్ఫ్‌బోర్డుపై వ్యాజ్యాలను పరిష్కరించడానికి పాలనా కార్యకలాపాలు యథా విధిగా కొనసాగించడానికి జీవో 47ను ఉపసంహరించుకుంటూ జీవో 75ను విడుదల చేశాం అని పేర్కొంది. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో జీవో 47 ఒకటి. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఏర్పాటుచేసిన వక్ఫ్‌బోర్డు నియామకాలు వివాదాస్పదంగా మారాయి. కోర్టుల 13 రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. ముతవల్లిగా షేక్ ఖాజా ఎన్నికవడానికి కావాల్సిన అర్హతలపైనా అభ్యంతరాలొచ్చాయి. జీవో 47 జారీతో తలెత్తిన వివాదంపై హైకోర్టు సూచనలను జాగ్రత్తగా పరిశీలించాకే తుది నిర్ణయం తీసుకున్నాం. వక్ఫ్‌బోర్డులో పాలన సజావుగా కొనసాగించడానికి వక్ఫ్ ఆస్తులరక్షణకు జీవో 47 ఉపసంహారణ ద్వారా భరోసానిస్తాం. అన్ని నిబంధనలతో వక్ఫ్‌బోర్డు ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం వెల్లడించింది.



ఐఆర్ఎస్ ట్రైనీ అధికారులు సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలుసుకొన్న దృశ్యం

## వైఎస్సార్సీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి
# భార్గవరెడ్డికి 'సుప్రీం'లో ఎదురుదెబ్బ

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి కుమారుడు సజ్జల భార్గవరెడ్డికి సుప్రీం కోర్టులోఎదురుదెబ్బ తగిలింది. సోషల్ మీడియా పోస్టులపై ఏపీ ప్రభుత్వం తనపై దాఖలు చేసిన కేసులను కొట్టివేయాలని సుప్రీంను సజ్జల ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చింది. ఇకపై తనపై కేసులు నమోదు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ సజ్జల భార్గవరెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. సజ్జల వాదనలను ఏపీ హైకోర్టులో వినిపించాలని అక్కడే పిటీషన్‌లు దాఖలు చేయాలని సూచించింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేంత వరకూ రెండు వారాల పాటు సజ్జలను అరెస్ట్ చేయకూడదని సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. రెండు వారాల తరువాత మధ్యంతర రక్షణను పొడిగించాలా? లేదా? అన్నది హైకోర్టు నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించింది. టీడీపీ నేతలపై సజ్జల భార్గవరెడ్డి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా.. ధర్మాసనం దృష్టిని తీసుకొచ్చారు. వాటిని పరిశీలించిన ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సజ్జల భార్గవరెడ్డి సోషల్ మీడియా పోస్టులన్నీ ఆమోదయోగంగా లేవని, సీరియస్‌గా ఉన్నాయని, బ్యాడ్ టేస్ట్ అని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం సజ్జల భార్గవరెడ్డి పిటీషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణను ముగించింది. సోషల్ మీడియా పోస్టులపై ఏపీ ప్రభుత్వం తనపై దాఖలు చేసిన కేసులను కొట్టివేయాలని సుప్రీంను సజ్జల భార్గవరెడ్డి ఆశ్రయించగా.. అక్కడ ఆయన ఊరట లభించలేదు. విన్నపాలు ఏవైనా హైకోర్టు ముందే చెప్పుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తనపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లు కొట్టి వేయాలని సజ్జల భార్గవ రెడ్డి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణకు జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. గతంలో జరిగిన వ్యవహారాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారని సజ్జల తరపు న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. చట్టాలు ఎప్పటివి అన్నది ముఖ్యం కాదని... మహిళలు, ప్రజా ప్రతినిధులు అని కూడా చూడకుండా చేసిన అసభ్య వ్యాఖ్యలు చూడాలని ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్దార్థ లూత్రా కోరారు. సామాజిక మాధ్యమాల్లో ఇతరులపై దుమ్మెత్తి పోస్తూ, అసభ్య పదజాలం ఉపయోగించే వ్యవహారంలో కీలక సూత్రధారి భార్గవ రెడ్డి అని సుప్రీంకు ప్రభుత్వం తెలిపింది.
టీడీపీ నేతలపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను సిద్ధార్థ లూత్రా.. ధర్మాసనం దృష్టిని తీసుకొచ్చారు. ప్రస్తుత దర్యాప్తునకు కూడా సహకరించడం లేదని వెల్లడించారు. చాలా విషయాలు సుప్రీంకోర్టు ముందు కూడా గోప్యంగా ఉంచారని లూత్రా తెలిపారు. అలాగే సామాజిక మధ్యమాల్లో పెట్టిన పోస్టుల వివరాలను కోర్టుకు ప్రభుత్వం అందించింది. వాటిని పరిశీలించి ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియా పోస్టులన్నీ ఆమోదయోగ్యంగా లేవని, చాలా తీవ్రంగా ఉన్నాయని, బ్యాడ్ టేస్ట్ అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యలు చేశారు. దుర్భాషలు, అభ్యంతరకరమైన భాష ఉపయోగించే ఎవరైనా చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తాము ఇప్పుడు కేసు పూర్వాపరాల్లోకి వెళ్లడం లేదని, ఏ విషయాలు అయినా... హైకోర్టులోనే చెప్పుకోవాలని తెలిపింది. రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించేందుకు ధర్మాసనం రెండు వారాల సమయం ఇచ్చింది. ఇరు పక్షాల వాదనలు విని తగిన నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ హైకోర్టుకు ఉందని ధర్మాసనం పేర్కొంది. అలాగే రెండు వారాల వరకు అరెస్టు నుంచి సజ్జలకు మినహాయింపు ఇచ్చింది. ఆ తర్వాత హైకోర్టు నిర్ణయం తీసుకుంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 901707
2nd Prize Rs.7000/- 65273
3rd Prize Rs.3500/-
05224 12694 14103 26039 45959
54223 55456 68912 77321 98279
4th Prize Rs.200/-
0199 1370 1578 4429 5449
6464 7566 8901 9749 9921
5th Prize Rs.100/-
0419 2120 2706 2893 2990
4946 5580 6793 8962 9382
6th Prize Rs.50/-
0124 2361 3890 5252 6341 8157
0364 2605 4056 5263 6422 8209
0464 2719 4133 5311 6517 8283
0594 2748 4151 5365 6584 8490
0598 2770 4245 5420 6623 8623
0692 2780 4286 5427 6737 8649
0904 2830 4326 5468 6844 8963
0912 2890 4360 5651 6848 9257
1008 3276 4559 5779 6935 9290
1161 3324 4564 5892 7046 9371
1280 3349 4639 5896 7324 9484
1349 3365 4729 5968 7357 9555
1564 3423 4781 6075 7371 9579
1770 3530 4784 6274 7507 9626
1781 3573 4808 6275 7820 9764
1868 3768 4969 6276 8081
2109 3806 5235 6302 8086

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 067970
2nd Prize Rs.7000/- 26683
3rd Prize Rs.3500/-
00860 02984 09180 09656 19565
24055 47330 72140 92204 98360
4th Prize Rs.200/-
1145 2320 2574 3123 4008
4797 5686 7943 9111 9677
5th Prize Rs.100/-
1089 1421 3387 3547 5506
6733 6736 7876 9871 9944
6th Prize Rs.50/-
0035 1672 3262 4933 5761 8187
0047 1737 3267 4999 6307 8202
0205 1743 3379 5059 6340 8258
0299 1979 3404 5075 6350 8325
0340 2124 3598 5076 6543 8327
0392 2131 3800 5086 6634 8486
0415 2133 4107 5118 6679 8701
0597 2209 4193 5127 6737 8819
0754 2240 4459 5136 6761 8825
0931 2424 4460 5151 6845 9193
0932 2489 4513 5184 6962 9245
1032 2536 4588 5240 6963 9318
1077 2634 4812 5242 7055 9571
1370 2726 4828 5319 7132 9753
1437 2740 4862 5541 7416 9855
1535 2844 4897 5724 8059
1656 2970 4923 5754 8120

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 259280
2nd Prize Rs.7000/- 22716
3rd Prize Rs.3500/-
03448 42025 43000 57954 61049
62430 69996 85249 92536 92851
4th Prize Rs.200/-
0256 0453 0792 1705 2090
3089 4595 5348 8121 9214
5th Prize Rs.100/-
0980 1656 2833 3148 3955
5523 7645 7923 9077 9611
6th Prize Rs.50/-
0021 1820 3056 4754 6634 9063
0032 1875 3112 4761 6745 9194
0059 1879 3140 5008 6769 9289
0098 1957 3156 5103 6835 9422
0169 2067 3161 5144 7214 9478
0240 2221 3241 5156 7268 9608
0474 2268 3279 5261 7563 9653
0717 2405 3565 5310 7772 9660
0719 2418 3609 5330 7775 9662
0783 2438 3828 5385 7957 9676
0954 2444 3866 5528 8230 9706
1067 2507 3896 5615 8288 9793
1409 2535 3907 5869 8530 9877
1554 2679 4239 6116 8652 9883
1755 2687 4288 6227 8768 9892
1776 2737 4302 6360 8925
1790 2819 4446 6472 9019

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 346274
2nd Prize Rs.7000/- 21563
3rd Prize Rs.3500/-
00366 20291 24365 42071 56221
65134 67704 69840 82082 88381
4th Prize Rs.200/-
1071 1799 2951 4352 4564
7967 8622 8892 9242 9377
5th Prize Rs.100/-
0297 0828 0866 0912 1129
1517 6565 6693 9248 9945
6th Prize Rs.50/-
0012 1746 2939 4699 6688 8319
0225 1768 2960 4744 6807 8546
0320 1863 3042 4787 6847 8593
0335 2022 3149 5014 6892 8631
0418 2126 3414 5069 7024 8677
0520 2168 3511 5117 7103 8787
0537 2199 3524 5176 7246 8851
0570 2233 3648 5275 7517 8972
1008 2309 3757 5310 7538 9016
1016 2318 3860 5507 7571 9051
1254 2412 3979 5517 7691 9390
1357 2544 4214 6100 7934 9528
1369 2594 4270 6251 7938 9533
1405 2667 4345 6292 8015 9624
1549 2714 4420 6437 8175 9699
1599 2849 4596 6490 8182
1626 2856 4682 6507 8192

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 312649
2nd Prize Rs.7000/- 16853
3rd Prize Rs.3500/-
32908 43349 47078 47577 49734
57476 64095 73369 73788 93907
4th Prize Rs.200/-
0495 0667 1466 2743 4269
4901 5140 5347 5454 6638
5th Prize Rs.100/-
3023 3629 4292 4418 4733
5117 5729 6313 6575 8247
6th Prize Rs.50/-
0121 1739 3163 4783 7069 8788
0211 1875 3205 5018 7118 8828
0282 2015 3288 5072 7136 8851
0313 2063 3293 5078 7318 8978
0320 2097 3377 5307 7491 9235
0398 2117 3396 5489 7524 9464
0428 2161 3403 5541 7554 9483
0433 2276 3708 5625 7594 9533
0620 2357 4008 5641 7808 9539
0949 2376 4102 5784 7849 9564
1049 2434 4180 6127 7904 9569
1210 2653 4293 6155 7908 9731
1279 2709 4320 6553 7926 9806
1307 2811 4410 6695 8135 9871
1331 2867 4427 6840 8191 9938
1494 2945 4652 6874 8240
1700 2976 4662 7013 8260

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 867390
2nd Prize Rs.7000/- 46391
3rd Prize Rs.3500/-
14641 16525 18324 27564 29557
38592 53463 62397 93041 94809
4th Prize Rs.200/-
0084 1317 1411 2934 3430
3962 6313 9164 9310 9813
5th Prize Rs.100/-
0211 0217 2240 4609 5807
6593 6847 7153 8701 9500
6th Prize Rs.50/-
0125 1373 2652 3909 6190 8028
0233 1437 2681 3967 6249 8122
0298 1462 2687 4038 6260 8149
0339 1483 2851 4156 6414 8204
0482 1491 2893 4445 6647 8221
0596 1559 3005 4732 6700 8224
0654 1620 3014 4757 6731 8780
0698 1680 3024 5027 7064 8883
0817 1690 3182 5197 7290 8890
0859 1723 3202 5210 7433 9065
0957 1853 3554 5296 7439 9264
1004 1952 3606 5356 7590 9284
1109 2138 3609 5505 7683 9366
1141 2391 3628 5668 7732 9589
1198 2474 3741 5778 7834 9906
1199 2492 3876 5822 7939
1347 2518 3899 6170 8006

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 352413
2nd Prize Rs.7000/- 42332
3rd Prize Rs.3500/-
22862 23802 33190 40339 72208
75091 86506 91809 97257 99872
4th Prize Rs.200/-
1195 1336 1746 2576 3065
3488 4365 7038 8288 9389
5th Prize Rs.100/-
0315 0778 1260 1645 4133
6072 6925 9198 9744 9790
6th Prize Rs.50/-
0003 1819 4393 5697 7641 8438
0061 1922 4522 5949 7648 8650
0088 2091 4581 6023 7687 8657
0271 2181 4711 6049 7699 8762
0306 2287 4801 6120 7771 8830
0499 2354 4849 6135 7784 8914
0506 2374 4923 6179 7819 8955
0655 2565 5061 6267 7896 9332
0694 3263 5237 6745 7918 9333
0803 3272 5243 6752 7954 9482
0880 3375 5279 6760 7989 9495
0979 3581 5290 6800 8129 9588
1077 3659 5402 6848 8207 9634
1409 3725 5478 6855 8251 9651
1624 3899 5484 7215 8270 9993
1701 4065 5594 7307 8347
1716 4207 5654 7404 8421

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 635239
2nd Prize Rs.7000/- 54394
3rd Prize Rs.3500/-
29322 40011 52268 65938 70034
78582 88565 90399 91792 92655
4th Prize Rs.200/-
0187 0277 0349 0893 2075
2198 2566 3149 5722 9627
5th Prize Rs.100/-
1038 2920 3672 4456 4672
5073 5521 6856 7091 9984
6th Prize Rs.50/-
0204 1846 3697 5335 6830 8446
0235 2007 3815 5434 6865 8498
0420 2092 3820 5528 6964 8556
0454 2169 3878 5779 7018 8580
0468 2247 4034 5990 7147 8805
0702 2425 4147 5995 7151 8865
0725 2600 4161 6087 7221 8935
0727 2701 4223 6148 7259 8967
0734 2792 4352 6223 7376 9007
0885 2847 4503 6316 7378 9315
0896 2892 4552 6361 7448 9596
0920 3047 4620 6525 7459 9823
1057 3058 4764 6550 7915 9844
1167 3152 5001 6695 8012 9879
1255 3191 5207 6724 8170 9983
1436 3364 5279 6728 8176
1493 3465 5333 6815 8270

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 761531
2nd Prize Rs.7000/- 01568
3rd Prize Rs.3500/-
04923 11704 56243 56527 62821
66319 66436 78835 91980 94302
4th Prize Rs.200/-
0526 1307 4015 4320 4971
6017 6027 6120 7794 8805
5th Prize Rs.100/-
0160 1050 1457 1497 3575
3810 3813 4930 7759 8365
6th Prize Rs.50/-
0002 1429 3352 5019 6785 8158
0041 1562 3435 5036 7003 8357
0182 1742 3452 5086 7128 8518
0200 1762 3522 5145 7268 8540
0411 2113 3644 5321 7300 8629
0415 2140 3840 5343 7504 8756
0478 2164 3843 5420 7692 8758
0561 2274 4100 5437 7718 8824
0603 2620 4261 5514 7733 8908
0695 2674 4295 5659 7752 9061
0757 2841 4318 5762 7775 9197
0866 2958 4363 5987 7824 9522
1145 3040 4372 6298 7827 9533
1209 3113 4522 6455 7900 9815
1228 3143 4559 6474 7960 9876
1377 3233 4951 6672 8099
1385 3317 4957 6728 8128

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 527403
2nd Prize Rs.7000/- 36572
3rd Prize Rs.3500/-
05883 11472 12573 26185 45808
61273 66973 74104 81812 86847
4th Prize Rs.200/-
0474 1337 1456 2395 2781
3261 3316 4057 4963 9532
5th Prize Rs.100/-
1974 2155 2742 2840 4253
4596 5032 9540 9695 9859
6th Prize Rs.50/-
0081 1415 2934 5270 6991 8385
0135 1432 3048 5710 7034 8420
0194 1513 3285 5784 7053 8485
0222 1525 3328 5788 7125 8591
0370 1745 3486 5818 7211 8638
0437 1775 3518 5884 7256 8920
0567 1791 3524 5960 7404 8944
0581 1875 3612 6082 7407 8964
0668 2118 3854 6300 7455 9026
0687 2168 4419 6402 7645 9128
0717 2345 4522 6511 7699 9272
0875 2400 4701 6519 7709 9438
0890 2448 4743 6608 8095 9658
1033 2520 4762 6630 8247 9683
1185 2523 5043 6671 8310 9848
1350 2604 5137 6933 8364
1402 2706 5194 6969 8366

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 532830
2nd Prize Rs.7000/- 98124
3rd Prize Rs.3500/-
19428 21806 32404 43363 54525
65931 76617 76926 87301 98511
4th Prize Rs.200/-
0105 0961 2276 3858 6819
7333 7511 7988 8342 9335
5th Prize Rs.100/-
1418 2841 2883 4190 6428
6910 7265 7629 7874 9943
6th Prize Rs.50/-
0035 1139 2876 5139 6748 8159
0081 1256 3198 5181 6827 8361
0263 1299 3252 5192 6983 8469
0318 1324 3316 5244 7156 8489
0453 1354 3396 5267 7163 8649
0460 1397 3731 5337 7336 8743
0546 1400 3752 5526 7442 8946
0601 1625 4104 5574 7714 8959
0605 1695 4264 5660 7722 9202
0694 1756 4314 5711 7728 9239
0723 1957 4332 5762 7758 9465
0764 1961 4377 5806 7784 9639
0810 2087 4512 6007 7796 9893
0893 2126 4608 6105 7870 9904
0906 2152 4654 6139 7886 9958
1037 2245 4752 6223 8080
1050 2686 4913 6404 8125

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 153205
2nd Prize Rs.7000/- 75997
3rd Prize Rs.3500/-
18663 29365 29838 31627 42493
53419 64568 75538 86591 97862
4th Prize Rs.200/-
0541 3083 3191 4043 4526
4943 4969 5246 5607 5947
5th Prize Rs.100/-
0775 2002 3088 3789 4008
4670 5182 5231 5298 7371
6th Prize Rs.50/-
0076 2325 3830 4915 6939 8800
0141 2335 3899 5030 6954 8873
0156 2371 3985 5034 7238 8981
0197 2520 4234 5080 7242 9084
0267 2626 4237 5137 7273 9123
0298 2646 4351 5198 7312 9188
0549 2802 4396 5815 7318 9206
0568 2976 4414 5954 7333 9313
0697 3033 4470 6083 7375 9314
0762 3112 4587 6404 7787 9362
0827 3202 4623 6444 7880 9390
0893 3251 4633 6484 8001 9413
1552 3439 4768 6565 8093 9580
1586 3514 4774 6594 8177 9627
1603 3528 4791 6634 8260 9916
1739 3638 4844 6642 8349
1939 3783 4868 6853 8481

# ఎపి, తెలంగాణ సిఎస్‌ల భేటీ

>> చారు. మరోమారు విభజన అంశాలపై సమావేశం కావాలని ఎపి తెలంగాణ సిఎస్‌లు నిర్ణయించుకున్నారని అధికారులు తెలిపారు.ఈ ఏడాది జులై 5న తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ భేటీకి కొనసాగింపుగా ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో ఎపి నుంచి సిఎస్, ఆర్థిక శాఖ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి , జెన్‌కో సిఎండీ , వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ హాజరుకాగా తెలంగాణ నుంచి సీఎస్, ఆర్థిక, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

# కేసుల వివరాలు పూర్తిగా అందించండి

>> లంటూ ఎపి ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు గతంలో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇవాళ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విచారణ జరిపింది. వాదనల సందర్భంగా రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లు ఇరుపక్షాల న్యాయవాదులు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ట్రయల్ ఇన్నేళ్లపాటు ఎందుకు ఆలస్యమవుతుందని ధర్మాసం ప్రశ్నించింది.
ఈ క్రమంలో డిశ్చార్జ్, వాయిదా పిటిషన్లు, ఉన్నత కోర్టుల్లో విచారణ పెండింగే కారణమని న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాల వల్లే ఆలస్యమని న్యాయస్థానానికి వివరించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలిస్తే తగిన ఆదేశాలు ఇస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలు, ట్రయల్ కోర్టు, పెండింగ్ కేసుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలిచ్చింది. తదుపరి విచారణను ఈనెల 13కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# రూ. 5 లక్షల ప్రోత్సాహకాలు

>> చూడటంలో డ్రోన్లు కీలకపాత్ర పోషించబోతున్నాయన్నారు. దీంతో ఈ రంగంలో అవకాశాలు కూడా పుష్కలంగా లభించబోతున్నాయని తెలిపారు. సాంకేతిక విద్యా సంస్థలు కూడా డ్రోన్ రంగంలో వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిణామాల గురించి వివరించాలని కోరారు. ఈ దిశగా విద్యార్థులకు డ్రోన్లపైన తర్ఫీదు ఇవ్వడానికి ముందుకొచ్చే విద్యా సంస్థలకు కావాల్సిన సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ లో డ్రోన్లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సులు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే డ్రోన్ల సాంకేతిక వినియోగంపై నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటన్నిటినీ యువత, సాంకేతిక విద్యార్థులు, సాంకేతిక విద్యాసంస్థలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపి డ్రోన్ కార్పొరేషన్ సిఎండి కె. దినేష్ కుమార్‌ను ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేసారు.ఐఐటీ గౌహతి సెంటర్ ఆఫ్ డ్రోన్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్, ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాకూర్, కార్యదర్శి భవానీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కడియాల తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలో అంతులేని చెత్త!

>> భూకక్ష్య కోసం మనకు చేతనైనంత చేయాల్సిందే. ఉపగ్రహాలు ఢీకొడాన్ని నిరోధించేందుకు వాటిని నిర్వహించే ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థలు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా నేవిగేషన్, కమ్యూనికేషన్‌లకు తీవ్ర అంతరాయాలు రాకుండా ఉండాలంటే దిగువ భూకక్ష్య సురక్షితంగా మారాలి' అని పేర్కొన్నారు. ఆర్తి ప్రస్తుతం ఐరాస ఆఫీస్ ఫర్ ఔటర్ స్పేస్ అఫైర్స్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ యేడాది చైనా రాకెట్ ఒకటి అంతరిక్షంలో పేలిపోయింది. ఇక జూన్‌లో రష్యాకు చెందిన ఉపగ్రహం కూడా బద్ధలైంది. వీటి నుంచి వేల శకలాలు రావడంతో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు దాదాపు గంటసేపు దాక్కోవాల్సిన పరిస్థితి తలెత్తింది.
రానున్న సంవత్సరాల్లో వేల సంఖ్యలో ఉపగ్రహాలు అంతరిక్షంలోకి చేరనున్నాయి. దీంతో ఇది పరస్పరం ఢీకొనే ముప్పు గణనీయంగా పెరిగిపోయింది. ఫలితంగా రానున్న ఐదేళ్లలో నష్టాల విలువ రూ. 4 వేల కోట్లకుపైగా ఉంటుందని మాంటిె్రయాల్‌లోని నార్త్‌స్టార్ ఎర్త్ అండ్ స్పేస్ సంస్థ లెక్కగట్టింది. 'ప్రస్తుతం అంతరిక్షాన్ని వినియోగించుకోవడం, పర్యవేక్షించడానికి నియమ నిబంధనల ఏర్పాటు సంక్లిష్టంగా ఉంది. స్టార్ లింక్ ఇప్పటికే వేల ఉపగ్రహాలను ప్రయోగించింది. మరోవైపు చైనా కూడా అదే బాటలో పయనించేందుకు సిద్ధమయింది. మన ప్రాథమిక కక్ష్యలపై త్వరలోనే మరింత ఒత్తిడి పెంచనున్నాం' అని నార్త్ సిఇఒ స్టీవార్ట్ బెయిన్ పేర్కొన్నారు. నవంబరు 27 నాటికి భూమి ఉపరితలం నుంచి 540-570 కిలోమీటర్ల ఎత్తులో స్టార్‌లింక్‌ను చెందిన 6,764 శాటిలైట్స్ ఉన్నాయి. ఇవి 2024 తొలి అర్థభాగంలో 50 వేల సార్లు ఢీకొనడాన్ని తప్పించుకొనేలా గమనాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఆర్తి హోల్లా మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నిపుణులను ఒక దగ్గరికి చేర్చి.. అంతరిక్ష సమన్వయం మొదలుపెట్టాడానికి తీసుకోవాల్సిన ప్రాథమిక చర్యలను చేయాలని ప్యానెల్ లక్ష్యంగా పెట్టుకొందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 03-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
విదియ మ.1.09
మూల సా.4.41
వర్జ్యం రా.2.30-4.09
దు.మ.ఉ.8.44-9.29, 2) రా.10.07-10.53
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** స్వల్ప ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ అవలీలగా అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృషభం :** విదేశీయాన ఉద్యోగ అవకాశాలు లభించే సూచనలు ఉన్నాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** అవసర విషయాలతో కాలయాపన చేస్తున్న సన్నిహిత వర్గానికి హితవు పలుకుతారు.

**కర్కాటకం:** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతాధికారులతో మాట పట్టింపులు చోటు చేసుకుంటాయి.

**సింహం:** ఒక కొత్త ప్రణాళికను రూపొందించుకొని తదనుగుణంగా నడుచుకుంటారు.

**కన్య :** క్రయ విక్రయాలు, ముఖ్యమైన పనులలో నిదానం అవసరం. కాంట్రాక్టులు దక్కుతాయి.

**తుల :** ప్రారంభించబోయి వ్యాపారాలు లేక నూతన కార్యక్రమాలకు కావలసిన వనరులను సమకూర్చుకోగలుగుతారు.

**వృశ్చికం:** అధికంగా శ్రమించవలసి రావడం వలన శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**ధనుస్సు:** అన్ని రంగాలలోని వారు నిదానమే ప్రధానమన్న విధంగా నడుచుకోవడం మంచిది.

**మకరం:** అనుకున్నది సాధిసారు. ఇంటా బయటా అనుకూలంగా ఉంటుంది. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** మీ ప్రతిభా పాటవాలు వెలుగు లోకి వస్తాయి. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**మీనం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
3-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 305 పేజీలు: 16 వెల: 6.50

అత్యంత ఎత్తులోకి ఉపగ్రహ ప్రయోగం రేపే
సుప్రీం కోర్టులో అగ్ని ప్రమాదం
5లో



## అంతరిక్షంలో అంతులేని చెత్త!

### ఉపగ్రహ వ్యర్థాలతో నిండిపోతున్న వైనం

**న్యూయార్క్, డిసెంబరు 2:** ఉపగ్రహ ప్రయోగాలు వేగవంతం కావడంతో భూదిగువ కక్ష్య అంతరిక్ష వ్యర్థాలతో కిక్కిరిసిపోయే ప్రమాదం ఉందని ఐరాసకు చెందిన ఓ ప్యానెల్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం భూదిగువ కక్ష్యలో 14,000 ఉపగ్రహాలు సంచరిస్తుండగా.. వీటిలో 3,500 నిరుపయోగమైనవి కాగా.. వీటి ప్రయోగాల కారణంగా తయారైన 12 కోట్ల రాకెట్ శకలాలు కూడా ఉన్నట్లు అమెరికాకు చెందిన స్లింగ్‌షాట్ ఏరోస్పేస్ గణంకాలు చెబుతున్నాయి. వీటిలో కొన్ని ట్రక్కు సైజులో కూడా ఉన్నట్లు వెల్లడించింది. దిగువ కక్ష్యను జాగ్రత్తగా వినియోగించుకోవడానికి తక్షణ చర్యలు అవసరమని అంతరిక్ష రద్దీ సమన్వయంపై ఏర్పాటు చేసిన ఐరాస ప్యానెల్ అక్టోబరులో పేర్కొంది. దీనికి సహ అధ్యక్షురాలిగా ఉన్న ఆర్తి హోల్లా మైని మాట్లాడుతూ.. 'ఇప్పటికే చాలా పరికరాలను భూ కక్ష్యలోకి పంపడంతో.. అంతరిక్ష సమన్వయాన్ని ఇక ఏమాత్రం విస్మరించలేము. సురక్షితమైన >>2

# బియ్యం మాఫియాపై కొరడా

### సమగ్ర విచారణకు ఆదేశించాలని సిఎం చంద్రబాబును కోరిన డి.సిఎం పవన్

### కాకినాడ పోర్టు నుంచి బియ్యం భారీగా అక్రమ రవాణా జరుగుతున్నదని వెల్లడి

### మూడు రాజ్యసభ సీట్లపై ఉభయుల చర్చలు

### బిజెపి నుంచి ఆర్. కృష్ణయ్య, టిడిపి నుంచి బీద మస్తాన్ రావు ఖరారయినట్లు సమాచారం



సోమవారం సిఎం చంద్రబాబుతో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భేటీ అయిన దృశ్యం

**విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడుతో ఈ రోజు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు..సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు నివాసంలో వారి భేటీ జరిగింది. కాకినాడ పోర్టు వ్యవహారం సహా ఇతర కీలక అంశాలు, తాజా రాజకీయ పరిణామాలపై సిఎం, డిప్యూటీ సిఎంలు చర్చించినట్లు కీలక సమాచారం ఇటీవల డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించి భారీఎత్తున జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమరవాణాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అంతేకాదు మీడియా ముందు అసహనం వ్యక్తం చేయడం తీవ్ర సంచలనంగా మారింది. రేషన్ బియ్యం అక్రమ రవాణాలో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పార్టీ నేతల ప్రమేయం కూడా ఉందని, పెద్దపెద్ద వ్యక్తులు దీని వెనుక ఉన్నారని వార్తలు రావడంతో అందుకు సంబంధించి సిఎం చంద్రబాబుకు పవన్ పలు అంశాలు వివరించారంటున్నారు. కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణకు ఆదేశించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కోరారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో బియ్యం మాఫియా చెలరేగిపోయిందని, దేశ భద్రతకు సైతం ప్రమాదం తీసుకొచ్చేలా ఈ స్మగ్లింగ్ సాగిందని వివరించారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒకపెద్ద నెట్ వర్క్ ఏర్పాటుచేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని, కాకినాడ >>2

## 16 గం. రాత్రి.. 8గం. పగలు!

### ఈ నెల 21న 'ప్రత్యేక రోజు'

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** దేశంలో శీతాకాలం మొదలవడంతో పగలు తగ్గుతుండగా రాత్రి ఎక్కువవుతోంది. గత సెప్టెంబర్ నెల వరకు పగలు ఎక్కువగా రాత్రి తక్కువగా వుండగా అక్టోబర్ నుంచి ఇందులో వ్యత్యాసం మొదలయ్యింది. నవంబరులో ఇది మరింత పెరిగి డిసెంబరు నెల 21వ తేదీకి మరింత హెచ్చు స్థాయికి చేరింది. వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న దాని ప్రకారం ఈ నెల 21వ తేదీన భారత్‌లోని చాలా ప్రాంతాలలో రాత్రి 16 గంటలు వుండనుండగా పగలు కేవలం ఎనిమిది గంటలు మాత్రమే వుండనుంది. ఇలా జరగడానికి శీతాకాలం అయనాంతం కారణం. ఆ రోజున సూర్యుని నుంచి భూమికి దూరం ఎక్కువగా వుంటుంది. దీంతో పాటు చంద్రకాంతి భూమిపై ఎక్కువ కాలం వుంటుంది. శీతాకాలపు అయనాంతం ఏర్పడిన రోజున దాని ధృవం వద్ద 23.4 డిగ్రీల వంపులో వుంటుంది. ఈ సహజ మార్పు కారణంగా 2024 డిసెంబర్ 21వ తేఈన అత్యంత తక్కువ పగలు, సుధీర్ఘమైన రాత్రి ఏర్పడనుంది. భూమి దాని అక్షం మీద తిరిగే సమయంలో దక్షిణార్థగోళంలో భూమి నుంచి సూర్యుడి దూరం గరిష్టంగా ఉన్న రోజున అయనాంతం వస్తుంది. ఇది శీతాకాలంలో ఏర్పడుతున్నందున దీనిని శీతాకాలపు అయనాంతం అంటారు. శీతాకాలపు అయనాంతం ఏర్పడే తేదీ ప్రతీ ఏడాది మారుతుంటుంది. అయితే ఇది డిసెంబర్ 20వ తేదీ నుంచి 23వ తేదీల మధ్యే వస్తుంటుంది. డిసెంబరు 21వ తేదీన భూమికి సూర్యుడికి గరిష్ట దూరం వుండడం వల్ల సూర్యకిరణాలు ఆలస్యంగా భూమిని చేరుతాయి. ఈ కారణంగా ఉష్ణోగ్రతలో స్వల్ప తగ్గుదల వుంటుంది. వివిధ దేశాల్లో శీతాకాలపు అయనాంతం (దీనిని ఆంగ్లంలో వింటర్ సోల్‌స్టైస్ అంటారు) రోజున ఉత్సవాలు జరుపుకుంటారు. చైనాతో పాటు ఇతర తూర్పు ఆసియా దేశాల్లో బౌద్ధ మతంలోని యిన్, యాంగ్ శాఖలకు చెందిన ప్రజలు శీతాకాలపు అయనాంతం ఐక్యత, శ్రేయస్సు అందించే రోజుగా భావిస్తారు. >>2

## అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి నిర్మాణం

### సిఎం అధ్యక్షతన సిఆర్డీయే 41వ అథారిటి సమావేశం

### 23 కీలకాంశాలకు ఆమోదం

### ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల డిజైన్లకు టెండరు : సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎపి రాజధాని నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీయే 41వ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 23 అంశాలకు అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజధానిలో కీలకమైన భవనాలు, రోడ్లు, వరద నివారణ పనులు చేపట్టేందుకు నిధులు కేటాయిస్తూ పాలనాపరమైన అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం మూడు ముక్కలాటతో అమరావతిని నిర్వీర్యం చేసిందన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా ముందుకెళ్తున్నామన్నారు. రూ.11,467 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచెందుకు అథారిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు360 కిమీల ట్రంక్ రోడ్లలో కు 2498 కోట్లతో కొన్ని రోడ్లకు పనులు ప్రారంభానికి ఆమోదం, వరద నివారణకు 1585 కోట్లతో పాల వాగు, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్ తో పాటు రిజర్వాయర్లు నిర్మాణానికి ఆమోదం గెజిటెడ్, నాన్ గెజిటెడ్, క్లాస్ 4, అల్ ఇండియా సర్వీస్ అధికారుల భవనాలు పనులను 3523 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదంరైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లలో రోడ్లు, మౌళిక వసతుల కల్పనకు 3859 కోట్లకు అనుమతిఆయా పనులకు వెంటనే టెండర్లు పిలిచి జనవరి నుంచి పనులు ప్రారంభిస్తాం. భూగర్భ డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్ మంచి నీరు, ల్యాండ్స్కేపింగ్...ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌లో చేయాలని ఆదేశించామని సిఎం చంద్రబాబు తెలిపారు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హై కోర్టు భవనాలు డిజైన్లకు టెండర్లు పిలిచాం.. ఈ నెలాఖరుకు ఐకానిక్ భవనాలుకు టెండర్లు పిలుస్తాం. జగన్ ప్రభుత్వం రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది. ఆడవారిని కూడా హింసించారు. రాజధాని అమరావతిలో ఉండకూడదని ప్రయత్నం చేశారు..5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం రాబోయే మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తామన్నారు. తొలివిడతలో రాజధానిలో సదుపాయాల కల్పన, రెండో విడతలో చుట్టుపక్కల నగరాల అభివృద్ధి అనుసంధానం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇన్నర్ రింగు >>2



## జగన్ అక్రమాస్తుల కేసుల వివరాలు పూర్తిగా అందించండి

### - సుప్రీంకోర్టు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసుల పూర్తి వివరాలు అందించాలంటూ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేసుల పూర్తి వివరాలను 2 వారాల్లోగా అందించాలని, కింది కోర్టులో ఉన్న డిశ్చార్జ్ పిటిషన్ల వివరాలు ఇవ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండింగ్ అప్లికేషన్ల వివరాలందించాలని ఆదేశించింది. ఇడి, సిబిఐ కేసులవివరాలను విడివిడిగాచార్ట్ రూపంలో అందించాలని పేర్కొంది. అన్ని వివరాలతో అఫిడవిట్లు రెండు వారాల్లో దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. జగన్ అక్రమాస్తుల కేసు ట్రయల్ ఆలస్యమవు తోందని, కేసు విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయా >>2



## ఆర్జీవీకి హైకోర్టులో ఊరట

**విజయవాడ డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట్ల తనపై నమోదైన కేసులను క్వాష్ (కొట్టివేయాలంటూ) చేయాలంటూ దర్శకుడు రాంగోపాల్‌వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ సోమవారం జరిపింది. తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ధర్మాసనం ఆదేశించింది. వివరాలు సమర్పించాలని పోలీసులకి ఆదేశాలు ఇచ్చింది. సామాజిక మాధ్య మాల్లో అనుచిత వ్యాఖ్యలు, ఫోటో >>2

## సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు

**విజయవాడ డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులతో పాటు కొత్త కార్డులకు దరఖాస్తు చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. సోమవారం నుంచి ఈ కార్యక్రమం ఆరంభమైంది. ఈ నెల 28 వరకు గ్రామ/ వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన వారికి సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్‌కార్డులపై వైకాంగ్రెస్‌పార్టీ రంగులతో పాటు జగన్ బొమ్మను ముద్రించారు. ఇప్పుడు వాటి స్థానంలో కొత్త కార్డులు ఇవ్వనున్నారు. దీనికి బడ్జెట్ కూడా విడుదలైంది. కొత్త రేషన్ కార్డులు సంక్రాంతి నాటికి లబ్దిదారులకు అందించే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఈ కార్డులను బహుళ ప్రయోజనకరంగా తీర్చిదిద్దుతుంది.



సోమవారం అమరావతిలో ఎపి, తెలంగాణ సిఎస్‌లు భేటీ అయిన దృశ్యం

## ఎపి, తెలంగాణ సిఎస్‌ల భేటీ

### ఉభయ రాష్ట్రాల నడుమ తేలని అప్పుల పంచాయితీ

### రెండంశాలు ఓకే, కొలిక్కిరాని విద్యుత్ బకాయిలు

### రాష్ట్ర విభజన అంశాలపై అమరావతిలో ఇద్దరు సిఎస్‌ల భేటీ తొలిసారి

**విజయవాడ డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని విభజన అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారుల కమిటీ భేటీ అయింది. ఎపిలో తొలిసారి జరుగుతున్న ఈ భేటీలో ఇరు రాష్ట్రాల సిఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ సమావేశమైంది. విభజన చట్టంలోని 9,10 షెడ్యూల్‌లో సంస్థల ఆస్తుల పంపకాలపై ప్రధానంగా చర్చించారు. మూడు అంశాలపై ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం జరిగిందని అధికారులు తెలిపారు. విద్యుత్ బకాయిల అంశంపై పంచాయితీ ఎటూతేలలేదు. ఈఅంశంపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య గంటలకుపైగా తర్జనభర్జనలు జరిగాయి. కేంద్రం ఈ బకాయిలు చెల్లించాలని నిర్దేశించినందుకు టిజి ఇందుకు అంగీకరించాలని ఎపి కోరింది. రూ. 861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఎపి తెలంగాణల మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. పన్నులు పంపకాలపై ఇరు రాష్ట్రాల శాఖల అధికారులు సమావేశమై పంపకాలపై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడ్డారు.

9, 10 షెడ్యూలు సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాల విషయంలోనూ పంచాయితీ తేలలేదు. ఉద్యోగుల మార్పిడిపైనా సమావేశంలో సుదీర్ఘ చర్చించారు. ఎక్సైజ్ శాఖకు సంబధించి ఎపికి అధికంగా చెల్లించిన 81 కోట్ల రూపాయల బకాయిల అంశం పరిష్కారమైంది. వాటిని తిరిగి చెల్లించినట్లు ఎపి వివరించింది. డ్రగ్స్ రవాణాపై రెండు రాష్ట్రాలపోలీసు, ఎక్సైజ్‌శాఖలతో జాయింట్ కమిటీ వేయాలని రెండు రాష్ట్రాల సిఎస్ అధికారులు నిర్ణయించారు. మరో రెండు అంశాలపైనా ఏకాభిప్రాయం కుదిరింది. దీనిపై రెండు రాష్ట్రాలు ఒప్పందానికి రావాలనీ నిర్ణయిం >>2

## డ్రోన్ స్టార్టప్‌లకు రూ. 5 లక్షల ప్రోత్సాహకాలు



ఎపి డ్రోన్స్ కార్పొరేషన్ సిఎండి కె. దినేష్ కుమార్‌ను సత్కరించి, జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

### రాష్ట్రం డ్రోన్ కేపిటల్‌గా మారుతోంది..

### ఈ రంగంలో అవకాశాలు పుష్కలం

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రోన్ రంగంలో స్టార్టప్‌లు పెట్టడానికి ముందుకొచ్చే యువతకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ప్రోత్సహకాలు ఇస్తుందని ఈ అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలని ఎపి డ్రోన్స్ కార్పొరేషన్ సిఎండి కె. దినేష్ కుమార్ అన్నారు. సోమవారం విజయవాడలోని ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో అడ్వాన్స్డ్ అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామం ఆన్ ఎ డీప్ డైవ్ ఇన్‌టూ అటానమస్ వెహికల్ థియరీ టు ప్రాక్టీస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పన్నెండు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. రాబోయే రోజుల్లో డ్రోన్ రంగం ఒక కీలక రంగంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. మన దేశానికి ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు. ఆ దిశగా ఇప్పటికే డ్రోన్ రంగంలో ఎపి ముందుకు వెళుతోందన్నారు.

డ్రోన్ తయారీ, సేవల రంగంలో యువతకు, సాంకేతిక విద్యార్థులకు అపారమైన అవకాశాలున్నాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎదురు చూస్తున్నాయని, యువత వాటిని అందిపుచ్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రోన్స్ తయారీ రంగంలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకొచ్చే వారికి వారి 20 శాతం మేర రాయితీ ఇస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లు వద్ద 300 ఎకరాల విస్తీర్ణంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయబోతోందన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా డ్రోన్ రంగంలో, డ్రోన్ల వినియోగంలో అనూహ్యమైన మార్పులు వచ్చాయని, సాంకేతిక రోజూ కొత్త పుంతలు తొక్కుతూ ప్రజ లకు సేవలు మరింత చేరువయ్యేలా >>2

## వారంలో కొత్త వక్ఫ్ బోర్డు!

**విజయవాడ డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో వారంలో నూతన వక్ఫ్‌బోర్డు నియమిస్తామని ప్రభుత్వం తెలిపింది. వైఎస్సార్సీ హయాంలో నిబంధనలు ఉల్లంఘించి వక్ఫ్‌బోర్డును నియమించారని త్వరలో నిబంధనలకు అనుగుణంగా సమర్థులు, అర్హులైన సభ్యులతో వారం, పది రోజుల్లో నియామకాలను చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. అప్పట్లో వక్ఫ్‌బోర్డు నియామకానికి సంబంధించి కీలకమైన సున్నీ, షియా మత పెద్దలకు ప్రాతినిధ్యం కల్పించలేదని పేర్కొంది. మాజీ ఎంపీని బోర్డులో చేర్చుకోవాల్సి ఉన్నా. ఈ కేటగిరిని విస్మరించారని తెలిపింది. బార్ కౌన్సిల్ కేటగిరీనుంచి సరైన ప్రమాణాలు >>2

3-12Pg6exHMNWJQE.qxd:3-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1



## తిరుమల సమాచారం



# ఎంత మహద్భాగ్యమో స్వామీ!

## 3వేలమంది స్థానికులకు గోవిందుని ప్రశాంత దర్శనం

**తిరుమల,డిసెంబరు2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం స్థానికులకు 2013వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి కల్పించిన సౌకర్యాన్ని ప్రస్తుత ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పునరుద్దరించింది. తాజాగా సోమవారం వేకువజామున 3గంటలకు తిరుపతిలోని మహతి ఆడిటోరియంలోని ప్రత్యేక కౌంటర్లలో 2,500 ఉచిత దర్శన టోకెన్లు స్థానికులకు జారీచేశారు. తిరుపతి,తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన నివాసస్థులకు ఈ అవకాశం కలిగింది, ప్రతినెలా మొదటి మంగళవారం తిరుమల గోవిందుని దర్శన భాగ్యం 3వేలమందికి కల్పిస్తారు. ఒకసారి ఈ దర్శనం టోకెన్ పొందిన భక్తులు మళ్ళీ 90రోజుల తరువాతే అవకాశం ఉంటుంది. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జారీచేసిన స్థానికుల దర్శన టోకెన్లను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, తిరుపతి ఎంఎల్‌ఎ శ్రీనివాసులు, చంద్రగిరి ఎంఎల్‌ఎ పులివర్తినాని, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. తొలుత ఉచిత టోకెన్లను తిరుపతి రూరల్ మండలం గాంధీపురం, పేరూరు పంచాయతి వాసులకు వరుసగా మొదటి,రెండవ,మూడవ టోకెన్లు అందించారు. 7కౌంటర్లద్వారా ఈ టోకెన్లను గంటసమయంలో జారీచేసేశారు. అందుకున్న భక్తులు మంగళవారం(నేటి)ఉదయం 8గంటలకు దర్శనానికి అనుమతినిస్తున్నారు. అలాగే తిరుమలలో స్థానికులకు 500 ఉచిత దర్శన టోకెన్లు టిటిడి జారీచేసింది. టిటిడి ఛైర్మన్, ఇఒ, అదనపు ఇఒ పాల్గొని స్థానికులకు ఆధార్‌కార్డు ఆధారంగా టోకెన్లు అందించారు. ఈ విధానం ఇకపై నిరంతరాయంగా ప్రతినెలా మొదటి మంగళవారం అమలవుతుందని ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న నుంచి పద్మావతికి లక్ష్మీకాసులహారం

## వేడుకగా ఊరేగింపు

**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** దేవేరి శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అలంకరించేందుకు ఎంతో విశిష్టత ఉన్న లక్ష్మీకాసుల హారాన్ని తిరుమల నుండి తీసుకెళ్ళారు. సోమవారం ఉదయం తిరుమలేశుని ఆలయంలో స్వామివారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేసిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు అనంతరం లక్ష్మీకాసులహారాన్ని వెండిపెట్టెలో ఉంచి అత్యంత భక్తితో తలపై పెట్టుకుని ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా తిరుచానూరుకు తీసుకెళ్ళారు. తిరుమలేశునికి జరిగే బ్రహ్మోత్సవాల గరుడసేవ తరహాలోనే తిరుచానూరు పద్మావతి అమ్మవారికి సోమవారం రాత్రి జరిగే గజవాహనసేవలో ఈ లక్ష్మీకాసుల హారం అలంకరిస్తారు. తిరుమల నుండి తిరుపతి మీదుగా తిరుచానూరుకు చేరిన లక్ష్మీకాసులహారాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతుల నుండి అందుకుని అమ్మవారి ఆలయంలో ఉంచారు. ఎంతో భక్తితో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# 30నుండి వెంకన్న ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయనోత్సవాలు ఈనెల 30వతేదీ సోమవారం నుండి మొదలవుతున్నాయి. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10రోజులు



రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజు రామానుజ నూట్రందాది. 24వరోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

# తిరుమల ఘాట్‌లో కారు ర్యాష్‌డ్రైవింగ్

## హైదరాబాద్ యువకులపై పోలీసు కేసు

**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రానికి దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన ఐదుమంది యువకులు ప్రయాణిస్తున్న కారులో ఇష్టానుసారంగా కప్‌బోర్డుపైన నిలబడి రచ్చరచ్చచేయడంపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. ఘాట్‌రోడ్డులో జోరువర్షం కురుస్తున్న సమయంలో, ర్యాష్‌డ్రైవింగ్ చేస్తూ కేకలు వేస్తూ సెల్ఫీలు తీసుకుంటూ వాహనాన్ని నడిపారు. దీంతో ఈ ఘటన తోటి ప్రయాణీకులకు,భక్తులకు తీవ్ర అసౌకర్యంగా మారింది. ఘాట్‌లో ఈ కారులో ప్రయాణించిన ఐదుమంది యువకులు ర్యాష్‌డ్రైవింగ్‌తో ప్రమాదబారిన పడితే పరిస్థితి ఏంటనే అంశంపై పలువురు ప్రయాణీకులు టిటిడి విజిలెన్స్‌కు సెల్‌ఫోన్‌లో వీడియో తీసి పంపారు. సెక్టార్ 4 విఐ నరసింహారావు ఫిర్యాదు మేరకు తిరుమల 2టౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేసినట్లు తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ తెలిపారు. హైదరా బాద్‌కు చెందిన యువకులు సుశీల్‌వికాస్, ప్రభంజన్, ఆదర్శ్, రమేశ్, సుమన్ ఓ కారులో ఘాట్‌లో దురుసుగా వేగంగా నడిపి ఇబ్బందికి గురిచేశారని కేసు నమోదు చేశారు.


అంతేగాక దేవుని వద్దకు భక్తితో, దైవనామస్మరణతో రావాలని పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.



# సచివాలయాల పునర్ వ్యవస్థీకరణ: సిఎం చంద్రబాబు

## సమర్థవంతమైన సేవలు అందించేలా తీర్చిదిద్దేందుకు కసరత్తు

**విజయవాడ, డిసెంబరు 2, ప్రభాత వార్త ప్రతినిధి:** గ్రామవార్డు సచివాలయ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి, మరింత పటిష్టంగా తయారు చేసి ప్రజలకు ఉపయోగకరంగా నిల పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం జీఎస్‌డబ్ల్యూఎస్‌పై తన నివాసంలో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. అటు గ్రామాల్లోనూ ఇటు పట్టణ, నగర ప్రాంతాల్లోనూ సచివాలయాలు ప్రజలకు మరింత చేరువై, ఏ విధంగా మెరుగైన సేవలు అందించాలనే దానిపైన ముఖ్యమంత్రి ప్రధానంగా చర్చించారు. సచివాలయ వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణ ప్రధాన అజెండాగా జరిగిన మొదటి మీటింగ్‌లో వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు ఉద్యోగుల అవసరాలు, సౌకర్యాలపైనా చర్చించారు. సచివాలయ ఉద్యోగుల్లో కొందరికి ఎక్కువ పని, మరికొందరికి తక్కువ పని ఉండటం సరికాదని అందరికీ సమానమైన పని బాధ్యత ఉండేలా చూడాలనే ఆలోచనపై అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల సర్దు



బాటు, శిక్షణ వారికి ఇవ్వాలని సమావేశంలో చర్చించారు.ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు 13,291 ఉండగా గ్రామ సచివాలయాలు మాత్రం కేవలం 11,162 మాత్రమే ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 15,004 గ్రామవార్డు సచివాలయాలు ఉండగా వీటిలో 1,19,803 మంది ఉద్యోగులను నేరుగా నియమించారు. ఇతర విభాగాల వారిని కూడా కలుపుకుంటే 1,27,175 మంది గ్రామవార్డు సచివాలయాల్లో ఉద్యోగులుగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. వీరిలో గ్రామ సచివాలయాల్లో 95,533 మంది, వార్డు సచివాలయాల్లో 31,592 మంది ఉన్నారు. వీరిలో 18 నుంచి 27 సంవత్సరాల వయసున్న ఉద్యోగులు 50,284 (39.54శాతం ) మంది, 28 నుంచి 37 సంవత్సరాల వయసున్న ఉద్యోగులు 54,774 (43.07శాతం ) మంది ఉన్నారు. సచివాలయ ఉద్యోగుల్లో పీజీ, పీహెచ్‌డీ, ఇంజినీరింగ్, వైద్య విద్య చదివిన వాళ్లు ఉన్నారు. పీజీ, ఆపైన చదివిన ఉద్యోగులు 14 శాతం, వృత్తివిద్యా కోర్సులు చదివిన వాళ్లు 31 శాతం ఉన్నారు. యువత అధికంగా ఉండే ఈ వ్యవస్థను ఏ విధంగా వినియోగించుకోవాలనే అంశంపై సమావేశంలో చర్చించారు. మొదటి సమావేశంలో వ్యవస్థ పనితీరుతో పాటు పలు అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో మరింత కసరత్తు జరిపి ప్రభుత్వం ఈ విభాగంపై ముందడుగు వేయనుందని తెలిపారు.

**ఫెంగల్ తుఫాన్ ప్రభావం, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష:** మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండి పనిచేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఉండవల్లిలోని తన నివాసంలో సీఎం నిర్వహించిన సమీక్షకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. తుఫాన్ ప్రభావంతో గత 5 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 31 ఎంఎం వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. ఇందులో తిరుపతి జిల్లాలో 178 ఎ.ఎం, చిత్తూరు జిల్లాలో 93 ఎం.ఎం, నెల్లూరు జిల్లాల్లో 88 ఎంఎం, అన్నమయ్య జిల్లాలో 65 ఎం.ఎం వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. మొత్తం 53 మండలాల్లో తుఫాను ప్రభావం ఉందని....భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో రిలీఫ్ క్యాంప్ లు ఏర్పాటు చేసి ప్రజలను తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 6,824 హెక్టార్ల మేర వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు వివరించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, వర్షాల ప్రభావం పూర్తిగా తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు.

# రేషన్ బియ్యం అక్రమరవాణా వ్యవస్థీకృత నేరం

## కాకినాడ పోర్టులో ఐదు వేర్ హౌసుల్లో సార్టెక్స్ మిషన్లు ఏర్పాటుపై విచారణకు ఆదేశం

## సచివాలయంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశం



మంత్రివర్గ ఉపసంఘం బేటీ దృశ్యం

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** పేదల కోసం ఉద్దేశించిన బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడాన్ని వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గార్లతో కూడిన మంత్రివర్గ ఉప సంఘం సోమవారం సమావేశమైంది. ఈ సమావేశంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డి.జి, శాంతిభద్రతల ఐ.జీ., సివిల్ సప్లైస్ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఎం.డి., మారిటైమ్ బోర్డు సి.ఈ.ఓ., కస్టమ్స్ అధికారి, కాకినాడ పోర్టు అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై చర్చించారు. కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలని, ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యురిటీ ఆఫీసర్‌ను నియమించాలని ఈ సమా వేశంలో నిర్ణయం తీసుకున్నారు. కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయ నున్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కాకినాడ పోర్టులోని అయిదు వేర్ హౌసుల్లో సార్టెక్స్ మిషన్లు ఉన్న అంశంపై చర్చించారు. వేర్ హౌసుల్లో యంత్రాలు ఏ విధంగా ఏర్పాటు చేశారని మారిటైమ్ బోర్డు, కాకినాడ పోర్టు అధికారులను మంత్రులు ప్రశ్నించారు. సార్టెక్స్ యంత్రాలను ఏర్పాటుపై విచారణ చేపట్టాలని, అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.క్షేత్ర స్థాయి నుంచి బియ్యం అక్రమ రవా ణాపై దృష్టిపెట్టాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్దేశించింది.

# అమరావతిలో ఇఎస్‌ఐ ఆసుపత్రి

## స్థలాలను పరిశీలించిన అధికారులు

**విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఈఎస్‌ఐ ఆసుపత్రి మెడికల్ కళాశాల ఏర్పాటుకు 20 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని మంత్రి పి,నారాయణ నేతృత్వంలోని కేబినేట్ ఉపసంఘం ఇటీవల ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో నెక్కల్లు సమీపంలో ఈ -8 రహదారి పక్కన సర్వే నంబరు 20లో ఉన్న స్థలాన్ని ఈఎస్‌ఐ సీఆర్డీఏ అధికారులు ఆదివారం పరిశీలించారు. నాన్ పొల్యూషన్ ఇండస్ట్రియల్ జోన్ పక్కన 20 ఎకరాలను ఈఎస్‌ఐకి సీఆర్డీఏ కేటాయించింది. కృష్ణాయపాలెం నుంచి నెక్కల్లు వరకు రహదారి పక్కన ఈ ప్రాంతం ఉంది. జాతీయ రహదారికి అనుసంధాన మార్గలు, భవిష్యత్తులో అభివృద్ధి చేసే విధానం, దగ్గరలో స్థలాలు కేటాయించిన సంస్థల వివరాలను సీఆర్డీఏ అధికారులు వివరించారు. ఆ ప్రాంతానికి సమీపంలోనే అమరావతి రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం రాజధాని సెంట్రల్ పాయింట్‌గా ఉండనుందని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో 100 పడకల ఈఎస్‌ఐ ఆసుపత్రి, వైద్య, నర్సింగ్, ఫార్మసీ కళాశాలలు నిర్మించాల్సి ఉన్నందున భవిష్యత్ అవసరాల కోసం మరో 20 ఎకరాలు కేటాయిస్తూ బాగుంటుందనే విషయమై వారు చర్చించారు. కార్యక్రమంలో బీమా , వైద్య సేవల డైరెక్టర్ వి.ఆంజనేయ, ఈఎస్‌ఐసీ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ ,జాయింట్ డైరెక్టర్ జి జగదీప్ గాంధీ,తహసీల్దారు రవిబాబు, సీఐఎస్ ప్లానింగ్ అధికారి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీకి మించి మద్యం అమ్మితే రూ.5లక్షల జరిమానా

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యం ధరలను నియంత్రించేందుకు తీవ్ర చర్యలను చేపట్టింది.మద్యం అక్రమాలపై భారీ జరిమానాలు విధిస్తూ ప్రభుత్వం నోటఫికేషన్ జారీ చేసింది. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తే రూ.5 లక్షలు జరిమానా విధిస్తామని తెలిపింది. మరోసారి అదే తప్పు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేస్తామని నోటిఫికేషన్‌లో వివరించింది. అదే విధంగా మద్యం దుకాణం పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించినా ఐదులక్షల జరిమానా విధిస్తామని పేర్కొంది. ఏపీ ఎక్సైజ్ చట్టం 471 ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసింది. బార్ లైసెన్సులకు సైతం ఇదే నిబంధన వర్తిస్తుందని తెలిపింది.



# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను పునఃపరిశీలించండి

## కేంద్రమంత్రికి వినతి పత్రాన్ని అందించిన వైఎస్సార్సీ ఎంపీలు

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్త ప్రతినిధి:** ఢిల్లీలో కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి.కుమారస్వామిని వైఎస్సార్సీపీ ఎంపీల బృందం కలుసుకుంది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణను పునః పరిశీలించాలని కుమారస్వామికి వినతిపత్రం అందజేసారు. వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ వి.విజయసాయిరెడ్డి, లోక్‌సభ ఫ్లోర్ లీడర్ పి.వి.మిధున్ రెడ్డి, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, గొల్ల బాబూరావు, ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, మద్దిల గురుమూర్తి, మేడా రఘునాధ్ రెడ్డి, గుమ్మ తనూజా రాణి కుమార స్వామిని కలుసుకున్న వారిలో ఉన్నారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా భావించే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి క్యాప్టివ్ మైనింగ్ లేకపోవడం ప్రధాన అడ్డంకిగా మారింది ఎంపీలు తెలిపారు. మరో రెండేళ్ళపాటు కేంద్రం నుంచి చేయూత అందితే ఆర్థిక పరిస్థితి మెరుగువుతుందని వివరించారు.ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడానికి వీలుగా ఆర్ఐఎన్ఎల్ కు క్యాప్టివ్ మైన్‌లను కేటాయించడం ద్వారా వ్యయప్రతికూలతలను అధిగమించేందుకు సహాయపడుతుందని తెలిపారు. ఆర్థిక పునర్నిర్మాణానికి కేంద్రం సాయపడాలని విజ్ఞప్తి చేసారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ విశాఖ స్టీల్స్ తమ విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. వచ్చే కేబినెట్ లో ఈ ప్రతిపాదనలు పెడతానని హామీ ఇచ్చారని వైకాంగ్రెస్ ఎంపీలు తెలిపారు.

# రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

## ఫెంగల్ తుఫాను బాధితులతో మాట్లాడిన కలెక్టర్ వెంకటేశ్వరన్

**తడ, డిసెంబరు 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో ఫెంగల్ తుపాను వలన నీట మునిగిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. ప్రత్యేకించి తమిళనాడు సరిహద్దుల్లోని తడ, వరదయ్యపాలెం, సూళ్లూరుపేట ప్రాంతాల్లో వర్షం ఎక్కువగా కురిసి పంట నష్టం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. తెలుగుగంగ ప్రాజెక్టు ఎస్ఇ మదనగోపాల్, ఆర్డీఓలు కిరణ్మయి, భానుప్రకాష్‌రెడ్డిలతో ఆయన మాట్లాడారు. ఇక్కడ జరిగిన పంట నష్టం, వరద ప్రవాహాల గురించి తెలుసుకున్నారు. నీటిపారుదల, వ్యవసాయశాఖలకు జరిగిన నష్టాలను అంచనాలు వేయమన్నారు. ఇప్పటికీ నీటిలోనే నానుతున్న వరి పంటను కలెక్టర్ నేరుగా పరిశీలించారు. సూళ్లూరుపేట సమీపంలో రైల్వేట్రాక్ వద్ద కాళంగి నది వరద తీవ్రత ఎక్కువగా ఉందని ఈ సందర్భంగా



సోమవారం ఫెంగల్ తుపాను బాధిత రైతాంగంతో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్

పలువురు రైతులు కలెక్టర్‌కు వివరించారు. పాముల కాలువ, కాళంగి నది కలుస్తున్న చోట పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయని చెప్పారు. అప్పటిదాకా గొడుగుల మధ్యన పర్యటించిన కలెక్టర్ రైల్వే ట్రాక్ ఆవలి వైపు కూడా వెళ్లి వరద ప్రవాహాన్ని పరిశీలించాలని ప్రయత్నించగా, స్థానికులు అక్కడ పరిస్థితులు వివరించి ప్రమాదం పొంచి ఉందని చెప్పడంతో అక్కడ నష్టాన్ని మాత్రం ఆయన నేరుగా తెలుసుకున్నారు. కొన్ని చెరువులు, పంట కాలువలు దెబ్బతినడం కలెక్టర్ దృష్టికి వచ్చింది. వర్షపాతం ఎక్కువగా ఉన్న చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయని కూడా రైతులు కలెక్టర్‌కు వివరించారు. స్వర్ణముఖి, కాళంగినది వరద ప్రవాహాలను, ఆనకట్టలను పరిశీలించి అక్కడి రైతులతోను మాట్లాడిన తర్వాత కలెక్టర్ జిల్లా కేంద్రానికి వెళ్లారు.

# సోషల్ మీడియా యాక్టివిస్టులకు సెక్షన్ 111 వర్తించదు



మాజీ ఎఎజిపి పొన్నవోలు

**విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వైఎస్సార్‌సీపి శ్రేణులను కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వేధిస్తోందన్నారని మాజీ ఏపీ ఎఏజీపీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పొన్నవోలు సుధాకర్. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై పోలీసులు సంబంధంలేని సెక్షన్లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సోషల్ మీడియా యాక్టివిస్టులపై పెట్టిన 111 సెక్షన్ వర్తించదు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ సోమవారం డిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్తలకు ఈరోజు శుభదినం. ప్రతీ కార్యకర్తను కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆదేశించారు. సజ్జల భార్గవ రెడ్డి మీద పిటిషన్ వేశాం. నెల రోజుల నుంచి ఏపీలో ఫ్యాసిస్ట్ ప్రభుత్వ కోరల్లో చిక్కుకుని సోషల్ మీడియా కార్యకర్తలు నలిగిపోతున్నారు. జులై 1, 2024 కు ముందు జరిగిన ఘటనలకు సెక్షన్ 111 వర్తించదు. ఈ సెక్షన్ 111ను టీడీపీ దుర్వినియోగం చేసింది. సెక్షన్ 111 పెట్టాలంటే ముద్దాయిపై రెండు ఛార్జ్‌షీట్లు ఉండాలి. అలా కాకుండా రెండు ఛార్జ్‌షీట్లు లేకుండానే సెక్షన్ 111 పెడుతున్నారు. ఇది టీడీపీ ప్రభుత్వం ఫ్యాసిస్ట్ ప్రభుత్వం చేసిన పని. సోషల్ మీడియా కార్యకర్తలు ఈ చట్టం కిందకి రారు. కొన్ని వేల మందిపై అక్రమంగా కేసులు పెట్టారు. సజ్జల భార్గవకు అరెస్టు నుంచి రెండు వారాల రక్షణ కల్పించారు. ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసుకునే అవకాశం సుప్రీంకోర్టు ఇచ్చింది. ఘోరమైన నేరాలకు పాల్పడే వారికి ఇది 111 వర్తింపజేయాలని శాసన కర్తల ఉద్దేశం. ఈ ఉద్దేశాలకు వ్యతిరేకంగా అక్రమ కేసులు పెడుతున్నారు. ఒకే ఘటనపై మల్టిపుల్ ఎఫ్ఐఆర్‌లు పెట్టొద్దని గతంలోనే సుప్రీంకోర్టు చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదు. సుప్రీంతీర్పు ఉల్లంఘిస్తే అధికారులు కూడా శిక్షకు అర్హులే అంటూ కామెంట్స్ చేశారు.

# బియ్యం అక్రమరవాణా ఓ జాతీయస్థాయి కుంభకోణం: షర్మిల

**విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకరు తరలింపు వెనుక పెద్ద మాఫియా ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇదో జాతీయస్థాయి కుంభకోణమన్నారు. ఈ మేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. పేద పొట్టకొట్టి రూ.48 వేల కోట్ల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తిని దోపిడీకి పాల్పడ్డారు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు రేషన్ బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయముంది. ఈ వ్యవహారంలో కింది నుంచి ఉన్నత స్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉంది. ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్లు మూసుకుంది. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా జరిగిందంటే మన చెక్ పోస్టుల పనితీరు ఎలా ఉందో అంచనా వేయొచ్చు ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని అక్రమంగా పోర్టు దాకా ఎలా చేర్చారు? మూడేళ్లలో 2కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు? దీని వెనకున్న దొంగలెవరు? రూ.48 వేల కోట్లు ఎవరెవరు తిన్నారు? అప్పటి ప్రభుత్వ పెద్దలకు బియ్యం మాఫియాతో సంబంధాలు ఉన్నాయా? తీగ లాగితే వెనకున్న డొంక ఎక్కడ? మిల్లర్ల చేతివాటం ఉందా? రేషన్ డీలర్ల మాయాజాలమా? అనునిత్యం తనిఖీల సంగతేంటి? పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ




వేయాలి. అవసరమైతే కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐతో విచారణ జరిపించాలి. ప్రపంచానికి అన్నం పెట్టే మన రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారు. ఈ వ్యవహారంలో నిజాలు నిగ్గు తేల్చాలి అని షర్మిల డిమాండ్ చేశారు.

3-12Pg5fAP.qxd:3-12Pg5fAP.qxd 1/1/02 6:58 AM Page 1



# అత్యంత ఎత్తులోకి ఉపగ్రహ ప్రయోగం



ప్రోబా-3 మిషన్ వద్ద శాస్త్రవేత్తలు

## పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ద్వారా రేపు మధ్యాహ్నం శ్రీహరికోట నుంచి...

### యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి ఇస్రో సహకారం

### నేటి మధ్యాహ్నం నుంచే కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 2 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో ప్రతిష్టాత్మక రాకెట్‌ను నింగిలోకి పంపించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 4న సాయంత్రం 4.08 గంటలకు శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇటీవల బంగాళా ఖాతంలో ఫెంగల్ తుపాను కారణంగా మారిన వాతావరణ పరిస్థితులు రాకెట్ ప్రయోగానికి తాత్కాలిక అంతరాయం కలిగిస్తాయని పలు సందేహాలు ఉన్నప్పటికీ సోమవారం సాయంత్రానికి గాలులు తగ్గిపోవడంతో రాకెట్ ప్రయోగం నిర్ణీత సమయానికి జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం ఎంఆర్ఆర్ సమావేశం, అనంతరం ఎల్ఎబి సమావేశాలు సీనియర్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్ పూర్తయ్యాయి. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి రిహార్సల్స్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఇదిలావుంటే ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్‌ఏజన్సీకి చెందిన ప్రోబా-3 మిషన్‌ను ప్రయోగిస్తున్నారు. సూర్య పరిశోధనల కోసం ఇందులో రెండు ఉపగ్ర హాలను అమర్చారు. ఈరాకెట్‌ను ఇస్రో రూపొందించింది. ఉపగ్రహం ఇతర దేశాల సౌకర్యం కోసం మన ప్రయోగ వేదిక నుంచి ప్రయో గిస్తున్నారు. పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ప్రయోగ సమయంలో 44.5 మీటర్ల ఎత్తు ఉండగా, నాలుగు దశలు కలిపి 320 టన్నుల బరువు కలిగి ఉంది. షార్‌కు పిఎస్ఎల్‌వి ప్రయోగాలు కొత్త కాకపోయినప్పటికీ ఒకే మిషన్‌లో రెండు ఉపగ్రహాలను దాదాపు ఒకే కక్ష్యలోకి చేర్చడం ఇది ప్రథమం. దీనికితోడు గతంలో ఎన్నడూ లేని విధంగా భూమికి 60,530 కిలోమీటర్ల అపోజి కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంది. భూమికి 600 కిలోమీటర్ల పెరిజి, 60,530 కిలోమీటర్ల అపోజి కక్ష్యలో ఈ ఉపగ్రహం పరిభ్రమించి యూరోపియన్ దేశాలకు అవసరమైన సమాచారం అందిస్తుంది. 550 కిలోగ్రాముల బరువు ఉన్న ప్రోబా3లో అత్యంత ఆధునిక సాంకేతిక ఉపకరణాలను ప్రవేశపెట్టారు. మన దేశీయఉపకరణాలుకూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇస్రో, యూరోపియన్ శాస్త్రవేత్తలు పనులు చేసుకు పోతున్నారు.

**61వ పిఎస్ఎల్‌వి**

శ్రీహరికోట నుంచి ఇప్పటికి 60 పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగాలు జరిపి ఉన్నారు. ఇది 61వ ప్రయోగం కాగా, ఎక్స్ఎల్ తరహాలో 26వ ప్రయోగంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ ప్రయోగం 1615 సెకన్లకు పూర్తవుతుందని ఇస్రోప్రకటించింది. ప్రోబా3 విజయవంతంగా కక్ష్యకు దూసుకెళితే మరిన్ని విదేశీ ఉపగ్రహాలు కూడా మన పిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా షార్ నుంచి ప్రయోగించుకునే అవకాశం కలుగుతుందని శాస్త్రవేత్తలు ధీమాగా ఉన్నారు.

# భారత్‌కు రండి..



## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోడీ ఆహ్వానం

**మాస్కో, డిసెంబరు 2:** భారత్‌లోపర్యటించాలని మాస్కో అధ్యక్షుడిని ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానించారు. 2025 తొలినాళ్లలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్‌పర్యటన తేదీలు కూడా ఖరారు చేయాలని ఆహ్వానం పంపించారని క్రెమ్లిన్ ప్రతినిధి యూరి ఉషకోవ్ తెలిపారు. ఏడాదిలో ఒకసారి రష్యా, భారత్‌లు చర్చలు జరపాలని సమావేశం కావాలని నిర్ణయించాయని ఇందులో భాగంగానే ఈసారి రష్యా వంతు వచ్చిందని ఉషకోవ్ తెలిపారు. ప్రతిఏటా ఒకసారి మా నాయకులు సమావేశం నిర్వహణకు అంగీకరించారని, ఈసారి మావంతు వచ్చినందున భారత్‌లో పర్యటనకు వస్తారని అన్నారు. ప్రధానిమోడీ నుంచి మాకు ఆహ్వానం అందిందని తప్పకుండా అమలుకు తెస్తామని అన్నారు. వచ్చే ఏడాది తొలినాళ్లలోనే మా అధ్యక్షుడి పర్యటనను ఖరారుచేస్తామన్నారు. భారత్ పర్యటనకు పుతిన్‌వస్తే ఈ పర్యటన ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభం అయిన తర్వాత జరుపుతున్న మొట్టమొదటిపర్యటన అవుతుంది. రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలు కేవలం చర్చలు, సంప్రదింపులు శాంతి మార్గంలోనే పరిష్కారం అవుతాయని ఆయన చెప్పారు.

ప్రతిరెండు నెలలకోపర్యాయం పుతిన్, మోడీల మధ్య టెలిఫోన్ సంభాషణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇద్దరు నాయకులు కూడా వ్యక్తిగతంగా భేటీ అయిన సందర్భాలున్నాయి. జులైలో ప్రధానిమోడీ మాస్కో పర్యటనలోను, 22వ రష్యా భారత్ సదస్సు సందర్భంగాను వీరి భేటీ జరిగింది.

ప్రధానిమోడీ మూడోసారి ఎన్నికయినతర్వాత మొదటిసారిగా రష్యాలోపర్యటించారు. అంతే కాకుండా రష్యాకు సంబంధించిన అత్యున్నత పురస్కారం ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టిల్ అవార్డు ఇచ్చి ప్రధానిని గౌరవించారు. అలాగే అక్టోబరులో ప్రధానిమోడీ రష్యాలోని కజన్ పర్యటనకు వెళ్లారు. బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు.

## పంజాబ్ మాజీ సిఎంకు అఖల్‌తక్త్ శిక్ష

**చండీఘర్, డిసెంబరు 2:** పంజాబ్‌మాజీ సిఎం సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు సిక్కుల అత్యున్నత సంస్థ అఖల్‌తక్త్ శిక్ష విధించింది. అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయంతోపాటు మరికొన్ని గురుద్వారాల్లోని బాత్‌రూమ్‌లు, వంటశాలలను శుభ్రం చేయాలని ఆదేశించింది. 2015లో డేరా సచ్చాసౌదా చీఫ్ గుర్మీత్‌రామ్ రహీమ్‌కు అనుచిత లబ్దిని చేకూర్చి పవిత్ర గురుగ్రంథ్ సాహిబ్‌ను అపవిత్రం చేసారని అఖల్‌తక్త్ అభిప్రాయపడింది. ఆయన తండ్రి దివంగత ప్రకాశ్ సింగ్ బాదల్ కూడా పంజాబ్ ముఖ్యమంత్రిగా పనిచేసారు. ఆయనకు సైతం గతంలో ఇదేవిధంగా శిక్షలుపడ్డాయి. ప్రస్తుతం సుఖ్‌బీర్ బాదల్ వీల్‌చైర్‌లో ఉన్నారు.

# అదానీ అంశం కాంగ్రెస్‌కు అవసరం



### ఒక్క అంశంపై పార్లమెంటుకు అంతరాయం మా అభిమతం కాదు

### అదానీపై ఇండియా కూటమి సమావేశానికి టిఎంసి గైర్హాజర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** అదానీ కేసు వ్యవహారంపై పార్లమెంటులో విపక్ష కూటమి లేవనెత్తుతున్న అంశాలు కాంగ్రెస్ పార్టీకి అవసరం కాని మాకు అవసరం లేదని తృణమూల్ కాంగ్రెస్ స్పష్టమైన సంకేతాలిచ్చింది. ఇండియా కూటమి నేతలు కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే ఛాంబర్‌లో జరిగిన సమావేశానికి టిఎంసి హాజరుకాలేదు. టిఎంసి వర్గాలకథనం ప్రకారం తాము ఆరు కీలక అంశాలను పార్లమెంటులో లేవనెత్తామని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిధుల కొరత మణిపూర్ హింస వంటి వాటిపై చర్చజరగాలని పట్టుబట్టామని, అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం ఆదాని అంశాన్నే పట్టుబడుతోందని అందువల్లనే తృణమూల్ కాంగ్రెస్ ఇండియా కూటమి పార్లమెంటరీ పార్టీనేతల సమావేశానికి హాజరుకాలేదని తెలిపారు. మేం లేవనెత్తిన పాయింట్లు అజెండాలో లేనపుడు ఇండియా కూటమి సమావేశాలకు మేం హాజరుకానవసరం లేదని టిఎంసి నాయకుడు అన్నారు. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ ఆదానిగ్రీన్ డైరెక్టర్లపై మోపిన అభియోగాలపై చర్చజరపాలని, సభలో ఇతర అంశాలన్నింటినీ పక్కనపెట్టి ఆదాని అంశాన్ని చర్చించాలని పట్టుబడుతున్నదన్నారని టిఎంసి ఆరోపించింది.

కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగోర్ ఇందుకు సంబంధించి వాయిదా తీర్మానం ఇచ్చినప్పటికీ స్పీకర్ అనుమతించలేదు. కాంగ్రెస్‌తోపాటు వివిధ పార్టీలెంపిలు కూడా వివిధ అంశాలపై చర్చకు లేవనెత్తారు. అలాగే పంజాబ్‌లో ధాన్యం కొనుగోలు జాప్యాన్ని కూడా నివారించాలన్నారు. అదానీ అంశానికి సంబంధించి ఛైర్మన్ గౌతమ్ అదానీ స్పందించారు. ఇలాంటి సమస్యలు తమకు కొత్తకాదని, మరింత బలపడేందుకు ఇలాంటివి సవాలుగా మారతాయని స్పష్టం చేసారు.

న్యాయపరంగానే పోరాడతామని చెప్పారు. పార్లమెంటు సమావేశాలుప్రారంభం అయినప్పటి నుంచి ఈ వారంరోజులు పదేపదే వాయిదా పడుతూనే వస్తుండటం గమనార్హం. శీతాకాల సమావేశాలు 20వ తేదీతో ముగుస్తాయి. బెంగాల్‌వరకూ తమ రాష్ట్రానికి సంబంధించిన సమస్యలనే ప్రస్తావిస్తామని సెక్రటరీ జనరల్ అభిషేక్ బెనర్జీ చెప్పుకొచ్చారు. మా వైఖరి స్పష్టంగా ఉందని, బెంగాల్ సమస్యలకే మా మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. బెంగాల్ బకాయిలను కేంద్రం బ్లాక్‌చేసిందని, ఇలాంటి వాటిపైనే మేం చర్చిస్తామని ఆయన అన్నారు. టిఎంసి ఎంపి కాకోలిఘోష్ దస్తీదార్ మాట్లాడుతూ పార్లమెంటుకు పదేపదే అంతరాయాలు సృష్టించడం మా ధర్మంకాదని, కేవలం ఒక్క అంశంపై పదేపదే వాయిదాలు పడకూడదని అన్నారు. చర్చించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయన్నారు.

## పార్లమెంటు ఆవరణలో ప్రధాని మోడీ షాతో భేటీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** శీతకాల సమావేశాల సందర్భంగా సోమవారం పార్లమెంటు ప్రాంగణంలో ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు భేటీ అయ్యారు. గతవారమే ప్రారంభం అయిన ఈ సమావేశాల్లో ఒక్కటి కూడా సజావుగా సాగలేదు. వాయిదాలు కొనసాగుతున్నాయి. విపక్షాల డిమాండ్‌తోరోజూ సభ ప్రారంభం కావడం వాయిదా పడటం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో అగ్రనేతల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. వారిద్దరూ పలు కీలక అంశాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు అంశంకూడా వారిమధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. మరోవైపు అదేక్రమంలో ఇండియా కూటమి ఎంపిలు కూడా ఖర్గే ఛాంబర్‌లో సమావేశం అయ్యారు. ఉభయసభల్లో ఎన్డీయేను ఎదుర్కొనే వ్యూహంపై చర్చించారు. అయితే ఈభేటీకి తృణమూల్‌కాంగ్రెస్ హాజరుకాలేదు. బెంగాల్‌కు సంబంధించిన అంశాలకే తాము మొదటి ప్రాధాన్యం ఇస్తామని ఆపార్టీనేతలు పేర్కొన్నారు. ఈ సమావేశాలుప్రారంభానికి ముందే ఆదాని వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో అభియోగాలు నమోదయిన వ్యవహారంపై చర్చజరపాలని విపక్షాలు డిమాండ్‌చేస్తున్నాయి. అలాగే మణిపూర్‌లో ఇటీవల మళ్లీ వెలుగు చూసిన హింసాత్మక ఘటనలపై సమా ధానం ఇవ్వాలని పట్టుబడుతున్నాయి. దాంతో ఉభయ సభలు వాయిదాపడుతూనే ఉన్నాయి. ఈ సమావేశాల్లో 17 బిల్లులు చర్చకు రావాల్సి ఉండగా సోమవారంకూడా ఉభయసభలు వాయిదాపడ్డాయి.

## ఉత్కంఠ రేపిన అజిత్‌పవార్ ఢిల్లీ పయనం

**ముంబయి,డిసెంబరు 2:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఫలితాలు వెలువడి తొమ్మిది రోజులవుతున్నా ఇప్పటికీ సీఎం ఎవరనేది తేల్చలేకపోయారు. ఈ అంశం పరిశీలించేందుకు కేంద్రమంత్రి నిర్మల, గుజరాత్ మాజీ సిఎం విజయ్‌రూపానీలు మహారాష్ట్రకు వస్తున్నారు. ఇలాంటిపరిస్థితుల్లో డిప్యూటి సిఎం అజిత్ పవార్ హటాత్తుగా ఢిల్లీ పయనం సర్వత్రా చర్చకు దారితీసింది. హటాత్తుగా ఆయన దేశరాజధానికి వెళ్లారు. కొత్తప్రభుత్వం ఏర్పాటుపై హాకమాండ్‌తో చర్చించేందుకు ఢిల్లీ వెళ్లినట్లు వార్తలొస్తున్నాయి. ముంబయిలో సోమవారం జరగాల్సిన ఎల్పీ సమావేశం షిండేకు అనారోగ్యం కారణంగా రద్దయింది. కీలక సమావేశాలన్నీ కూడా షిండే రద్దుచేసుకున్నారు. ఈపరిస్థితుల్లో పవార్ ఢిల్లీపయనం చర్చకు దారితీసింది.

## సుప్రీంకోర్టులో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. 11,12 కోర్టుమధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీనితో అప్రమత్తం అయిన సుప్రీంకోర్టు సెక్యూరిటీ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని ఈప్రమాదంలో ఎలాంటి నష్టం వాటిల్లలేదని సిబ్బంది వెల్లడించారు.

# రైల్వే ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం!

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 2,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలతో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఈ నెల 4నుంచి 06వరకు జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలకు సంబంధించి రైల్వే శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జోన్ పరిధిలో మొత్తం 78,434మంది ఓటర్లను దృష్టిలో ఉంచుకుని 170పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు,ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ అధికారితో సహా మరో నలుగురు సిబ్బందిని చొప్పున మొత్తం 850మంది పోలింగ్ సిబ్బందిని భద్రతా,రక్షణ సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని గమనిస్తూ, పరిశీలిస్తూ, పర్యవేక్షిస్తూ తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు. జోనల్ ప్రధాన కేంద్రమైన జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న 2,941మంది సిబ్బంది/ ఓటర్లకై 5పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే సికింద్రాబాద్ డివిజన్‌లో 20,876మంది ఓటర్లకు గాను 39పోలింగ్ కేంద్రాలను 195మంది సిబ్బందిని,హైదరాబాద్ డివిజన్‌లో 6,775మంది ఓటర్లకు గాను 19పోలింగ్ కేంద్రాలను,95మంది సిబ్బందిని,విజయవాడ డివిజన్‌లో 17,577మంది ఓటర్లకు గాను 37పోలింగ్ కేంద్రాలను,185మంది సిబ్బందిని, గుంతకల్లు డివిజన్‌లో 14,359మంది ఓటర్లకు గాను 34పోలింగ్ కేంద్రాలను,170మంది సిబ్బందిని, 185ప్రత్యేక సిసి టివి కెమెరాలను, గుంటూరు డివిజన్‌లో 4,497మంది ఓటర్లకు గాను 13పోలింగ్ కేంద్రాలను,65మంది సిబ్బందిని ,నాందేడ్ డివిజన్‌లో 5,245మంది ఓటర్లకు గాను,15పోలింగ్ కేంద్రాలను,75మంది సిబ్బందిని, తిరుపతి రైల్వే వర్క్‌షాపులో 1,336మంది సిబ్బందికి గాను రెండు పోలింగ్ కేంద్రాలలో పదిమందిని, గుంటుపల్లి(రాయనపాడు) వర్క్‌షాపులో 1,999మంది ఓటర్లకు గాను మూడు పోలింగ్ కేంద్రాలను,15మంది సిబ్బందిని లాలాగూడ వర్క్‌షాపులో 2,829 మంది ఓటర్లకు గాను 3పోలింగ్ కేంద్రాలను, 15మంది సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. వెరసి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 78,434మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జోన్‌వ్యాప్తంగా 170పోలింగ్ కేంద్రాలను,మరో 850మంది పోలింగ్ సిబ్బందిని,సిసి టివి కెమెరాలను భద్రతా,రక్షణకై రైల్వే,స్థానిక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**సీమలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు :**

రాయలసీమ జిల్లాల్లో మొత్తం 14 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక బలగాలను మోహరించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గుంతకల్లులో ఆరు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. గుత్తి-3, చిత్తూరు-1, తిరుపతి-1, రేణిగుంట-1, కడప-1, డోన్-1చొప్పున మొత్తం 14 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక బలగాలను మోహరించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## డిప్యూటీ రేసులో లేను: శ్రీకాంత్‌షిండే

### కేంద్రపరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్‌రూపానీ

### మహాయుతి శాసనసభా పక్ష సమావేశం రద్దు

### ఐదోతేదీ ప్రమాణ స్వీకారం ఖాయం అంటున్న బిజెపి

**ముంబయి, డిసెంబరు 2:** డిప్యూటి ముఖ్యమంత్రి పదవికోసం జరుగుతున్నరేసులో తాను లేనని, అసలు తన పేరు పరిశీలనలో కూడా లేనేలేదని కల్యాణ్ ఎంపిసీఎం ఏక్‌నాథ్‌షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే స్పష్టంచేసారు. గడచిన కొద్దిరోజులుగా డిప్యూటి సిఎంగా శ్రీకాంత్‌షిండే పేరును పరిశీలిస్తున్నట్లు తన తండ్రే స్వయంగా సిఫారసులు చేసినట్లువస్తున్న వార్తలను కొట్టి వేసారు. ముఖ్యమంత్రి ఎంపిక జరిగి పోయిందని, అధికారికంగా ప్రకటించడమే తరువాయి అని బిజెపి రాష్ట్రచీఫ్ చంద్రశేఖర్ భవాంకులే ఇప్పటికే ప్రకటించారు. అదేవిధంగా విపక్ష పార్టీల నాయకులుసైతం ముఖ్యమంత్రి ఎవరన్నది రాష్ట్రప్రజలకు తెలిసిపోయిందని కూడా విమర్శలుచేసారు. ఈక్రమంలోకేంద్ర పరిశీలకులుగా ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్, గుజరాత్‌మాజీ సీఎం విజయ్‌రూపానీలను కేంద్ర పరిశీలకులుగా మహారాష్ట్రకు పంపించింది. వీరంతా కూడా మహాయుతి శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు కృషిచేస్తారు. వాస్తవానికి సోమవారం మధ్యాహ్నం మహాయుతి ఎల్పీ సమావేశం జరగాల్సి ఉండగా రద్దయింది. పరిస్థితులు ఎలాఉన్నా ఐదో తేదీ సాయంత్రం ఆజాద్ మైదానంలో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం



తప్పదన్న అంచనాలున్నాయి. ఇప్పటివరకూ కొనసాగిన ఫార్ములానే అనుసరించినా మాజీ సీఎంవైపు మొగ్గుచూపించడంతో షిండేసేనవర్గం ఎదురుతిరిగింది. 132 సీట్లు సాధించిన బిజెపికే ముఖ్యమంత్రి పదవి ఉండాలని బిజెపి మహా నేతలుపట్టుబడుతున్న సంగతి తెలిసిందే. షిండేసేనకు 57, ఎన్సీపీ 41స్థానాలు గెలిచాయి. హైకమాండ్ షరతులతో అలకవహించిన షిండే స్వగ్రామానికి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే తాను అస్వస్థతగా ఉండటంతో స్వగ్రామానికి వెళ్లాలని సోమవారం ముంబయికి వచ్చిన షిండే ప్రకటించారు. అంతేకాకుండా ప్రధానిమోడీ, అమిత్‌షాల నిర్ణయానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

# అక్రమ ఆయుధం కొనుగోలు కేసులో కుమారుడికి క్షమాభిక్ష



### అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంచలన నిర్ణయం

**వాషింగ్టన్, డిసెంబరు 2:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌కు భారీ ఊరట లభించింది. మరికొద్ది రోజుల్లో అధ్యక్ష పీఠం నుంచి దిగిపోనున్న జో బైడెన్.. తన కుమారుడికి కేసుల నుంచి పూర్తి ఉపశమనం కల్పించారు. అక్రమంగా ఆయుధం కొనుగోలు సహా రెండు క్రిమినల్ కేసుల్లో హంటర్‌కు క్షమాభిక్ష ప్రసాదిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కుమారుడిపై కేసులు రాజకీయ ప్రేరేపితమైనవేనని ఈ సందర్భంగా జో బైడెన్ ఆరోపించారు.

'అమెరికా ప్రజలకు నిజాన్ని చెప్పాలి - నా జీవితం మొత్తంలో నేను పాటిస్తున్న సూత్రం ఇదే..! న్యాయశాఖ తీసుకునే నిర్ణయాల్లో జోక్యం చేసుకోబోనని అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే చెప్పా. ఆ మాటకు నేను కట్టుబడి ఉన్నా. నా కుమారుడు హంటర్‌ను అన్యాయంగా విచారించే సమయంలోనూ నేను చూస్తూ ఉండిపోయా. రాజకీయ కుట్రలో భాగంగానే అతడిపై కేసులో పెట్టారు. ఇక జరిగింది చాలు. ఈ కేసుల్లో అతడికి క్షమాభిక్ష ప్రసాదించాలని నిర్ణయించుకున్నా. ఒక తండ్రిగా, అధ్యక్షుడిగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నానో అమెరికా ప్రజలు అర్థం చేసుకుంటారని భావిస్తున్నా' అని ఆయన పేర్కొన్నారు. కాగా.. హంటర్ దోషిగా తేలిన సమయంలో క్షమాభిక్షకు యత్నించబోనని స్పష్టంగా పేర్కొన్న బైడెన్.. తాజాగా ఈనిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది.

**హంటర్‌పై ఉన్న కేసులు ఇవే..**

2018లో తుపాకీ కొనుగోలు సందర్భంగా ఆయుధ డీలరుకు ఇచ్చిన దరఖాస్తు ఫారంలో హంటర్ తప్పుడు సమాచారం ఇచ్చారు. తాను అక్రమంగా డ్రగ్స్ కొనుగోలు చేయలేదని, వాటికి బానిస కాలేదని, తన వద్ద అక్రమంగా ఆయుధం లేదని వెల్లడించారు. అయితే అది తప్పని తేలింది. అప్పటికే హంటర్ డ్రగ్స్ అక్రమంగా కొనుగోలు చేశారు. వాటికి బానిసగా మారారు. 11 రోజులపాటు అక్రమంగా ఆయుధం కలిసి ఉన్నారు. ఇక, కాలిఫోర్నియాలో 1.4 మిలియన్ డాలర్ల పన్ను ఎగవేత ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది.అక్రమ ఆయుధం కొనుగోలు వ్యవహారంలో హంటర్‌పై నమోదైన కేసులో ఈఏడాది జూన్‌లో న్యాయస్థానం ఆయనను దోషిగా తేల్చింది. అయితే ఇప్పటివరకు శిక్ష ఖరారు చేయలేదు. దీనిపై అప్పట్లో జో బైడెన్ స్పందిస్తూ.. తీర్పును అంగీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కేసులో తాను కుమారుడి తరఫున క్షమాభిక్ష కోరబోనని అప్పట్లో వెల్లడించారు. ఇప్పుడు అధ్యక్షపీఠం నుంచి దిగిపోయే సమయంలో కుమారుడికి ప్రసాదించే అవకాశాన్ని బైడెన్ వినియోగించుకున్నారు.

## బెయిల్ వచ్చిన మరుసటిరోజే మంత్రిగా ప్రమాణమా?

### సెంథిల్ బాలాజీపై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** బెయిల్‌పై విడుదల అయిన తమిళనాట డిఎంకె నేత సెంథిల్ బాలాజీకి కొన్ని గంటల్లోనే తమిళనాడు ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలుచేపట్టడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తంచేసింది. అసలు అక్కడ ఏంజరుగుతోందని ప్రశ్నించింది. బాలాజీకి బెయిల్‌మంజూరుచేస్తూ ఇచ్చిన తీర్పును రీకాల్‌చేయాలంటూ దాఖలయిన పిటిషన్‌ను న్యాయస్థానం విచారిస్తూ ఈ వ్యాఖ్యలుచేసింది. డిఎంకెనేత సెంథిల్‌బాలాజీ బెయిల్‌పై విడుదలయిన మరుసటిరోజే కేబినెట్‌మంత్రిగా ప్రమాణంచేసారు. ఈ నిర్ణయం సాక్షులను ప్రభావితంచేసేదిగా ఉదని పిటిషన్ దాఖలు అయింది. దీనిపై సుప్రీం విచారణ చేపట్టింది. ప్రస్తుతం సెంథిల్ కేబినెట్‌లోమంత్రి కాబట్టి సాక్షులు ఖచ్చితంగా ప్రభావితంఅవుతారు. అసలు అక్కడ ఏంజరుగుతోందని సుప్రీం ప్రశ్నలువేసింది. బెయిల్ మంజూరులో మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం. ఆతడి బెయిల్‌ను రద్దుచేయడం గురించి విచారణ జరపలేం.కానీ సాక్షులు ప్రభావితం అవుతారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని దీనిపై విచారణ జరుపుతామని చెప్పిన న్యాయమూర్తులు తదుపరి విచారణను డిసెంబరు 13కు వాయిదావేసారు. ఈ ఏడాది సెప్టెంబరులో బెయిల్‌మంజూరు అయింది. ఆయన బయటకు వచ్చిన కొన్ని గంటల్లోనే డిప్యూటి సిఎంగా ఉదయనిధి స్టాలిన్ ప్రమోట్ అయ్యారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగామొత్తం నలుగురుఎమ్మెల్యేలు ప్రమాణం చేస్తే వారిలో సెంథిల్‌కూడా ఉన్నారు.

# కోరమండల్ సంపులో కారు డ్రైవర్ మృతదేహం

## అనుమానస్పద మృతిగా కేసు నమోదు

## న్యాయం చేయాలని మృతిని కుటుంబం డిమాండ్



గాజువాక, డిసెంబర్, 02, ప్రభాతవార్త

కార్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న సారిక రమణ (38)సంపులో శవమై తేలాడు. మల్కాపురం పోలిస్టేషన్ పరిధి కరోమండల్ ఇంటర్నేషనల్ సంస్థలో సోమవారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకొంది. మల్కాపురం సి ఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.... షీలానగర్ లోని అపార్ట్మెంట్ లో సెక్యూరిటీ గా కుటుంబంతో నివాసం ఉంటున్నసారికరమణ (38) రాఘవటాక్సీసర్వీస్ లో డ్రైవర్గావిధులునిర్వహిస్తున్నాడు. ఆదివారం విధులలోభాగంగా కొరోమాండల్ లో విధులునిర్వహిస్తున్నఅధికారులను బలోరా వాహనంలో సంస్థలో దింపేందుకు వెళ్ళాడు. అయితే సంస్థలో కొంత దూరంలో ఉన్న సంపులో శవమై తేలడం తో సంస్థ అధికారులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేసారు. సంఘటన స్థలానికి చేరుకున్న మల్కాపురం పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించారు. అనుమానస్పదమృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని మృతునికి భార్య సత్యవతి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారని సి ఐ విద్యాసాగర్ తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న భార్య సత్యవతి అనుమానస్పద మృతిగా మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చెసింది. తన భర్తను ఎవరో హత్య చేసినట్లు ఆరోపిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో న్యాయం కోసం గేట్ ముందు ధర్నాకు దిగింది. న్యాయం చేయాలని లేనియెడల మంగళవారం శవాన్ని కరోమండల్ ప్రధాన ద్వారం వద్ద పెట్టి న్యాయం కోసం పోరాటం చేస్తామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఇసుకకొండ శ్రీసత్యనారాయణస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

## ఆలయ అభివృద్ధికి త్వరలో మరిన్ని నిధులు

## ఆలయ అబివృద్ధి పనులకు ఘాట్‌రోడ్డును పరిశీలన



విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త

దక్షిణ నియెఆజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇసుకకొండలో కొలువైన శ్రీసత్యనారాయణ స్వామి వారి దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు ఆలయ అబివృద్ధికి కావలసిన ముఖ్యమైన పనులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి కావలసిన ముక్యమైన పనులను అడిగి తెలుసుకన్నారు. ఆలయ అభివృద్ధి పనుల్లో జాప్యం చేయకూడదని అదేవిధంగా భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి రాకపోకలు విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ల లీడర్ కార్పొరేటర్ వసంతలక్ష్మీ, జీకే , ఈవో రాజగోపాల్‌రెడ్డి ఆలయ అర్చకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త



భీమిలి నియెఆజకవర్గానికి చెందిన నలుగురు వికలాంగులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎం వి పి కాలనీలోని ఆయన నివాసంలో సోమవారం మూడు చక్రాల సైకిళ్ళు అందజేశారు. ప్రభుత్వం ప్రసుతతం ఇస్తున్న రూ.6వేల పెన్షన్ స్దానంలో రూ.15వేల పెన్షన్ మంజూరు చేయంచాలన్నా లబ్ధిదారుల విజ్ఞప్తికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకువెళతానని హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ తమ సమస్యను విని అందుకు స్పందనగా మూడు చక్రాల సైకిళ్లు పంపిచారని లబ్దిదారులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో లోకేష్ ఎప్పుడూ ముందుంటారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈకార్యక్రమంలో రీసుసాయి చిన్న, సంధ్య, సురపల్లి అప్పారావు,లకు ఈ సైకిళ్లు అందించారు కార్యక్రమంలో రంగానాధ్ టీడీపీ నాయకులు డిఎవన్ రాజు అంగటి రాము, బి ఆర్ బి నాయుడు కర్రి శ్రీనివాసరావు చందక అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధపై గీతం విద్యార్థుల పోస్టర్ ప్రదర్శన



విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త

ఐటీ రంగంలో ప్రాధాన్యత సంతరించుకుంటున్న కృత్రిమ మేధ డేటా సైన్స్‌లపై విద్యార్థుల నుంచి సరికొత్త ఆలోచనలను ప్రోత్సహించడానికి ప్రస్తుత ఐటి రంగంలో కృత్రిమ మేధ అమలులో ఎదురవుతున్న సవాళ్ళకు పరిష్కారాలను చూపె విధంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సిఎస్ఇ) విభాగం విద్యార్థులకు కేస్ సట్టడీ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈపోటీలలో భాగంగా విద్యార్థులు తమ పరిష్కార మార్గాలను సైంటిఫిక్ పోస్టర్‌రూపంలో ప్రదర్శించారు. మెఉత్తం 28విద్యార్ది జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. కాగా కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సిఎస్ఇ విభాగం డీన్ ప్రొఫెసర్ ఎస్ అరుణ్‌కుమార్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ సిహెచ్ శాంతి డ్కెరెక్టర్ ప్రోఫెసర్ కె నాగేంద్ర ప్రసాద్ అసోసియేట్ డ్కెరెక్టర్ ప్రొఫెసర్ జివి ఎస్ రాజ్‌కుమార్, సిఎస్ఇ విభాగం అదిపతి ప్రొఫెసర్ అధిపతి ప్రొఫెసర్ జి లక్ష్మీశ్వరి, కృత్రిమ మేధ విభాగం అదిపతి డాక్టర్ కె నవీన్ కుమార్, హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు కృత్రిమ మేధ డేటా సైన్స్ విభాగాలో నూతన ఆలోచనలను ప్రతిబింబించే విధంగా పోస్టర్ ప్రదర్శన ఉందని కార్యక్రమానికి గౌరవ అతిదిగా హజరైన ఐఐఎమ్ విశాఖపట్నం, నిపుణుడు డాక్టర్ శివశంకర్ సింగ్ పటేల్ పేర్కొన్నారు.

# విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్‌ని టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాభి నందనలు తెలియశారు. రాష్ట్ర బీసీ కమిటీ కార్యదర్శి బొట్ట పరదేశి యాదవ్. ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గరికిన ప్రతాప్, విశాఖ పార్లమెంటరీ టిడిపి సంస్కృత విభాగం అధ్యక్షులు చింతపల్లి చిన పోలరాజ మరియు టిడిపి సీనియర్ నాయకులు వినయ్ ఉన్నారు.

# సెలక్షన్స్ ప్రారంభించిన రిజిస్ట్రార్ ఆచార్య ధనుంజయరావు



విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్శిటి ఫుట్ బాల్ యూనివర్శిటీ జట్టు ఎంపికలు ను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడా మైదానంలో ఆదివారం ప్రారంభించారు. ఈపోటీలకు ఏయూ ఎఫిలియేషన్ కళాశాలలు నుంచి వందమందికి పైగా ఫుట్ బాల్ క్రీడాకారులు హాజరయ్యారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు మాట్లాడుతూ ఈ ఫుట్బాల్ పోటీల్లో ప్రతిభ సాదించిన క్రీడాకారులు ఆంధ్రాయూనివర్శిటి జట్టు తరపున పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటి సభ్యులు డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల పిడి డాక్టర్ లక్ష్మణ్ రెడ్డి, ఐఐపిఇ క్రీడాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారుడు పి. శ్రీనువాసరావు, పరిశోధకులు సురేష్, పాల్గొన్నారు.

# మార్గశిరమాసోత్సవ వేడుకలు ప్రారంభం

## జ్యోతి ప్రజ్వలన చేసి, సంప్రదాయబద్ధంగా ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

## కనకమహాలక్ష్మి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజ, అభిషేకం

విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త

భక్తజన కల్పవల్లి శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవం ప్రారంభం సందర్భంగా సోమవారం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో శోభారాణి, సిబ్బంది ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించి , అమ్మవారికి పసుపు ,కుంకుమ, పాలు, పూలతో అభిషేకం నిర్వహించి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సోమవారం నుంచి 30వ తేదీ వరకు అంగరంగ వైభవంగా అమ్మవారి సేవలో అనేక మంది భక్తులు పాల్గొంటారని, అమ్మ వారి సేవలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అమ్మవారి దేవాలయం మరింత అభివృద్ధితో, పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు తెలిపారు . కార్యక్రమంలో కార్పొరేటర్లు, కూటమి వార్డు అధ్యక్షులు, కూటమి శ్రేణులు నాయకులు, ఆలయ ఎఈవో తిరుమాళేశ్వర రావు, ఈ ఈ రమణ పాల్గొన్నారు....

# కడుపులో శిశువుతో కన్నుమూసిన మాతృమూర్తి... గిరిజన కుటుంబంలో విషాదం

రాజవొమ్మంగి డిసెంబర్, 02, ప్రభాతవార్త

కడుపులో శిశువుతో కన్ను మూసిన మాతృమూర్తి మరణంతో ఆగిరిజన కుటుంబంలో తీర్చలేని బాధతో విషాదం నెలకొంది. వంచంగి గ్రామానికి చెందిన పొలిశెట్టి నూకరత్నం రెండో కాన్పు గా డిసెంబరు ఐదో తేదీ ప్రసవ సమయంగా ధ్రువీకరించారు. ఈనెల 30 తేదీన ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి నుండి అత్యవసర వైద్యసేవలకు నూకరత్నంను అంబులెన్స్ లో కాకినాడ తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించిందని వైద్యులు డా.నాగార్జున తెలిపారు. నూకరత్నం మరణంతో ఆగిరిజన కొండరెడ్డి కుటుంబంలో విషాదం నెలకొంది. ఆరేళ్ళపాప, భర్త రాజబాబుకు నూకరత్నం మరణంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. నూకరత్నం మరణంపై జడ్డంగి పి.హెచ్.సి డా.నాగార్జునను ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా ప్రసవానికి ముందు వంచంగి వైద్య సిబ్బంది ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారన్నారు. అక్కడ వైద్యులను అడిగి నూకరత్నం వంచంగి ఇంటికి వచ్చారన్నారు. డిసెంబరు 30తేదీన నూకరత్నంకు బిపి.ఎక్కువగా ఉండటంతో జడ్డంగి పి.హెచ్.సి.అంబులెన్స్ ద్వారా వంచంగి గ్రామం నుండి ఏలేశ్వరం ఆసుపత్రికి తరలించారు . అక్కడ ప్రాథమిక వైద్యసేవలను అందించి కడుపులో శిశువు కదలిక లేకపోవడంతో కాకినాడ ఆసుపత్రికి గైనకాలజిస్టు డా.మైమునా రిఫర్ చేసారన్నారు. మార్గమధ్యంలో నూకరత్నం మరణించడం జరిగిందని వెల్లడించారు. కాకినాడ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించే సమయంలో నూకరత్నంకు ఓఆర్ ఎస్ ద్రావణాన్ని పట్టించారన్నారు. యాస్ప్రయల్ న్యుమోనియా (ఉపిరితిత్తులు లోకి ద్రావణం వెళ్లడం), కార్డియాక్ అరెస్ట్ ( ఊపిరి, గుండె ఆగిపోవడం).తో నూకరత్నం మరణించినట్లు డా.నాగార్జున వెల్లడించారు.

# నక్కపల్లిలో మోడల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు..

## స్థల పరిశీలన చేసిన హెూం మంత్రి వంగలపూడి "అనిత"

నక్కపల్లి, డిసెంబర్, 02, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గానికి కేంద్రమైన నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సామర్థ్యం పెంచుతూ ఒక మోడల్ పోలీస్ స్టేషన్ గా నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. ఆ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన అవసరమైన స్థల పరిశీలన సోమవారం మండల కేంద్రమైన నక్కపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ మిగిలి ఉన్న ప్రాంగణాన్ని ఆమె పరిశీలించారు. అందుకు సంబంధించిన భూమి వివరాలను సీఐ కే. కుమార్ స్వామిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే హైవే ప్రాంతం ఎక్కువ గలిగిన పోలీస్ స్టేషన్లు కసింకోట నక్కపల్లి ప్రాంతాలని అటువంటి ఈ ప్రాంతాల్లో మోడల్ పోలీస్ స్టేషన్ అవసరమైనదని ఆమె అన్నారు. అందుకోసమే నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ ను మోడల్ పోలీస్ స్టేషన్ గా తీర్చిదిద్దేందుకు నిర్మాణం చేపట్టనున్నామని చెప్పారు. ఇప్పటికే నక్కపల్లి మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని భవిష్యత్తు కాలం అంతా నక్కపల్లి వైపే ఉంటుందని దానిలో భాగంగా పూర్తిస్థాయిలో రక్షణ అవసరమై ఉన్నది కనుక సమర్థవంతమైన పోలీస్ స్టేషన్ను అందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె చెప్పారు. కొద్ది రోజుల్లో దీని నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని ప్రస్తుతం అవసరమైన స్థలాన్ని పరిశీలించడం జరిగిందని ఆమె చెప్పారు. ఈ స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తికి అందించాలని ఆదేశించారు. ఆమెతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, టిడిపి నాయకులు కల్లేపల్లి వెంకటపతి రాజు, అద్దూరి లోవరాజు, దార్ల కృష్ణ, వైబోయిన వెంకటరమణ ,మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), దేవవరపు లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, కక్కిరాల సురేష్, అల్లాడ తాతారావు, సన్యాసిరావు నాగిరెడ్డి వెంకటరమణ, జనసేన నాయకులు పాము గణేశ్వరరావు, కోసూరి నాని బాబు తదితరులు ఉన్నారు.

# తీరప్రాంతాల్లో పరిరక్షణకు పక్క దేశాలతో సమన్వయం

(మొదటి పేజీ నుంచి)

నియమితులయ్యారని వారంతా తమ విధులు బాధ్యతగా నిర్వహిస్తున్నారని వీరి కోసం యుద్ధనౌకల్లో కూడా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తూర్పు నౌకాదళం తో పాటు ఇతర తీర ప్రాంత రక్షణ కోసం రాష్ట్ర నిఘా సంస్థలతో కలిసి పనిచేస్తున్నామన్నారు. తుఫాన్ తో అప్రమత్తం.. తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో తమిళనాడు , ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ముఖ్యమంత్రి లు వీరభద్రత అధికారులతో నేవీ సమన్వయం చేసుకుంటూ అవసరమైన నౌకలు యుద్ధ విమానాలు కేటాయించామని చెప్పారు.

**ప్రక్కదేశాలతో స్నేహ పూర్వక సమీక్ష...**

పక్క దేశాలతో సమన్వయం చేసుకుంటూ తీర భద్రత పరంగా ఆయా దేశాలతో స్నేహపూర్వకంగా సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ ఏడాది మలబార్ 24 తో పాటు మరికొన్ని ఎక్సర్సైజ్ నిర్వహించామని చెప్పారు. విశాఖ వేదికగా మిలాన్ 24 కూడా విజయవంతంగా నిర్వహించామన్నారు వీటిలో 50 దేశాలకు పైగా అధికారులు యుద్ధనౌకలు పాల్గొన్నట్లు తెలిపారు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విశాఖ విమానాశ్రయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలియజేశారు.

# వైద్యసేవలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఇద్దరు వైద్యాధికారులను సస్పెండ్ చేసిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి

రంపచోడవరం డిసెంబర్, 02, ప్రభాతవార్త

గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు గైర్హాజరయిన ఇద్దరు వైద్యాధికారులను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చాంబర్ లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ గుర్తేడు పంచాయతీ సర్పంచ్ గొర్లె. దుష్యాంతుడు వై.రామవరం మండలం గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గుర్తేడు పంచాయతీ, ధారగడ్డ పంచాయితీ, పాతకోట పంచాయతీ గిరిజన ప్రజలకు వైద్య సేవలో అందించే వైద్యాధికారులు విధులకు సరిగా హాజరు కావడం లేదని ఫిర్యాదు మేరకు డా. జగదీష్ నాయక్, డా.రాజు రాజేష్ ను విధులపై నిర్లక్ష్యం వహించి గైరాజరైనందువలన విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. అదే విధంగా గిరిజన ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గిరిజన ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులకు కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణను పునఃపరిశీలించండి

## ఢిల్లీలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిసి వినతిపత్రం అందజేసిన వైఎస్సార్సీపీ ఎంపీల బృందం

విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణను పునఃపరిశీలించాలని వైఎస్సార్సీపీ ఎంపీల బృందం కోరింది. ఢిల్లీలో కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి.కుమారస్వామిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేసింది. కుమారస్వామిని కలిసిన బృందం సభ్యుల్లో వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ వి.విజయసాయిరెడ్డి, లోక్‌సభ ఫ్లోర్ లీడర్ పి.వి.మిధున్ రెడ్డి, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, గొల్ల బాబూరావు, ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, మద్దిల గురుమూర్తి, మేడా రఘునాధ్ రెడ్డి, గుమ్మ తనూజా రాణి ఉన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా భావించే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి క్యాప్టివ్ మైనింగ్ లేకపోవడం ప్రధాన అడ్డంకిగా మారింది, తద్వారా లాభదాయకతను ప్రభావితం చేస్తుందని కేంద్రమంత్రికి వైఎస్సార్‌సీపీ ఎంపీలు తెలిపారు. విశాఖ ఉక్కు టర్న్ అరౌండ్ సాధించడానికి అవసరమైన చేయూత కేంద్రం అందించాలని వినతిపత్రంలో కోరిన ఎంపీలు, మరో రెండేళ్ళపాటు కేంద్రం నుంచి చేయూత అందితే ఆర్ధిక పరిస్థితి మెరుగువుతుందన్నారు. ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడానికి వీలుగా ఆర్ఐఎన్ఎల్‌కు క్యాప్టివ్ మైన్‌లను కేటాయించడం ద్వారా వ్యయప్రతికూలతలను అధిగమించేందుకు సహాయపడుతుందని, కేంద్ర సహకారం అందిస్తే ప్లాంట్ మళ్ళీ లాభదాయకమైన వెంచర్‌గా మారుతుందని కేంద్ర మంత్రికి ఎంపీలు తెలిపారు. ఆర్ధిక పునర్నిర్మాణానికి కేంద్రం సాయపడాలని విజ్ఞప్తి, తమ విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారన్న వైఎస్సార్సీపీ ఎంపీల బృందం, వచ్చే కేబినెట్ లో ఈ ప్రతిపాదనలు పెడతానని హామీ ఇచ్చారన్న ఎంపీలు వివరించారు.

# రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్



చింతపల్లి, డిసెంబర్, 02, ప్రభాతవార్త

రక్షిత మంచి నీటి పథకాల సంరక్షణకు విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ(వీడబ్ల్యూఎస్ సీ) పటిష్టంగా పనిచేయాలని జిల్లా క లెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి, కొయ్యూరు సరిహద్దు గిరిజన గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ నవనిర్మాణ సమితి నిర్మించిన గ్రావిటీ మంచి నీటి పథకాలను ప్రారంభించారు. తొలిసారిగా ఐఏఎస్ అధికారి గిరిజన గ్రామా లకు వస్తుండడంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. ఆదివాలు గ్రామ పొలిమేరలకు వచ్చిన కలెక్టర్ కి మహిళలు తిలకం దిద్ది, కోలాటం, ధింసా నృత్యాలతో గ్రామాలకు తీసుకొచ్చారు. సుమారు రూ.14లక్షల నిధులతో గొందిపాకలు పంచా యతీ పొర్లుబంద, సమగిరి, దౌనూరు పంచాయతీ నిమ్మలపాలెం, గొప్పువీధి గ్రామాల్లో నిర్మించిన గ్రావిటీ పదకాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ మహిళలు ఎన్నో ఏళ్లగా ఊట గెడ్డల నుంచి నీళ్లు తెచ్చుకుంటూ ఇబ్బంది పడుతున్నారన్నారు. నీటి సదుపాయం ఉంటే మహిళల కష్టాలు తీరినట్టేనన్నారు. నూతన విధానం లో సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలకు నవనిర్మాణ సమితి గ్రావిటీ పథకాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నవనిర్మాణ సమితి గిరిజనుల భాగస్వామ్యంతో మంచి నీటి పథకాలను నిర్మించిందన్నారు. రక్షేత మంచి నీటి పథకాలను ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈపథకాల నిర్వాహణ బాధ్యతలను వీడబ్ల్యూఎస్ సీ తీసుకోవాలన్నారు. రక్షిత మంచి నీటి పదకం మరమ్మతులకు గురైతే వెంటనే కమిటీ బాధ్యత తీసుకుని మరమ్మతులు చే యాలన్నారు. వీడబ్ల్యూఎస్ సీ విదానం ద్వారా గిరిజన గ్రామాల్లో విజయవంతంగా గ్రావిటీ పదకాలను నిర్మించడంతో జిల్లా వ్యాప్తంగా పథకాల నిర్వాహణ కోసం ఈకమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గిరిజన గ్రామాలకు రహదారులను నిర్మితుడు జరుగుతుందన్నారు. ప్రజలు ఎటువంటి సమస్య తలెత్తిన మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి పరిష్క రించుకోవాలన్నారు. ఆప్పటికీ సమస్య లు పరిష్కారం జరగకపోతే పాడేరు వచ్చి మీకోసంలో పిర్యాదు చేయవచ్చునన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఆస్తిని పరి ష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో యూఎస్వి శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈఈ కల్యాణ్ రామ్, ఐసీడీఎస్ సీడీపీవో జీవీ రమణ, ఏసీడీపీవో రామలక్ష్మి, సర్పంచ్ సాగిన వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు మోహన్ రావుపాల్గొన్నారు.

# దక్కాలంటే 'ప్రాణం'.. తప్పదు 'డోలీ'ప్రయాణం...!

## ముల్లుమెట్ట రోడ్డులేక రోగిని కాలినడకన మోసుకెళ్లిన గిరిజనులు

కొయ్యూరు, డిసెంబర్, 02, ప్రభాతవార్త

ప్రభుత్వాలు మారినా, అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చి పోతున్నా కొన్ని మారుమూల గిరిజన గ్రామాల పరిస్థితి మాత్రం దయనీయంగానే ఉంది. అభివృద్ధికి మూల కారణమైన కనీస రోడ్లులేక ఆ గ్రామాల గిరిజనులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఆటవికంగానే గడిపేస్తున్నారు. అత్యవసర సమయాలలో వీరికి డోలీ మోతే దిక్కవుతుంది. ఇటువంటి సంఘటన తాజాగా చోటు చేసుకుంది. మండలంలోని దౌనూరు పంచాయితీ,ముల్లుమెట్ట గ్రామానికి చెందిన బోనంగి సీతారాం అనే గిరిజనుడు అనారోగ్యంబారిన పడి, ప్రాణా పాయ స్థితికి చేరుకున్నాడు. దీంతో కుటుంబీకులు 108 వాహనానికి కాల్ చేయగా ముల్లుమెట్ట వరకు రహదారి బాగోక,బచ్చింత గ్రామం వరకు మాత్రమే వాహనం చేరుకుంది. దీనితో ఆ రోగిని బచ్చింత గ్రామం వరకు డోలిమోతపై తీసుకెళ్లగా, అక్కడనుండి వైద్యం నిమిత్తం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తీసుకువెళ్ళడం జరిగింది. తమ గ్రామానికి రోడ్డు కొరకు ఏళ్ళ తరబడి అధికారులకు అర్జీలు పెడుతున్నప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదని గ్రామ గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బచ్చింత నుండి తమ ముల్లుమెట్ట వరకు తారు రోడ్డు సౌకర్యం కల్పించి, తమ రహదారి సమస్యను పరిష్కరించాలని గ్రామగిరిజనులు వేడుకుంటున్నారు.

# సింహాచలంలో నృసింహ దీక్షలు ప్రారంభం

## వందలాదిగా తరలివచ్చిన భక్తులు







విశాఖపట్నం (సింహాచలం), డిసెంబర్, 02, ప్రభాతవార్త

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవాలయంలో నలభై రోజుల నృసింహ మండల (చందన) దీక్షలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్తరాంధ్ర జిల్లా నలుమూలల నుండే కాక ఒడిషా రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దీక్షలను స్వీకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో దీక్షలు తీసుకున్నారు. ముందుగా తులసి మాలలను స్వామివారి సన్నిధిలో అర్చించి నాదస్వర వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చా రణల నడుమ ఆలయ మహాద్వారం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికకు అర్చకులు, అధికారులు, భక్తులు తరలివచ్చారు. సింహాద్రి అప్పన్న చిత్రపటం వద్ద మరో మారు ప్రధానార్చకులు రమణాచార్యులు, ఉపప్రదా నార్చకుడు సీతారామాచార్యుల నేతృత్వంలో సంప్రదాయ పూజలు చేసి భక్తులకు దీక్ష మాలలను వేశారు. దీక్షాపరులతో అర్చకులు నారసింహ నామ మంత్రాన్ని స్తోత్రం చేయించారు. దీక్షల పరమార్ధాన్ని ప్రధానా ర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు వివరించారు. భగవంతుడి పై విశ్వాసాన్ని పెంచుకోవాలని చెప్పారు. భక్తి శ్రద్ధలతో భగవంతుడిని ఆరా ధిస్తే మంచి ఫలితాలొస్తాయని అన్నారు.



# మార్గశిరమాసోత్సవ వేడుకలు ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేసి, సంప్రదాయబద్ధంగా ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

కనకమహాలక్ష్మి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజ, అభిషేకం

- మిగతా 6 లో..



## వందేళ్ల ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

తేదీలు ఫిబ్రవరికి మార్పు

సీఎంను ఆహ్వానించాలని నిర్ణయం

హైస్కూల్ కమిటీతో సమావేశమైన భీమిలి ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

భీమిలి హైస్కూల్ వందేళ్ల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించుకునేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో హైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని చాలా తక్కువ స్కూళ్లకు వందేళ్ల చరిత్ర ఉందని పేర్కొన్నారు. స్కూల్ భవనానికి అవసరమైన ఆధునికీకరణ పనులను చేపట్టడానికి తగిన సమయం లేకపోవడం వల్ల స్కూల్ ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ నిర్ణయం మేరకు వందేళ్ల ఉత్సవాల తేదీలను ఈనెల 28, 29 నుంచి ఫిబ్రవరి 22, 23 లకు వాయిదా వేసినట్టు ప్రకటించారు. దీనికి ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు నాయుడిని ఆహ్వానించాలని నిర్ణయించామని తెలిపారు. హైస్కూల్ పెయింటింగ్, రిపేర్లు తదితర పనుల కోసం ప్రభుత్వ నిధులతో పాటు సి.ఎస్.ఆర్., ఓల్డ్ స్టూడెంట్స్ నుంచి నిధులను సేకరించి ఖర్చు చేయాలన్నారు. సమావేశంలో భీమిలి ఆర్డీఓ కె.సంగీత్ మాథుర్, డి.ఇ.ఓ. ప్రేమ్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి, ఎస్.ఎస్.ఎ. ఈ.ఈ. నరసింహారావు, దివీఎస్ ప్రతినిధి సురేష్, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ గాడు అప్పలనాయుడు, పార్వతీశం, బసవ కృష్ణమూర్తి, మండల టిడిపి అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, పార్టీ నాయకులు గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, పెట్టుబడుల

## ఉపసంహరణను పునఃపరిశీలించండి

ఢిల్లీలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిసి వినతిపత్రం అందజేసిన వైఎస్సార్సీపీ ఎంపీల బృందం

6 లో..

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి..

వీఎంఆర్డీఏ చైర్మన్‌గా ఎం వి ప్రణవ్ గోపాల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా నిర్వహించిన ప్రజాదర్బార్‌కి విశేష స్పందన





**విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

విఎంఆర్డిఎ చైర్మన్‌గా ఎం.వి.ప్రణవ్ గోపాల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా నిర్వహించిన ప్రజాదర్బార్‌కి విశేష స్పందన లభించింది. సోమవారం ఉదయం విఎంఆర్డిఎ కార్యాలయం 3వ అంతస్తు సమావేశ మందిరంలో జరిగిన ప్రజాదర్బార్‌లో విఎంఆర్డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్, సంయుక్త కమిషనర్ కే.రమేష్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆయా అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. మొత్తంగా ఈ రోజు 9 మంది ఆర్జీదారులు (ల్యాండ్ ఆక్విజేషన్-2, ఎస్టేట్ -2, రెవిన్యూ -1, ఫారెస్ట్ -1, ప్లానింగ్ -3 విభాగాలకు సంబంధించి) చైర్‌పర్సన్‌కు తమ ఆర్జీలను సమర్పించారు. ఈ సమావేశంలో విభాధిపతులు భవానీ శంకర్, శిల్ప, హరిప్రసాద్, శివానీ, వేణుగోపాల్ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నక్కపల్లి లో మోడల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు..

స్థల పరిశీలన చేసిన హెూం మంత్రి వంగలపూడి "అనిత"

- మిగతా 6లో..

## రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్.



వివరాలు 6లో..

## కడుపులో శిశువుతో కన్నుమూసిన మాతృమూర్తి...



గిరిజన కుటుంబంలో విషాదం

- మిగతా 6లో..

## నేడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పర్యటన

**గొలుగొండ డిసెంబర్, 02, ప్రభాతవార్త**

శాసనసభ స్పీకర్ నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు నేడు గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెంలో పర్యటించనున్నారు. పప్పు శెట్టిపాలెం గ్రామం నుండి పల్లపునాగన్నదొరపాలెం వరకు మంజూరైన తారు రోడ్డు పనులకు పప్పుశెట్టిపాలెంలో శంకుస్థాపన చేస్తారని మండల పార్టీ అధ్యక్షుడు అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు మండల పార్టీ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.



## గొబ్బిలమడుగు కొండపై చిరుతపులి కలకలం..



**రాజవొమ్మంగి డిసెంబర్, 02, ప్రభాతవార్త**

గడుఓకుర్తి పంచాయితీ దోనెలపాలెం నుండి గొబ్బిలమడుగు గ్రామానికి వెళ్లే కొండ ప్రాంత రహదారి మధ్యలో చిరుతపులి సంచరించినట్లు జనాలు ద్వారా సమాచారం బయటకు వచ్చింది. అటవీ ప్రాంతంలో ఉన్న పాదముద్రలు చిరుతపులి వని అంటున్నారు. వర్షం వల్ల ఆ పాదముద్రలు కూడా పోయాయని తెలిసింది. ఈవిషయంపై రాజవొమ్మంగి అటవీ సంరక్షణాధికారి ఉషారాణిని ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా తమ అటవీ సిబ్బందితో విచారణ చేయిస్తున్నట్లు వెల్లడించారు.

## వైద్యసేవలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

ఇద్దరు వైద్యాధికారులను సస్పెండ్ చేసిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి

6 లో

# తీరప్రాంతాల్లో పరిరక్షణకు పక్క దేశాలతో సమన్వయం

- ఈఎన్‌సి వైస్ అడ్మిరల్ రాజేష్ పెన్డార్కర్
- జనవరి 4న విశాఖ ఆర్‌కె బీచ్‌లో నేవీ ఆపరేషన్ డెమో

**విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

తూర్పు నౌకాదళం మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని తూర్పు నౌకాదలాధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెన్డార్కర్ తెలిపారు. నేవీ డే వేడుకలు పురస్కరించుకొని సోమవారం తూర్పు నౌకాదళం ఆఫీసర్స్ మెస్ లో నౌకాదళ ఉన్నతాధికారులతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నౌకాదళ చరిత్రలో తొలిసారి నేవీ డే వేడుకలను ఒడిస్సా రాష్ట్రంలో పూరి మెరైన్ బీచ్ లో రాష్ట్రపతి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖ వాసుల కోసం జనవరి 4 ఆర్కే బీచ్ వేదికగా నేవీ డే ఆపరేషన్ డెమో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ



పాతచిత్రం




వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు మంత్రులు ఉన్నత అధికారులు పాల్గొంటారన్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్ రాక కోసం విశాఖ తీరంలో కొన్ని పనులు చేయి పట్టివలసి ఉందని అది భారీ యుద్ధం కావడంతో పెద్ద స్థలం కూడా అవసరమని ఈ విషయంపై పోర్టు అధికారులతో చర్చలు కూడా జరుపుతున్నట్లు తెలియజేశారు. తూర్పు నౌకాదళంలో దాదాపుగా 200 మందికి పైగా అగ్ని వీరు పథకం ద్వారా

- తరువాయి 6లో..



## దక్కాలంటే 'ప్రాణం'.. తప్పదు 'డోలీ'ప్రయాణం...!

ముల్లుమెట్ట రోడ్డులేక రోగిని కాలినడకన మోసుకెళ్లిన గిరిజనులు

6 లో

## ఘనంగా పోలి పాడ్యమి

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**



కార్తీక మాసంలో వచ్చే చివరి రోజున పోలి పాడ్యమి (పోలి స్వర్గం) కావడంతో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తెల్లవారుజాము నుండి పుణ్యా స్నానాలు ఆచరించి పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద ఉన్న చిన్న కొలనలు తోపాటు గంటస్తంభం వద్ద నేతి దీపాలు వెలిగించారు. అదే సమయంలో పోలి కథలను కూడా చదివారు. మరి కొంతమంది ఇంటి వద్దనే పెద్ద పళ్లెంలో నీరు పోసి అరటి డొప్పలు నీతి దీపాలు పెట్టి వెలిగించారు. మరోవైపు వేకువ జామునే శివాలయాలలో భక్తులు వెలిగించిన నేతి దీపాలతో శోభాయ మానంగా వెలిగింది. కార్తీక మాసం గత నాలుగు వారాలు పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో శివనామ స్మరణ చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు ఈ పోలి పాద్యం పూజలు చేశారు. శైవాలయాల్లో కూడా వేకువ జాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. కార్తీక పురాణాలు కూడా చదువుకుంటూ భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు.



## సింహాచలంలో నృసింహ దీక్షలు ప్రారంభం

వందలాదిగా తరలివచ్చిన భక్తులు

6 లో..



### జివిఎంసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో

# 90 వినతులు

### - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



**జీవిఎంసి, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (%ూ+=ూ%) కు 90 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 90 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 11, 3వ జోన్ కు 13, 4వ జోన్ కు 14, 5వ జోన్ కు 05, 6వ జోనుకు 17, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 19 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్సు విభాగమునకు 03, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 51, ఇంజినీరింగు విభాగమునకు 13, మొక్కల విభాగమునకు 02, యు.సి.డి విభాగానికి 02 కలిపి మొత్తంగా 90 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ %ూ+=ూ% లో ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను సూక్ష్మంగా నిర్ణీత సమయం లో పరిశీలించకుండా, ఎంక్వయిరి లేకుండా అసంపూర్తిగా ఫిర్యాదులను ముగించి ఫిర్యాదుదారులకు సమాచారాన్ని అందించిన సంబంధిత 13 మంది ఉద్యోగులకు కమీషనరు మెమోలను జారీ చేసారని, ఇకపై %ూ+=ూ% ఫిర్యాదులపై పర్యవేక్షణ లేకుండా విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని కమీషనరు ఆదేశించారని అదనపు కమీషనరు తెలిపారు. PGRS ఫిర్యాదులపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నిత్యం సమాచారాన్ని కోరుతున్నారని, ఆదిశగా PGRS ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి విధులు నిర్వహించాలని అధికారులకు అదనపు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసిపి ఏ.ప్రభాకర్ రావు, ప్రధానవైద్యాధికారి డా.నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, డిడిహెచ్ ఎం.దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్లు శాంసన్ రాజు, గోవిందరావు, రామ్మోహన్రావు, సంపత్ కుమార్, పి.వి.వి.సత్యనారాయణ రాజు, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, సిటీ ప్లానరు మీనాకుమారి, ఎసిపి లు వెంకటరావు, తిరుపతిరావు, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

### సీతం కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్

## దినోత్సవ అవగాహన ర్యాలీ




**మాధవదార, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

స్థానిక సీతం కళాశాలలో డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది.ముఖ్య అతిథిగా సత్యా విద్యాసంస్థల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు ర్యాలీని ఉద్దేశిస్తూ మాట్లాడారు.ఈ సందర్భంగా ఎయిడ్స్ నివారణ,చికిత్స,మరియు ఈ వ్యాధిపై అవగాహన పెంపొందించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. సమాజంలో బాధితులకు మద్దతు అందించడానికి మరియు ప్రతి ఒక్కరూ సానుభూతితో మెలగాలని ఈ కార్యక్రమం ప్రధాన సందేశం తెలిపారు.ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామ్మూర్తి, ఎన్సీసీ అధికారి లెఫ్టినెంట్ వరలక్ష్మి,ఎస్.ప్రశాంత్, ఎన్సీసీ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జరిగిన అన్న సమారాధన




**పెందుర్తి, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

ఈ రోజు అన్న సమారాధన కార్యక్రమం పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు గారు మరియు 97 వార్డ్ కార్పొరేటర్ శ్రీ మతి సేనాపతి వసంత శంకర రావు శ్రమ శక్తి నగర్ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం ( శివాలయము ) తరపున అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. అన్నసమారాధాన కార్యక్రమం విజయవంతం జరుగుటకు అసోసియేషన్ సభ్యులు వాసవి వెంకటేశ్వర రావు ( చిన్నాజీ ) చి. హెచ్. వి. రమణ మూర్తి, వి. శంకర ప్రసాద్, గజపతి రావు, ఎమ్. ఎమ్. యస్. నూకరాజు, డి. జయరాం తదితరులు కృషి చేశారు

## సాయి కంబైన్డ్ వాలీబాల్ జట్టుకు ఎంపికైన ఎం. విజయలక్ష్మికి అభినందనలు

**గోపాలపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**



సాయి కంబైన్డ్ వాలీబాల్ జట్టుకు ఎంపికైన ఎం. విజయలక్ష్మిని అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ సంఘ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పి గణబాబు సోమవారం అభినందించారు. ఇటీవల గుజరాత్ లో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ సాయి వాలీబాల్ టోర్నమెంట్లో చూపిన అత్యుత్తమ ప్రతిభకు విజయలక్ష్మి కి ఎంపిక దక్కింది. కాగా నగరంలోని పోర్ట్ ఇండోర్ స్టేడియంలో కొనసాగుతున్న సాయి ట్రైనింగ్ సెంటర్లో శిక్షకుడు ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో విజయలక్ష్మి సాధన చేస్తుంది. ఆమెను అభినందించిన వారిలో డి ఎస్ డి ఓ జూన్ గాలిఎట్, రాష్ట్ర వాలీబాల్ సంఘం కార్యదర్శి భగవాన్ దాస్, శిక్షకులు సూరిబాబు, మోహన్ బాబు తదితరులు ఉన్నారు.

## అన్నదాతల్లో...

# తుఫాను కలవరం

- వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలు
- పొలంలోనే నానుతున్న వరి పనలు
- నీట నానుతున్న వరి పంట
- దిక్కుతోచని స్థితిలో రైతులు





**ఆనందపురం, నవంబర్, 30, ప్రభాతవార్త**

పండించిన పంట నోటి దగ్గరకు వచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు వలన తీవ్రంగా నష్ట పోనున్నామని అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వరి పంట బాగా ఏపుగా పెరగడంతో అధిక దిగుబడులు వస్తాయని రైతులు సంబర పడ్డారు. కాగా ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వలన తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళనకు గురవుతున్నారు. ఆనందపురం మండలంలో బోని, కుసులువాడ, ఆనందపురం, పెద్దిపాలెం, ముకుందపురం, పాలవలస గొట్టిపల్లి, బాకురుపాలెం, తదితర గ్రామాలలో సుమారు 750 హెక్టార్లలో వరి పంట సాగవుతోంది. ప్రస్తుతం వరి పంట ఆఖరి దశలో ఉంది. కాగా కొన్ని గ్రామాల్లో యంత్రాల ద్వారా పంట కోసిన రైతులు ధాన్యాన్ని విక్ర యించుకున్నారు. ఇంకా చాలా గ్రామాలలో ఇప్పుడిప్పుడే వరి కోతలు ముమ్మర మవుతున్నాయి. పలు గ్రామాల్లో కోసిన వరి పనలు పొలంలోనే ఉండగా, చాలా గ్రామాలలో వరి పంట కోయ కుండా పొలం పైనే ఉంది. కాగా గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో కోసిన వరి పనులు తడిసి గింజలు రాలి పోతుండగా, కోయకుండా ఉన్న పంట నేలబారుతోంది. ఆ పంటను ఎక్కువ రోజులు కోయకుండా ఉంటే మొలకలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో రైతులు ఎటూ పాలు పోని స్థితిలో ఉన్నారు. కాగా ఇంకా మరో రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మండలంలోని బోనిలో అత్యధికంగా 400 ఎకరాలలో వరి పంట సాగవుతోంది. అక్కడ సుమారు 80 శాతం వరకూ కోతలు జరిగి నూర్పులు కూడా చేశారు. అందులో కొంతమంది రైతులు ధాన్యాన్ని విక్రయించుకోగా మిగతా రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని సేకరించ డానికి అధికారులు సన్నద్ద మవుతున్నారు. ఈలోగా కురిసిన వర్షాలు ధాన్యం సేకరణకు ఆటంక పరిచాయి. దీంతో చాలామంది ధాన్యం కల్లాల్లో ఉండగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటిని కాపాడుకోవడానికి పరదాల కప్పి వాటిని కాపాడు కోవడానికి రాత్రి పగలు రైతులు శ్రమిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రకృతి ఈ ఏడాది తమపై పగ బట్టిందని రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.



## 200 మందికి దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ



**విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకాకుళం రీజనల్ ఆఫీస్ వారి ఆధ్వర్యంలో Empower Her & Power Him వారిసేవా కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం ప్రశాంతి వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు, బెహరా మనోవికాస కేంద్రం నందు గల మానస వికలాంగులకు, పొగిరి వద్దనున్న కుష్టు వ్యాధి నివారణ కేంద్రం నందుగల రోగగ్రస్తులకు, పేద మరియు బిచ్చగాళ్లకు బ్యాంకు తరపున 200 దుప్పట్లు, నిత్యావసర దినుసులు అనగా బియ్యం, పప్పు, నూనె అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ తిలక్ గారు, జుఎజూశీషవతీ ఎవతీ డ్రాశీషవతీ ఎఱఎ కమిటీ సభ్యులుూ.రవి, వీుూచీ+ఎ ప్రసాద్, రేష్మ, వైకుంఠరావు, ఇందిరా, సంతోషి, బ్యాంక్ యూనియన్ సభ్యులు తేజశ్వరరావు, శ్రీనివాస్ మరియు బ్యాంక్ సిబ్బంది గాయత్రీ, చైతన్య గార్లు హాజరవడం జరిగినది.

## ఎయిర్ పోర్టు సీఐగా ఉమా మహేశ్వరరావు

**విశాఖపట్నం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**



ఎయిర్ పోర్టు జోన్ సీఐ గా జి.ఉమామహేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2004 బ్యాచ్ కు చెందిన ఆయన ఎస్ ఐ గా పాయకరావు పేట ,నర్సీపట్నం, కొత్త కోట తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. అనంతరం 2019 లో సీఐ గా పదోన్నతి పొందిన ఆయన అనకపల్లి సి.సి.ఎస్,పరవాడ లా అండ్ ఆర్డర్, స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ శ్రీకాకుళం టూ టౌన్ తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించి ప్రస్తుతం వి ఆర్ నుండి ఎయిర్ పోర్టు సీఐ గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎయిర్ పోర్టు సీఐ గ విధులు నిర్వహించిన చక్రధర్ ద్వారక క్రైమ్ సీఐ గ బదిలీపై వెళ్లారు. అంతకుముందు ఎయిర్ పోర్టు జోన్ సీఐ గ బాధ్యతలు స్వీకరించిన జి.ఉమామహేశ్వరరావు స్టేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ఆపస్ అసోసియేట్ అధ్యక్షుడిగా సుదర్శన్ పట్నాయక్



**ఆనందపురం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ విశాఖపట్నం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గా జీటీవీ సుదర్శన్ పట్నాయక్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఆపస్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరైన ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు శరవన్నగారి బాలాజీ ఈ నియామకాన్ని ప్రకటించారు. సుదర్శన్ పట్నాయక్ ఇప్పటివరకు పి ఆర్ టి యు విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడుగా, ప్రైమరీ హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా పదవులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర బాధ్యులు ఎం పి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్, కార్యదర్శి విశ్వనాథం, జి రామ్ సురేష్, విన్నకోట ఫణికుమార్, త్రినాధ్, రజిని, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కార్తీకమాసం ఉత్సవాలు

**జగదాంబ, డిసెంబర్, 02, ప్రభాతవార్త**



అస్సాం గార్డెన్స్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో కార్తీకమాస ఉత్సవాలు ఘనంగా ముగిశాయి . సందర్భంగా ఆలయ అర్చకులు జి భార్గవశర్మ శైవ ఆగమ సాంప్రదాయ రీతిలో ప్రత్యేక పూజలు , ఉమాదేవి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి ధూప , దీప , నైవేద్యము , దివ్య మంగళహారతి , మంత్రపుష్పములు సమర్పించారు . కార్యక్రమంలో ఆలయ ఈవో జివి రమాభాయి , ప్రముఖ ఆధ్యాత్మిక ఎం వి రాజశేఖర్ , కే మన్మధరెడ్డి , గోపి , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## క్రీస్తు లూథరన్ చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జగదాంబ, డిసెంబర్, 02, ప్రభాతవార్త**

ప్రకాష్ రావు పాలెం లోని క్రీస్తు లూధరన్ చర్చ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రెవరెండ్ మరపట్ల ప్రసాద్ వ్యవహరించారు . ముఖ్య అతిథులుగా డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మరియు కండవల్లి రాబిన్ పాల్ హాజరయ్యారు . సభకు అధ్యక్షత వహించిన మరపట్ల ప్రసాద్ మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని దేవుడు చెప్పిన మాటలను మనందరం పాటించాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొల్లవరపు జాన్ వెస్లీ గారు మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇతరులు చేసిన పాపముల కోసం ఆయన తన ప్రాణాన్ని అర్పించి మనందరికీ ముక్తిని కలిగించారన్నారు . ముఖ్య అతిథి ఖండవల్లి రాబిన్ పాల్ మాట్లాడుతూ మన అందరి పాపాల కోసం ఆయన మరణించాడన్నారు . అనంతరం సంఘ కాపరులకు బ్రదర్ కండవల్లి రాబిన్ పాల్ ఆర్థిక సహాయంతో సంఘ కాపరులందరికినూతన వస్త్రములు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో క్రైస్తవ సంఘ కాపరులు మత పెద్దలు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ నిర్వహణలో బోని అమరేశ్వర ఆలయం

### అధికారుల పర్యవేక్షణలో దూప దీప నైవేధ్యాలు

**ఆనందపురం, డిసెంబర్, 02, ప్రభాతవార్త**



ఆనందపురం మండలంలో ఎంతో ప్రసిద్ధి చెందిన బోని అమరేశ్వర ఆలయాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ తన ఆధీనంలోకి తీసుకుంది. దీంతో అధికారుల పర్యవేక్షణలో ఇక్కడ నిత్య పూజలు, దూప,దీప నైవేధ్యాల సమర్పణ జరగనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం దూప దీప నైవేద్యాలతో నైవేధ్యాల పథకం కూడా వర్తింపచేసే అవకాశం ఉంది. ఇంత కాలం ఆలయ నిర్వహణ ను ఆలయ కమిటీ సభ్యులు చేపట్టేవారు. కాగా గ్రామస్తుల మధ్య విభేదాలు వలన ఆలయ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఆలయాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు పరిశీలించి తమ నిర్వహణలోకి తీసుకున్నారు. గోస్తనీ నదికి అభిముఖంగా స్వయం భూ శివలింగంతో వెలసిన ఈ దేవాలయం 12వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయల కాలంలో వెలసినట్టు చరిత్రకారులు చెబుతుంటారు. ఆలయం కుద్యాలు, స్తంభాలపై ఉన్న శాసనాలు వాటిని రుజువు చేస్తున్నాయి. రాయల కాలంలో ఈ దేవాలయం ఒక వెలుగు వెలిగినట్టు చరిత్రకారులు చెబుతున్నారు. సింహాచలం దేవాలయంలో ఉన్న కప్పస్తంభం మాదిరిగా దేవాలయం ప్రాంగణంలో ఉన్న నందీశ్వరుడు విగ్రహానికి కుడివైపు ఉన్న స్తంభం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఆ స్తంభాన్ని ఆలంగనం చేసుకొని కోర్కెలు కోరుకుంటే నెరవేరుతాయని భక్తుల అసంచల విశ్వాసం. ఆ స్తంభంపై శాసనాలు లిఖించబడి ఉన్నాయి. అంతటి ప్రాముఖ్యత గల దేవాలయాన్ని పాలకులు మరింత అభివృద్ధి పరిస్తే రాయలకాలం నాటి వలె దేదీప్య మానగా వెలిగే అవకాశం ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు. కార్తీకమాసంలో ఈ దేవాలయానికి వేలాది మంది భక్తులు వచ్చి పూజలు చేస్తుంటారు.



**హుండీ ఆదాయం లెక్కింపు**

కార్తీక మాసం సందర్భంగా నెలరోజులపాటు భక్తులు స్వామి వారికి సమర్పించుకున్న కానుకలను సోమవారం ఆలయ నిర్వహణ అధికారి నానాజీ బాబు ఆధ్వర్యంలో లెక్కించారు. రూ.25, 632 రూపాయలు స్వామివారికి కానుకలుగా వచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆ మొత్తాన్ని ఆలయ ఖాతాలో జమ చేశారు. ఆదాయంతో రాబోయే కాలంలో ఆలయంలో కొన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురాల సత్య వరప్రసాద్, కనకల దుర్గారావు, బోని అప్పలరాజు, ప్రమిదల నాగరాజు పాల్గొన్నారు.

## పద్యపఠనం పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు



నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థినులు కోటబోయిన మేఘన, ఈగల హేమశ్రీలు అనంతచ్ఛందం నానీస్ మహతీ ఛానల్ అంతర్జాతీయ పద్యపఠనం పోటీలలో సీనియర్స్ విభాగంలో వారి సత్తా చాటారని హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు తెలిపారు. నవంబర్ 24న బ్రహ్మశ్రీ తోపెళ్ళ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ లైన్ జూమ్ సమావేశం ద్వారా పోటీలను నిర్వహించారన్నారు. ప్రతిభ చూపిన చిన్నారులకు నిర్వాహకులు అందించిన ప్రశంసాపత్రము,నగదు ప్రోత్సాహకాన్ని సోమవారం ప్రార్థనా సమయంలో పాఠశాల హెచ్.ఎమ్.చోడిశెట్టి సత్యనారాయణ, తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కుమారి, పాల్గుణరావు, చిన్నారావు, రమేష్, శ్రీదేవి తదితరులు అభినందిస్తూ వారి చేతులమీదుగా ప్రశంసాపత్రమును, నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆచార్యులుమాట్లాడుతూ పద్యపఠనం పట్ల, తెలుగు భాష పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు.

## ఫైనీర్ కంపెనీ ఆధీనంలో ఉన్న భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలి..

మాకవరపాలెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మాకవరపాలెం ఫైనీర్ (ఆన్ రాక్) అల్యూ మినియం కంపెనీ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసి ల్దార్ సోమశేఖర్‌కి వినతిపత్రం అందజేశారు. కంపెనీ పునరావాస కాలనీ సమీపంలో కంపెనీ యాజ మాన్యం చేతిలో 88 ఎకరాలు ఉందన్నారు. దీనిపై అధికారులు స్పందించి ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. భూ సేకరణ సమయంలో నిర్వాసిత రైతులకు ఇచ్చిన ఒప్పందం ప్రకారం భూములు కోల్పోయిన ప్రతి రైతుకి రెండు సెంట్లు చొప్పున కంపెనీ చేసేందుకు అంగీకారం కుదిరింది అన్నారు. అల్యూమినియం కంపెనీలో భూములు పోయిన ప్రతి రైతుకు పశువుల పాకలు నిర్మించుకునేందుకు నర్వ రైతులకు ఒక్కొక్కరికి రెండు సెంట్లు అధికారులు అంగీకరించినట్లు తెలిపారు. అల్యూమిన కంపెనీ యాజమాన్యం చేతిలో ఉన్న ప్రభుత్వ భూమిని వెంటనే పాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులు రైతులకు కేటాయించాలని నిర్వాసితు రైతులు కోరుతున్నారు. కంపెనీ నిర్వాహ రైతులు రుత్తల జోగిపాత్రుడు హరిచంద్ర అప్పలనాయుడు గిరిబాబు శంకర్ రాము పాల్గొన్నారు.

## ఆలయాలవద్ద పోలి పాడ్యమి వేడుకల సందడి..

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



కార్తీక మాసంలో వచ్చే చివరిరోజును పోలి స్వర్గం అంటారు. మహిళలందరూ సోమవారం తెల్లవారు జామునే నిద్రలేచి చెరువుల లో, నదులలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అరటి దొప్పలలో పెట్టి నీళ్లలో వదులుతారు. అనంతరం పోలి కథను చదవడం అనాదిగా వస్తున్న ఒక చక్కని సంప్రదాయం. కార్తీకమాసంలో నెలరోజులు పాటు శివకేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధించి, నదీస్నానాలతో, పురాణ పఠనాలతో ఆలయాలన్నీ ఆధ్యాత్మిక తను సంతరించుకుంటాయి. కార్తీక మాసం చివరిరోజైన అమా వాస్య మరుసటి రోజున పోలి పాడ్యమి పండుగ ఘనంగా జరుపుకుంటారు. సూర్యోదయంతో పాడ్యమి తిథి ఉన్నరోజునే పోలి పాడ్యమి జరుపుకోవాలి కాబట్టి సోమవారం మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాలవద్ద చెరువులలో స్నానమాచరించి దీపాలు వదలడం జరిగిందని తెలిపారు. దీంతో అన్ని శైవ ఆలయాలలో ముఖ్యంగా ఉపమాక లోగల లక్ష్మణేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. ఈ పోలి పాడ్యమి రోజున 30 ఒత్తులతో దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. హరహరమహాదేవ శంభో శంకర అంటూ వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారికి అభిషేక, పూజాకార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. వేదపండితులకు పలువురు స్వయంపాక దానాలు సమర్పించారు.

## హోం మంత్రి అనితమ్మని కలిసిన 'అడ్డూరి'

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మను తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు అడ్డూరి లోవరాజు సోమవారం నక్కపల్లి వచ్చిన సందర్భంగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో కలిసి నక్కపల్లి పట్టణానికి సంబంధించిన పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ప్రత్యేకంగా నక్కపల్లి పట్టణానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాల విషయమై అందరితో సమావేశం అవుతానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అడ్డూరి లోవరాజుతో పాటు మిగతా పార్టీ సభ్యులు ప్రత్యేక కృషిని కనబర్చినందుకు వారిని అభినందించారు. హోం మంత్రి కలిసిన వారిలో టిడిపి నాయకులు మీసాల ఉమామహేశ్వరరావు(బాబులు), కొత్త శ్రీనివాసరావు (డీలర్), కొప్పిశెట్టి వీరబాబు, దేవవరపు లోవరాజు, నరేష్, అడ్డూరి చిన్న, పెద్దిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు.

## రాజయ్యపేట హైస్కూల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డివైఈవో

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలో రాజయ్యపేట ఉన్నత పాఠశాలను యలమంచిలి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు సోమవారం ఆకస్మికం చేశారు. ఆయన నేరుగా తరగతి గదుల్లోకి వెళ్ళి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకుని పరిశీలించారు. నోట్ పుస్తకాలలో దోషాలను ఎప్పటికప్పుడు సవరించాలన్నారు. పదవతరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతిభకలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఈనెల 11 నుండి నిర్వహింపబడుతున్న సమ్మేటివ్ పరీక్షలకు అన్ని తరగతుల విద్యార్థులకు గ్రేడింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో డొక్కా సీతమ్మ భోజన పథకం అమలు గురించి, ఈనెల 7న పెద్దఎత్తున జరగబోయే మెగా తల్లిదండ్రుల సమావేశం ను జయప్రదం చేసేలా ఉపాధ్యాయులు అందరితో కమిటీలు వేయాలన్నారు. పేరెంట్స్‌తో ఉపాధ్యాయులు అందరూ సమన్వయం చేసుకుని కార్యక్రమం నిర్వహించాలన్నారు. పాఠశాల నిర్వహణ చూసి ప్రధానోపాధ్యాయుడు నారాయణ రావును అభినందించారు. ఆయనతోపాటు ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజు ప్రధానోపాధ్యాయులు తోపాటు డివి సన్యాసిరావులు ఉన్నారు.

## మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్‌పై అవగాహన

చోడవరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం సైబర్ క్రైమ్, మత్తుపదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.పి.కిరణ్ కుమార్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు అధ్యక్షతన సైబర్ క్రైమ్ మత్తుపదార్థాలు నేరాలపై అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రతి విద్యార్థి సమాజంలో జరుగుతున్న ఆర్థిక నేరాలు మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని ఇలాంటి సదస్సులు నిర్వహి స్తామని అప్రమత్తంగా ఉండాలన్నారు. సిఐ అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులు త్వరగా మత్తుపదార్థాలకు, సైబర్ నేరాలకు బానిసలుగా మారిపోయి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నా న్నారు. సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో విద్యార్థులు ఎక్కువ మంది ఉంటున్నారని, మీకు ఎటువంటి సందేహాలు ఉన్నా పోలీసు వారిని సంప్రదించాలన్నారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహ నాలు నడపొద్దని వివిధ చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సిఐ అప్పలరాజుని ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సత్కరించారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీస్ ఆర్కే శిరీష, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డి మల్లిఖార్జున్, బి బిచ్చమ్మ, ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఐవి సత్యవతి, వి.అప్పలనాయుడు, ఎస్ఎం రఫుద్దీన్, హెచ్ సుధీర్, ఇంగ్లీష్ హెచ్ఓడి డాక్టర్ మల్లి బాబు, డా.రాధాకృష్ణ డా.కృష్ణారావు, డా. నారాయణమూర్తి, డా.జ్యోతి, సరస్వతి, రామలక్ష్మి, కోమల, జి.వెంకటేష్, పిడి మూర్తి పాల్గొన్నారు.

## దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు



మాకవరపాలెం, డిసెంబరు 2, ప్రభాతవార్త

మండల కేంద్రంలో మాకవరపాలెంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం స్థానిక భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులలోదాగివున్న నైపుణ్యాలను వెలికి తీసే క్రమంలోఇటువంటి పోటీలు దోహదపడతాయనిమండల విద్యాశాఖ అధికారి మూర్తి తెలిపారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు మ్యూజికల్ చైర్,డ్రాయింగ్, పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 3 మంగళవారం నాడు జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా బహుమతులు అందరికీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉషరాణి వరలక్ష్మి ఐ ఇ ఆర్పీ మంగ, లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 34 ఫిర్యాదులు



అనకాపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 34 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. వచ్చిన 34 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని అన్నారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్, మనీషా రెడ్డి, అదనపు ఎస్పీ ఎల్ మోహన్ రావు, ఎస్పై వెంకన్న పాల్గొన్నారు.

## ఉన్నతి పోస్టరు విడుదల

అనకాపల్లి, డిశంబరు 2, ప్రభాతవార్త



ఉన్నతి కార్యక్రమం పోస్టరును జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సోమవారం కలెక్టరు కార్యాలయంలో విడుదల చేసారు. ఉన్నతి పథకం ద్వారా 2018-2024 ఆర్థిక సంవత్సరముల లో ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పనిని పూర్తి చేసిన కుటుంబం నుండి 18-35 సంవత్సరాల వయస్సు గల అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతితో కూడిన శిక్షణ, 100 రోజుల కూలీ రేటు ప్రకారం స్కాలరుషిప్ చెల్లించబడునని జిల్లా కలెక్టరు తెలిపారు. 75% హాజరు వున్న అభ్యర్థులకు స్కాలరుషిప్‌తో పాటుగా శిక్షణ అనంతరం ప్రముఖ బహుళజాతి కంపెనీల యందు ఉద్యోగములు కల్పించబడునన్నారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి బి.జె.ఆర్.యు.ఎస్.ఎస్.స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.రమామణి, డుమా ప్రోజెక్టు అధికారి బి.పూర్ణమదేవి, స్కిల్ డవలప్మెంటు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. గోవిందరావు పాల్గొన్నారు.

## వాహనదారులకు స్పీడ్ బ్రేకర్ల అవసరం..

కశింకోట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



గ్రామీణ రహదారుల నుండి హైవేకు వచ్చేటప్పుడు వేగాన్ని తగ్గించేందుకు ప్రజలు సహకారంతో స్పీడ్ బేకర్లు ఏర్పాట్లు చేస్తున్నామని, అన్ని గ్రామాల ప్రజలు ముందుకు రావాలని స్థానిక సీఐ అల్లు స్వామి నాయుడు అన్నారు.సోమవారం మండలంలోని పరవాడపాలెం గ్రామం నుండి హైవే కు వచ్చేటపుడు యలమంచిలి నుండి అనకాపల్లి వైపు ప్రయాణం చేసే వాహనాలు చాలా వేగంగా రావడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సీఐ స్వామి నాయుడు, ఎస్ఐ మనోజ్‌లు గుర్తించి స్పీడ్ బేకర్లను వేయించారు.సహకరించిన పరవాడపాలెం గ్రామస్తులు బలిజ ముసిలినాయుడు, ఉగ్గిన రమణ మూర్తి, గొంతిన గంగాధర, పందిర ప్రసాద, మామిడి నాగేంద్ర, మైడివాడ నాగరాజు, గుండుమల్లి వెంకటేష్, రెడ్డి గణేష్, సరపురెడ్డి దాసులను సీఐ అభినందించారు. జాతీయ రహదారి అనుకుని ఉన్న అన్ని గ్రామాలకు గ్రామస్తులు సహకారంతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## మార్గశిర మాసోత్సవాలు ప్రారంభం..



ఎలమంచిలి, డిసెంబర్ 02, ప్రభాతవార్త

పట్టణంలోని ధర్మవరంలో వేంచేయున్న కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలతో ఘనంగా ప్రారంభించారు. సోమవారం తెల్లవారుజామున సుమారు 1008 మహిళల అమ్మవారికి మంచినీటి బిందులతో అభిషేకం నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొట్టారు సాంబశివరావు ఆధ్వర్యంలో మార్గశిర మాస పూజ ప్రారంభోత్సవ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొట్టారు గోవింద్ దంపతులచే పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించు కున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నేడు స్వయంభు దుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్సవం..

ఎలమంచిలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి అగ్రహారం గ్రామంలో వేప చెట్టుకు పాలుకారి స్వయంభుగా శ్రీ దుర్గమ్మ వెలసిన సందర్భంగా ప్రతి సంవత్సరం అమ్మవారి ఘటాలు ఊరేగింపు జాతర నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం మంగళవారం జాతర మహోత్సవం భారీ ఎత్తులో నిర్వహించేం దుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, అనంతరం సాయంత్రం ఐదు గంటలకు అమ్మవారి ఘటాలు ఊరేగింపు జరుగుతుందని కమిటీ వారు తెలియజేశారు.

## ఎలమంచిలిలో ఎయిడ్స్‌పై నిర్లక్ష్యం?

ఎలమంచిలి, డిసెంబర్2, ప్రభాతవార్త




హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం ముమ్మరంగా కార్యక్రమాలు చేపడుతుంటే ఎలమంచిలి మాత్రం వెనుకబడింది. జిల్లా అంతటా ఎయిడ్స్ వ్యాధి, నివారణపై అవగాహన సదస్సులు నిర్వహిస్తుంటే ఇక్కడ మాత్రం కానరావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెచ్ఐవి సోకిన వారి పట్ల ప్రభుత్వం అనేక రకాలుగా కార్యక్రమాలు విస్తృత పరుస్తున్నప్పటికీ ఎలమంచిలి మున్సిపాలిటీలో మాత్రం అవగాహన కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో లేదనే చెప్పాలి. ప్రపంచ హెచ్ఐవి దినోత్సవం పురస్కరించుకుని ప్రతి చోట హెచ్ఐవి పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తే ఎలమంచిలిలో మాత్రం ఆదివారం చేపట్టకపోవడం విశేషం. ఉన్నతాధికారులు నుంచి చీవాట్లు పడ్డాయేమో సోమవారం ధీమాగా కదిలి ర్యాలీ నిర్వహించారు. అలాగే ఎయిడ్స్ రోగుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. వీరి వైఖరి కారణంగా చాలామంది ఇతర చోట్ల ఉన్న ఆసుపత్రులకు వెడుతున్నట్లు తెలిసింది. ఎలమంచిలిలో ప్రభుత్వ ఆసుపత్రితో పాటు హెచ్ఐవి విభాగం ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు కానీ హెచ్ఐవి వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సోమవారం ఆసుపత్రి ఆవరణలోనే న్యాయవాదుల సమక్షంలో ఎయిడ్స్ పై బ్యానర్ తో నినాదాలు చేసి ఎట్టకేలకు కార్యక్రమాన్ని మమ అనిపించారు.

## ఆనకట్ట నిర్మాణానికి మంత్రి నిమ్మల హామీ

చోడవరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గ పరిధిలోగల బుచ్చయ్యపేట మండలం మంగళాపురం ఆనకట్ట నిర్మాణం కొరకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని సోమవారం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు విజయవాడలో కలసి వినతి పత్రం అందజేశారు. సుమారు 3000 ఎకరాలకు నీరు అందించే ఈ ఆనకట్ట కూలిపోవడం వలన సాగునీరు అందక రైతులు పడుతున్న కష్టాలను మంత్రికి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత ఉన్నత అధికారులకు ఈ విజ్ఞాపన పత్రాన్ని తదుపరి చర్యలకై ఉన్నత అధికారులకు పంపించారు. సమస్యపై స్పందించినందుకు మంత్రికి చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.




## అన్న సమారాధనను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ

అనకాపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



శారదానది ఒడ్డున వెలసిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయము నందు కార్తీక మాసం పోలి పాడ్యమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రారంభించారు. స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు ఇచ్చి శాలువాతో అర్చక స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ భగవాన్, దాడి రామప్పరావు, కాండ్రేగుల రాము, భీశెట్టి సత్యవతి, కర్రి జగ్గ అప్పారావు, భీశెట్టి జగన్, నారాయణరావు, జెట్టి సూరిబాబు, పలకా కాసులు, మోహన్, ప్రధాన అర్చకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

## అన్నసమారాధనకు పోటెత్తిన భక్తులు

అనకాపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



తోటాడ గ్రామంలో శ్రీ భద్రావతి సమేత భావనారుషి కాశీ విశ్వేశ్వర దేవస్థానంలో సోమవారం ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనకు భక్తులు పోటెత్తారు. పోలి పాడ్యమి సందర్భంగా ఉదయం స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. పద్మశాలీ సేవా సంఘం నిర్వహణలో సుమారు 3 వేల మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ ధర్మకర్తలు దొడ్డి సూర్య నారాయణ, త్రినాథ్, సన్యాసిరావు, తాతబాబు, సత్యనారాయణలు తొలి పూజలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. సర్పంచ్ దొడ్డి మంగవేణి, మాజీ సర్పంచ్ పొలమరశెట్టి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ దాడి శ్రీనివాస్, గ్రామ పెద్దలు బుద్ధ రామారావు, బుజింగరావు, సూరి అప్పారావు, దాడి శ్రీనివాస్, దొడ్డి రమేష్, ఆడారి ప్రసాద్, కాశెట్టి వెంకటరావు, నమశ్శివాయ, గెడ్డం బాబూరావు, వానపల్లి అప్పలరాజు, కాకి అప్పారావు, భారతరావు, మోటూరు బాబు, సిరిశెట్టి రాము, గెడ్డం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు ఎండియు వాహనాలు వినియోగం

అనకాపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త




ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని, పంచదారను, కార్డుదారులు నుండి కొనుగోలు చేసి ఎండీయూ ఆపరేటర్లు అధికారికంగా దారిమళ్లించి స్మగ్లింగ్ చేసిన సరుకులను అమ్ముకోవడానికి ఎం డి యు వాహనాలను అధికారికంగా వాడుకోవడం దుర్మార్గమని సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వై.ఎన్ .భద్రం మండిపడ్డారు. రెండు మూడు డిపోల సరుకును ఒకే ఎండియు ఆపరేటర్ కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారని అన్నారు. ఇవన్నీ సివిల్ సప్లై అధికారులు తెలిసినా వారి తనిఖీలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైనందువలనే రేషన్ సరుకులు బ్లాక్ మార్కెట్కు తరలిపోతున్నాయని ఆరోపించారు. ఎం డి యు ఆపరేటర్ ఏ డిపో సరుకు తన వాహనంలో అమ్ముతున్నారు బోర్డును వేలాడదీసి డిస్ప్లే చేయవలసి ఉంది. తను తీసుకున్న సరుకు ఎంత, అమ్మిన సరుకు ఎంత, మిగిలిన సరుకు ఎంత అనే వివరాలు తెలియచేయాలి, కానీ ఎక్కడ ఆ వివరాలు తెలియ పరచిన దాఖలాలు లేవన్నారు. ఏరోజు కా రోజు అమ్మిన సరుకు పోగా మిగిలిన సరుకుతో పాటు ఆరోజు అమ్మి అమ్మకం డిపో డీలర్లకు అందజేయవలసి ఉంది. అలా ఎక్కడా జరగడం లేదని అన్నారు. ఇటు ప్రజలకు అందించవలసిన బియ్యం, కందిపప్పు, పంచదార, ఇచ్చినట్లుగా వేలిముద్రలు తీసుకొని సరుకులు ఇవ్వకుండా వారి వాహనంలోనే బాహాటంగా బ్లాక్ మార్కెట్లకు తరలిస్తున్నారని, అధికారులు కనీసం తనిఖీలు కూడా నిర్వహించడం లేదన్నారు. రేషన్ డిపోలు తనిఖీ చేసే అధికారులు ఎండియు ఆపరేటర్లు నిర్వహించే వాహనాల్ని తనిఖీ చేయకపోవడం వెనక ఉన్న రహస్యం ఏమిటో తెలియడం లేదన్నారు. అంతే కాకుండా వాహనదారుడు తన వాహన కెపాసిటీకి మించి సరుకును అనగా 100 నుండి 200 బస్తాలు తీసుకున్నట్టు నమోదు చేసి, తన వాహన కెపాసిటీ ప్రకారం రేషన్ సరుకులు సుమారుగా (40 నుండి 50 బస్తాలు మాత్రమే) పంపిణీకి తెస్తున్నారు. మరి మిగతా సరుకు ఏమైనట్లు? అక్కడనుండే సరుకు దారి మల్లుతుందా? సివిల్ సప్లైస్ అధికారులు ఎండియు వాహనాలపై నిరంతరం నిఘా పెట్టి, ఆకస్మిక తనిఖీలు చేసి అక్రమాలకు పాలు పడుతున్న ఆపరేటర్లపై క్రిమినల్ కేసులు పెట్టి, వాహనాలు సీజ్ చేయాలని భద్రం డిమాండ్ చేశారు.

## కొంగసింగిలో తాగునీటి బోరు ప్రారంభం

గొలుగొండ డిసెంబర్ 2, ప్రభాతవార్త



కొంగసింగి గ్రామం ఎస్సీ కాలనీలో చేతి బోరును ఎంపీపీ గజ్జలపు మణికుమారి ప్రారం భించారు. కాలనీలో కాగినీటి ఇబ్బందులు తొలగించేందుకు ఎంపీటీసీ నిధుల నుండి మంజూరు చేసిన ముద్దుల నుండి బోరు బావి నిర్మించడం జరిగిందన్నారు. ఈ బోరుకు ప్రారంభించి కాలనీ కాలనీలో నివసిస్తున్న ఎస్సీలకు తాగునీటి కష్టాలు గట్టెక్కుతాయని ఆమె అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ,వైసీపీ నాయకులు కసవరాజు సత్యనారాయణ, ఎక్స్ ఎంపీటీసీ సత్యవతి శ్రీను సాయి, మంగరాజు ఎస్సీ కాలనీ మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట..

పాయకరావుపేట, డిసెంబర్ 2,ప్రభాతవార్త



ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. నియోజకవర్గ ముఖ ద్వారం పాయకరావుపేట పట్టణంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.95 లక్షలతో నిర్మించ తలపెట్టిన మంచినీటి ట్యాంక్ కు సోమవారం ఆమె శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ సీఎం చంద్రబాబు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామాల్లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని దుయ్యబట్టారు. వచ్చే వేసవి ఎద్దడిలో పేట పట్టణంలో త్రాగునీటి సమస్య అనేది లేకుండా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. ఇక్కడ నిర్మించ తలపెట్టిన 250 కిలోలీటర్ల సామర్థ్యం గల రక్షిత మంచినీటి ట్యాంకు ద్వారా 15 వందల మేర కుటుం బాలకు ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ సభ్యులు,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, పేట పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను, టిడిపి నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు శ్రీనివాసరావు, ఎంపీటీసీ రమాకుమారి, వార్డు సభ్యులు పెద్దిరెడ్డి పద్మ, ప్రజా ప్రతినిధులు సహ ఆర్డబ్ల్యూఎస్ డీఈ వై.ఆనంద్, ఎంపీడీవో ఏ.జయప్రకాశ రావు, మండల పరిషత్ పరిపాలన అధికారి రవికుమార్, ఈవో పి ఆర్డి సిహెచ్ చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చే వినతులు పరిశీలించి పరిష్కరిస్తాం..



పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో గల మాజీ మంత్రి కిడారి క్యాంప్ కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలపై వినతి పత్రాలను జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు స్వీకరించారు. చైర్మన్ కు అందిన వినాథుల్లో ముఖ్యంగా హుకుంపేట మండలం బాకూరు నుండి ఉప్పారోడ్డు అలాగే బొర్రా మామిడి కల్వర్టు సపోర్టింగ్ వాల్. ఓల్డా పంచాయితీ పోసలగారువు కొత్త బోర్వెల్ ఏర్పాటు చేయుట కొరకు అలానే అల్లూరి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ నందు ఉపాధి అవకాశాలు గిరిజనులచే భర్తీ చేయాలని అలానే జీవో నెంబర్ 3 గిరిజన ప్రాంతంలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలు సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు జిసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కుఅందజేశారు.ఈసందర్భంగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు న్యాయం జరిగే విధంగా గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. దశలవారీగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, నారంజి ప్రసాద్, లైకోన్, రాంబాబు,త్రినాద్, సూర్యకాంతం, మహేశ్వరీ, పాడి బాలన్న, కామేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాడేరు అయ్యప్ప స్వామి ఆలయం 30వ వార్షికోత్సవం

పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో కొలువుదీరి ఉన్న శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప స్వామి ఆలయం 30వ వార్షికోత్సవం వేడుకలు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆలయం 30వ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వాములకు,శివ మాలధారణ స్వాములకు పాడేరు ఆర్టీసీ కంప్లెక్స్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం ప్రాంగణంలో భారీ అన్న సమరాధన కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి వందలాది మంది అయ్యప్ప స్వాములు హాజరై స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు, ఆలయ గౌరవ అధ్యక్షులు వర్తన పిన్నయ్య దొర, సెక్రటరీ ఇమ్మడిశెట్టి అనిల్, రొబ్బి రాము, వర్మ సత్తిబాబు, కోశాధికారి ఆదిత్య, కిరాణా రాము, ప్రచార కార్యదర్శులు ఈశ్వరరావు కొల్లి, ప్రశాంత్ కొణతాల, భూరెడ్డి కొండ బాబు, సయ్యపురెడ్డి రాము, పలాసి రాము, గురు స్వాములు ఏడుకొండలస్వామి, వెయ్యాకుల సత్య నారాయణ, ఈశ్వర్ రావు గ్రామ పెద్దలందరూ,వర్తక సంఘం పెద్దలు పాల్గొని జయప్రదం చేసారు.

## తెదేపాతోనే పేద, బడుగు వర్గాలకు మేలు

డుంబ్రిగుడరూరల్, డిశంబర్ 2, ప్రభాతవార్త



తెదేపాతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి దోహదపడుతుందని తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని కిడారి సామాజిక భవనంలో ఆ పార్టీ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. గిరిజన గ్రామాల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేరుస్తూ ప్రజల మదిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిలిస్తున్నారన్నారు. నూతన రేషన్ కార్డుల మంజూరుకు చర్యలు తీసుకుందన్నారు. గూడు లేని పేద గిరిజనులకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. ప్రజా సంక్షేమానికి ఊతమిస్తున్న తెదేపాలో ప్రెకొక్కరూ సభ్యత్వాన్ని పొందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. దీనికి ముందుగా పోతంగి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు గీత, మాజీ ఎంపీపీ దన్నెరావు, టీఎస్టీయూసీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు భాస్కరరావు, లక్ష్మి, బూత్, యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 2, ప్రభాతవార్త



గిరిజన గ్రామాల్లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి రాంబాబు సూచించారు. డుంబ్రిగుడ పీహెచ్సీలో హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలతో మాసాంతర సమావేశాన్ని నిర్వహించారు. వ్యాధుల నియంత్రణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని వ్యాధుల నియంత్రణకు తోడ్పాటునివ్వాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించకుండా వైద్యం అందేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీఈ హెచ్వై శౌరి, సిబ్బంది పాల్గొన్నారు.

## వరిపొలం వర్షనీటిమయం.. రైతు కన్నీళ్లుమయం..!



కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త

ఫంగల్ తుఫాను రైతులకు కన్నీటిని మిగిల్చింది. రేపో, మాపో చేతికి అందుతుందనుకున్న వరి, కళ్ళముందే తుఫాను వర్షం నీటిమయమైంది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. సోమవారం తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి పరిశీలించారు. మండలంలోని డౌనూరు, చిట్టెంపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్నటువంటి పంటపొలాలను ఏవో ఉమాదేవి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల వరి పొలాలు నీట మునిగాయని అన్నారు. దీనిలో భాగంగా రైతులకు వరి పంట పనలను ముందుగా కట్టలుగా కట్టి నిలబెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా తడిసినటువంటి ధాన్యంను మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. తద్వారా మొలక శాతాన్ని నివారించవచ్చునన్నారు. అదేవిధంగా పొలంలో ఉన్నటువంటి నీటిని తొలగించాలని కూడా తెలిపారు. త్వరలో ధాన్యం కొనగోలు కేంద్రం కూడా అందుబాటులోకి వస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజేష్ పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేస్తా..

దేవీపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



పోలవరం నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేస్తానని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ పోలవరం నిర్వాసితులు సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తానని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిర్వాసితులకు హామీ ఇచ్చారు ఈరోజు 11 గంటలకు పాలకొల్లు ఆయన నివాసం వద్ద దేవిపట్నం గ్రామానికి చెందిన కొంతమంది నిర్వాసితులు 44 గ్రామాలకు సంబంధించిన దేవీపట్నం పూడి పిల్లి ఇల్లులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఆయనకు అందజేశారు ముఖ్యంగా గోకవరం గంగాలమ్మ తల్లి ఆలయ సమీపంలో ఉన్న దేవీపట్నం పూడిపల్లి కాలనీ నిర్మాణం పూర్తి చేయాలని కోర్టులో ఉన్న తొమ్మిది ఎకరాల సమస్యను పరిష్కారం చేయాలని కోరారు సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారం చేయడంతో పాటు మీ కాలనీలను త్వరలో సందర్శిస్తాను అన్నారు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిష్టికి తీసుకు వెళ్తామని మీ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధ అన్నపూర్ణ సిద్ధ రామకృష్ణ లంక హరిచంద్రుడు గేదెల చిన్న సుబ్బారావు దొడ్డ సింహాద్రి సిద్ధ వెంకట నారాయణ స్వామి తిరుమల శెట్టి శ్రీనివాస్ కుంచనపల్లి రోజా రంగుల రామచంద్రరావు లింగంపల్లి సాయి అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిసిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కలిశారు. రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జీసీసీ సమస్యలను వివరించారు. కలెక్టర్ జీసీసీ సమస్యలను పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటానని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ పద్మపురం ఎంపీటీసీ కిల్లో సాయిరాం, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, టీడీపీ నాయకులు చట్టు అప్పలరాజు, రమేష్, కామేష్ బుక్క జగదీశ్, రవి, తిరుపతి రావు, మురళి, సాగర్, బుక్క రాజేంద్ర జన్ని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎం.రమేష్ బాబు ఎంపిక



రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా అరకు వ్యాలీలో ఒకటో తేదీన జరిగిన యుటిఎఫ్ జిల్లా మహాసభలో రాజవొమ్మంగి మండలం నుండి జిల్లా కార్యదర్శిగా మిరియాల రమేష్ బాబు (యం.పి.పి పాఠశాల, చిన్నయ్యపాలెం) నుండి ఎంపిక కావడం జరిగిందని మండల యు.టి.ఎఫ్ అధ్యక్షులు పి.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కానెం శ్రీనులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన సమావేశంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి.వి సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తుల్లో కామ్రేడ్ రమేష్ ఎప్పుడు ముందుంటారన్నారు. మండల ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్)లో సభ్యుడిగా చేరినప్పటి నుండి రమేష్ బాబు సంఘం తనకు అప్పగించిన ప్రతి పని పరిపూర్ణంగా నిర్వర్తిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అదేవిధంగా విద్యారంగ అభివృద్ధికి నిరంతరం రాజీలేకుండా అలుపెరగని పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి యుటిఎఫ్ కార్యకర్త కూడా ఇలాంటి యువ నాయకులను ఆదర్శంగా తీసుకుని సంఘ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఏదేమైనా జిల్లా కార్యదర్శిగా మన మండలం నుండి ఎంపికైనందుకు రమేష్ బాబుకు అభినందనలను తెలిపారు. యు.టి.ఎఫ్ గౌరవ అధ్యక్షులు కె రాంబాబు, అధ్యక్షులు పి.విసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, ఉపాధ్యక్షులు జి. శ్రీను, మహిళ ఉపాధ్యక్షులు లోవరాజు, మహిళా కార్యదర్శి టి.వి.ఎల్ ప్రసన్న, కోశాధికారి ఆపూరి సతీష్, జిల్లా కౌన్సిలర్లు రమణ, పైడిమల్లి, బొజ్జియ్య, ఉదయ్, వెంకటలక్ష్మి, రాధ పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారికు పాత్రికేయుల వినతి

పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కార్యాలయంలో ఆదివాసి విలేకరుల పరిరక్షణ సేవా సంఘం అధ్యక్షులు తాంగుల మహేష్, కార్యదర్శి కొర్ర, కృష్ణ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. కిడారిని దుస్సాలువతో సన్మానించారు. పాత్రికేయులకు నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం పలు సమస్యలపై కొద్దిసేపు చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఆయన పాత్రికేయుల ఇళ్ల స్థలాలు పిల్లల ఫీజు రాయితీ, అక్రిడేషన్ బస్సు పాస్ తదితర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారంకు నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.హర్ష, లక్ష్మీష్, రాము, కోటి, సునీల్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులు కరువై.. బోధన'మరుగై'....!

కొయ్యూరు, డిసెంబరు2, ప్రభాతవార్త



గురువులు కరువై, బోధన కను మరుగై సుమారు రెండు వారాలుగా మండలంలోని గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. తమను సీఆర్టీలుగా మార్చాలంటూ, పనికి సరిపడా వేతనం ఇవ్వాలంటూ కోర్కెలతో గత నెల 15వ తేదీ నుండి గురుకులాలలోని అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు గాంధేయమార్గంలో సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. దీనితో మండలంలోని కాకరపాడు గురుకుల కళాశాల, కొయ్యూరు గురుకుల పాఠశాలలకు చెందిన అధ్యాపకులు ఉపాధ్యాయులు కూడా సమ్మెలోకి దిగి, గత కొన్ని రోజులుగా పాడేరులో దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనితో రెండు వారాలుగా కాకరపాడు కళాశాల, కొయ్యూరు గురుకుల పాఠశాల లలో అవుట్సోర్సింగ్ గురువు లేక బోధన దాదాపు నిలిచిపోయింది. గురువులు ఎప్పుడు వస్తారా? తమకు మరల పాఠ్యాంశాలు ఎప్పుడు బోధిస్తారా? అని విద్యార్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గురువులు లేక బోధన నిలిచిపోవడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఉన్నతాధికారులు సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, కొయ్యూరు గురుకుల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మొట్టడం వీరయ్యదొర కోరారు. మరి ఔట్సోర్సింగ్ గురువుల సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయో? విద్యార్థులకు బోధన ఎప్పుడు పునప్రారంభమవుతుందో? వేచి చూడాల్సిందే.

## నెల్లిపాకలో ఎయిడ్స్ డే అవగాహనా ర్యాలీ

ఎటపాక, డిసెంబర్ 2, ప్రభాతవార్త




నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ విష్ణు ప్రియ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే సందర్భంగా ప్రాథమిక కేంద్రం నుంచి సెంటర్ వరకు అవగాహనా ర్యాలీ చేస్తూ ఎయిడ్స్ అవగాహన నినాదాలు ఇస్తూ ప్రధాన రహదారితో పాటు ప్రధాన వీధుల నుంచి ప్రధాన రహదారి కూడలి వద్ద కు చేరుకొని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యత అని అన్నారు.ఎయిడ్స్ వ్యాధి సోకకుండా నివారణ చర్యలు పాటిస్తే ఎయిడ్స్ ని నిర్ములించడం సాధ్యం అవుతుంది అని అన్నారు. వ్యాధి గ్రస్తులతో సాధారణంగానే ఉండవొచ్చని, అరక్షిత రక్త మార్పిడి వల్ల ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వాడిన సిరంజిలు తిరిగి వాడడం వల్ల వారితో అరక్షిత సంభోగం వల్ల మాత్రమే ఎయిడ్స్ వ్యాధి సోకుతుందని అలాగే గాలి ద్వార నీటి ద్వారా వ్యాధి సంక్రమించదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్‌లు, ఏయన్‌యంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19న అడాకులలో 'గిరిజనేతర' భూములపై విచారణ

కొయ్యూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని ఆడాకులలో ఈ నెల19న గ్రామానికి చెందిన 36 మంది గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న భూములపై విచారణ నిర్వహించి, అభ్యంతరాలను స్వీకరించను న్నట్టు కొయ్యూరు తహసిల్దార్ ఎస్ఎల్వి ప్రసాద్ సోమవారం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూములకు వెబ్ లైన్‌లో నమోదు చేసి, ఈ- పాస్ బుక్స్ మంజూరు చేయాలని కోరుతూ గిరిజనేతర రైతులంతా గతంలోఉన్నతాధికారులను అభ్యర్థించిన విషయం తెలిసిందే. ఈ మేరకు రైతులు సాగు చేసుకుంటున్న రైతులు జాబితాలను గ్రామ సభలో చదివి వినిపించుటకు, అభ్యంతరాలను స్వీకరించుటకు గ్రామసభ నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ ప్రసాద్ ఈ ప్రకటనలో వివరించారు. ఈ విచారణ కు సదరు గిరిజనేతర రైతులంతా తమకున్న హక్కుపత్రాలతో విధిగా స్థానిక సచివాలయం వద్ద నిర్వహించనున్న సభకు హాజరు కావాలని తహసీల్దార్ ఈ ప్రకటనలో కోరారు. సాగు లో ఉన్న 36 మంది రైతులకు వెబ్ లైన్ లో నమోదు చేయుటకుగల అభ్యంతరాలు ఎవరికైనా ఉన్నట్టయితే ఈ పబ్లిక్ విచారణ వేదికలో తెలు పుతూ, అలాగే వారికి సదరు భూములపైగల హక్కుపత్రాలను గ్రామసభలో విన్నవించుకోవాల్సిందిగా తహసీల్దార్ ఈ ప్రకటన ద్వారా తెలిపారు.

## ఘనంగా మహా దీపోత్సవ కార్యక్రమం

పాడేరు,డిసెంబర్2,ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో రాత్రి 108 మట్టి శివలింగాలతో మహా దీపోత్సవ కార్యక్ర మాన్ని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహా చలం నాయుడు ఆద్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతులతో శివలింగం, శ్రీకృష్ణుడు అలం కరణ అందర్నీ ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న భక్తులు సాయి జ్యోతి ఫ్యాన్సీ, పాడేరు శ్రీ మైచర్ల సన్యాసిరావు, సుమ కుమారి దంపతులు, వారి కుమారులు కోడళ్ళు మనవరాలు. దిలీప్ కుమార్, ఉదయశ్రీ, సాయి ప్రదీప్ కుమార్, తేజశ్రీ, శ్రీనివాస్ నాగమోద జ్యోతి, మోక్షన్ సాయి, భక్తులు పురజనుల సహకారంతో దేదీప్యమానంగా మహా దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఆధ్యాత్మిక సేవా సంఘం సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడల్లో చింతపల్లి డిగ్రీ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

చింతపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



చింతపల్లి డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆంధ్ర యూనివర్సిటీలో గత నెల 23, 24 తేదీలలో ఇంటర్ కాలేజియేట్ అథ్లెటిక్ మీట్‌లో చింతపల్లి డిగ్రీ కళాశాల బిఎస్సి జువాలజీ గ్రూప్ మొదటి సంవత్సర విద్యార్థి తగ్గి ఓంకారం మొదటి బిఏ ఎకనామిక్స్ గ్రూపులో విద్యను అభ్యసిస్తున్న పాంగి రమేష్‌లు పాల్గొన్నారు. ఆ పోటీలలో పాల్గొన్న తగ్గి ఓంకార్ ట్రిపుల్ జంప్ లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం పాంగి రమేష్ జావలిన్ త్రో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఆటలు పోటీలలో గెలిపించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి, ఫిజికల్ డైరెక్టర్ శివరాం కుమార్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.




## తడిసిన వరి పనలతో గిరిజన రైతు ఆందోళన

రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త



తుపాను ప్రభావంతో జడ్డంగి గ్రామానికి చెందిన మోడిద వేంకటేశ్వర్లు అనే గిరిజన రైతుకు చెందిన వరి కోసిన పనలపై నానిపోయి తడిసి ముద్దయి పోవడంతో రైతు ఆందోళన చెందుతున్నారు. తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చెయ్యాలని తడిసిన ధాన్యం కూడా సాధారణ ధాన్యం ఖరీదుతో కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నాయకులు తెడ్ల రాంబాబు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గిరిజన గ్రామాలలో గిరిజన రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాంబాబు అన్నారు.

## 1600లీ.నాటు సారా పులుపు ధ్వంసం..

చింతపల్లి డిసెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలో నాటు సారా తయారీకి ఉపయోగించే 1600లీ. పులుపును ధ్వంసం చేసినట్లు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కూర్మా రావు తెలిపారు. సోమవారం విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అనకాపల్లి ఎన్ ఫోర్స్ మెంట్ సీ.ఐ టీ.వీ. నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని పెదబరడ పంచాయతీ పెద గొంది, రబ్బరు గొంది గ్రామాల్లో దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో 1600 లీటర్ల పులుపును ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో నర్సీపట్నం స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 28 లక్షల విలువ చేసే 570 కేజీల గంజాయి పట్టివేత..

ముంచంగిపుట్టు, డిసెంబర్ 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఆంధ్ర మీదుగా ఒడిస్సా కు అక్ర మంగా తరలిస్తున్న 28 లక్షల విలువచేసే 570 కేజీల గంజాయిని ముంచంగిపుట్టు పోలీసులు పట్టుకున్నారు. అందుకు సంబంధించిన వివ రాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలో గల జోలా పుట్టు పంచాయితీ పోలిపుట్టు జంక్షన్ వద్ద సోమవారం ఉదయం బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 570 కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగిందని ముంచంగిపుట్టు స్టేషన్ ఎస్ఐ జె.రామకృష్ణ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసు సిబ్బందితో పోలిపుట్టు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఒడిశా వైపు నుండి బొలెరో వాహనంలో వస్తున్న వ్యక్తులు పోలీసులను చూసి వాహనాన్ని వదిలి పరారయ్యేందుకు ప్రయత్నిం చారని, అయితే తమ సిబ్బందితోపాటు శాఖ వ్యవహరించి వారిని వెంబడించగా ఒకరిని పట్టుకోవడం జరిగిందని మరో వ్యక్తి పరారయ్యాడని ఆయన తెలిపారు. అనంతరం బొలెరో వాహనం తనిఖీ చేయగా వాహనంలో బస్తాల్లో గంజాయి నింపి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. పంచాయతీ విఆర్ఓ విజయలక్ష్మి సమక్షంలో గంజాయిని తూకం వేయగా 570 కేజీల గంజాయిని గుర్తించమని దీని విలువ సుమారు 28 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. పట్టుబడ్డ గంజాయి నిందితుడు ఒడిశా రాష్ట్రం, కొరాపుట్ జిల్లా, నంద పూర్ బ్లాక్, బల్లెల గ్రామ పంచాయతీ కేంద్రానికి చెందిన కొర్రా. జగ్గు పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని అతన్ని కూడా త్వరలో పట్టుకుంటామని అక్రమ రవాణాకు ఉపయోగించిన బొలెరో వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన గంజాయి కలిగి ఉన్న పండించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సైతం నిలుపుదల చేయడం జరుగుతుందని, అంతేకాకుండా వారి ఆస్తులను సైతం సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన హెచ్చరించారు. ఎక్కువ కేసులు నమోదైన గంజాయి స్మగ్లర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని గంజాయి స్మగ్లర్లకు ఎస్సై జె.రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. లక్ష్మణరావు, స్థానిక పోలీసులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..



ముంచంగి పుట్టు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

రాత్రి 11 తరువాత ఎవరు రోడ్లపై తిరగరాదని అలాకాకుండా అర్ధరాత్రి సమయంలో అనవసరంగా పని లేకకుండా రోడ్లపై తిరిగితే అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముంచంగిపుట్టు ఎస్సై జె.రామకృష్ణ ఆకతాయిలను హెచ్చరించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలంలో గడ చిన కొద్దిరోజులుగా మండల కేంద్రంలో దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించా మని రాత్రి సమయాల్లో గట్టి నిఘాతోపాటు పోలీస్ పెట్రోలింగును ముమ్మరం చేశామన్నారు. ఇందులో భాగంగా రాత్రి పది గంటల నుం డి ఉదయం 5గంటల వరకు నాలుగు రోడ్ల కూడలితోపాటు పురవీధు ల్లో పోలీసులు ప్రత్యేక గస్తీని నిర్వహిస్తున్నామని, ఆ సమయంలో ఎవరైనా అసం సందర్భంగా రోడ్లపై అనుమానస్పదంగా కనిపించిన ఎడల అటువంటి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి దొంగతనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి బయట అదే విధంగా దుకాణ సముదాయాల వద్ద రాత్రి సమయాల్లో లైట్లు వేసి ఉంచాలని, దుకాణ యజమానులు సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసుకోవాలని, ఏ ఒక్కరూ అజాగ్రత్త వహించవద్దని ప్రధానంగా మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద దుకాణ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొన్ని దుకాణాల వద్ద లైట్లు వెలగడం లేదని దుకాణాల్లో సీసీ కెమెరాలు సైతం ఉండడం లేదని దీనిని ఆసరాగా చేసుకుని దొంగలు ఆయా దుకాణాల్లో చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఈ విషయాన్ని దుకాణ యజమానులు గ్రహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అర్ధరాత్రి సమయంలో ఎవరైనా రోడ్లపైకి రావాల్సి వస్తే సంబంధిత ఆధారాలతో రావాలని, అనవసరంగా తిరిగి సమస్యలు కొని తెచ్చుకోవద్దని ఆయన సూచించారు. రాత్రి సమయాల్లో ఎవరైనా అనుమానస్పద స్థితిలో కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తే దొంగతనాలను అరికట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతిరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ నారాయణను కలిసిన జోన్ చైర్మన్‌లు

అరకులోయ, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ నారాయణను సోమవారం ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్ను దొరతో పాటు పలువురు జోన్ చైర్మన్‌లు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దొన్ను దొర ఫోన్లో విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్గా నియామకం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నెల్లూరు జోన్ చైర్మన్ సురేష్ రెడ్డి, కడప జోన్ చైర్మన్ పి.నాగరాజులుతో కలిసి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ నారాయణను కలిసినట్లు తెలిపారు.

## పి.ఎల్.జి.ఏ వారోత్సవం.. పోలీస్ అప్రమత్తం

కొయ్యూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త



సిపిఐ మావోయిస్టు పీపుల్స్ పార్టీ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఏ) వారోత్సవాల నేపథ్యంలో ముమ్మ రంగా వాహన తనిఖీలు చేపట్టారు. సోమవారం మండలంలోని కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్ పరిధిలో బూదరాళ్ల ఘాట్ రోడ్‌లో మంప ఎస్సై శంకర్ రావు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానితులను ఆరా తీసి విడిచి పెడుతున్నారు. ఈ తనిఖీల్లో ఏపీఎస్పీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఎలమంచిలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



జాతీయ రహదారి షేక్కిల్ పాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ పోలీసులు తెలియజేశారు. పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం అనకాపల్లి నుండి తుని వైపు రోడ్డు మార్గమున తెల్లవారు జామున రెండు గంటల సమయంలో రోడ్డు పక్కన నడిచి వెళుతున్న సుమారు 50 సంవత్సరాలు వయసుగల గుర్తు తెలియని వ్యక్తిని స్కూటీ నడుపుతున్న వ్యక్తి వెనుక నుండి గుద్దడం వలన ఇద్దరికీ గాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి చనిపోయారని తెలియజేశారు. కొక్కిరాపల్లి వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం అనేది చనిపోయిన వ్యక్తి యొక్క వివరాలు సేకరిస్తున్నామని తెలియజేశారు.

## పేట నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా..

పాయకరావుపేట, డిసెంబర్ 2,ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని కృషిరాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ముఖ ద్వారం పేట పట్టణంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.95 లక్షలతో నిర్మించ తలపెట్టిన మంచినీటి ట్యాంకుకు సోమవారం ఆమె శంకుస్థాపన చేసిన తర్వాత స్థానిక విలేకరులతో మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పనులకు శంకుస్థాపనలు చేస్తున్న విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. పాయక రావుపేట పట్టణంలో డ్రైనేజీ సమస్య ఉందని అంటూ ఆమె ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం కోటి రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు తెలియజేశారు. దీనికి సంబంధించి త్వరలోనే డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని సత్యవరంలో కూడా 60 కిలో లీటర్ల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంకును నిర్మించినట్లు హోం మంత్రి అనిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ సభ్యులు,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు, నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి,సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, పేట పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను,టిడిపి నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 5 నుంచి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి మహోత్సవాలు

నర్సీపట్నం, డిసెంబర్ 2,ప్రభాతవార్త



నర్సీపట్నం శారదానగర్ బైపాస్ రోడ్ నందు గల శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నందు ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. 5వ తేదీ గురువారం ఉదయం 7 గంటలకు వినాయకుడుడి పూజతో ఈ మహోత్సవాలు ప్రారంభమౌతాయన్నారు. అనంతరం స్వామి వారికి 60 లీటర్ల పాలతో క్షీరాభిషేకం నిర్వహించడం జరుగుతుం దని చెప్పారు. అదే రోజు రాహు కేతు కాలసర్ప దోషాలకు, వివాహ ప్రాప్తి, సంతాన ప్రాప్తి కొరకు రాహు కేతు పూజలు జరిపించడం జరుగుతుందన్నారు. అలాగే ఉదయం 11 గంటలకు సుబ్రహ్మణ్య స్వామి వారి హోమం నిర్వహించబడు నన్నారు. 6వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ ముబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. 7న శనివారం తెల్లవారు జామున నాలుగు గంటల నుండి సుబ్రమణ్య స్వామి షష్టి సందర్భంగా తమ తమ గోత్రనామాలతో అభిషేకంలు, అర్చనలు జరుగు తాయన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న ప్రసాద వితరణ జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు ధన, వస్తు రూపేన సహాయ సహకారాలు అందించి సుబ్రహ్మ ణ్యస్వామి కృపాకటాక్షాలు, అనుగ్రహాలు పొందగలరని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. మరెన్ని వివరాలకు 9490036207, 9030351845 సంప్రదించాలని చెప్పారు.

## జనావాసాల మధ్య ఇటుక బట్టీలతో ఇబ్బందులు

నర్సీపట్నం,డిసెంబర్ 2,ప్రభాతవార్త



జనవాసాల మధ్య ఇటుక బట్టీలతో ఇబ్బందులు పడుతున్నామని నర్సీపట్నం మండలం గబ్బాడ పంచాయతీ ఇసుక స్టాక్ పాయింట్ ఎదురుగా నివాసం ఉంటున్న మహిళల సోమవారం నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లా డుతూ మేము గత మూడు సంవత్సరాలుగా సుమారు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నా మని, అయితే మా ఇళ్లకు అనుకోని చుట్టూ ప్రక్కల ఇటుక బట్టీలు ఉన్నాయన్నారు. ఈ ఇటుక బట్టీల నుండి వస్తున్న పొగ, దుమ్ము, ధూళి, వేడితో పిల్లలకు, వృద్ధులకు, కళ్ళ మంటలు, శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇళ్లపై దుమ్ము, దూళి వచ్చి ఇల్లు పాడైపోతున్నాయని చెప్పారు. ఈ సమస్యలపై సదరు. ఇటుక బట్టి యజమానులకు ఎంత చెప్పినా వారు తమ లాభాపేక్ష చూసుకుంటున్నారు తప్ప మా బాధలు పట్టించుకోకుండా ఎటువంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా యధావిధిగా తమ బట్టీలు నిర్వహిస్తున్నారన్నారు. పైగా అడిగినందుకు తిరిగి మాపై గొడవకు వస్తున్నా రన్నారు. దీని వల్ల మేము అనేక ఇబ్బందులకు గురవుతున్నాము. కావున స్పందించి మా ఇండ్ల చుట్టూ ప్రక్కల ఉన్న ఇటుక బట్టీలను తొలగించే విధంగా చర్యలు చేపట్టి మా ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.

## విద్యుత్ ఛార్జీల పెంచడం సమంజనం కాదు..

నర్సీపట్నం,డిసెంబర్ 2,ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచడం సమంజసం కాదని, వెంటనే ఉపసంహరించుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపుడు ఇఆర్సి ఒకే చెప్పిందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి రూ.9,412 కోట్ల ఇంధన సర్దుబాటు: ఛార్జీలను వసూలు చేయాలని ఆదేశించిందన్నారు. ఇది అత్యంత దుర్మార్గపు అలోచన అని దుయ్య బట్టారు. యూనిటెకు 92 పైసల చొప్పున వసూలు చేయాలని నిర్ణయించిందని, దీంతో దాదాపు రూ.7,912 కోట్లు ప్రజలపై భారం మోపమందన్నారు. సూపర్ సిక్స్ హామీ లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ ఇలా ప్రజలను నమ్మించి మోసం చేయడం అన్యాయ మన్నారు. మద్యం ధర తగ్గించినట్లు పోజులు కొట్టిన ప్రభుత్వ విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలపై భారాలు వేయడం సిగ్గు చేటన్నారు. మంచి నూనె, పప్పు, వెల్లుల్లి, కంది పప్పుతో పాటు అన్ని రకాల నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి పోయాయని చెప్పారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కూలిలకు కూలి రేట్లు మాత్రం పెరగలేదన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించు కోకపోతే ప్రజలు అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## నర్సీపట్నం వాసవీ కళ్యాణ మండపం ఆర్థిక వ్యవహారాలపై విచారణ చేయాలని వినతి

నర్సీపట్నం,డిసెంబర్ 2,ప్రభాతవార్త



నర్సీపట్నం వాసవీ కళ్యాణ మండపం ఆర్థిక వ్యవహారాలపై విచారణ చేయాలని 25వ వార్డుకు చెందిన ఉప్పల సూర్యసన్యాసి శెట్టి కోరారు. సోమవారం స్పందన నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల చందాలతో ఈ వాసవీ కళ్యాణ మండపాన్ని కొనుగోలు చేశారన్నారు. కొందరు వ్యక్తులు ఈ కళ్యాణ మండపాన్ని గుప్పెట్లో పెట్టుకొని దానికి సంబంధించిన ఆర్థిక అవకతవకలు పాల్పడుతు న్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు కనీసం ఈ కళ్యాణ మండపం యొక్క ఆడిట్ నిర్వహించలేదన్నారు. మా ఆర్యవైశ్యుల అందరి ఆదీనంలో వాసవీ కళ్యాణ మండపం నడుపుతున్నారని, సుమారు 32 సంవత్సరాలు పైబడిన ఆదాయ వనరులపై లెక్కలు అడిగే సభ్యులపై దాడులకు తెగబడుతున్నారన్నారు. సంఘం పేరిట వసూలైన, రోజువారీ వచ్చే ఆదాయములను బ్యాంకు ఖాతాలో జమ చేయకుండా కేవలం కొందరి వ్యక్తుల ఇళ్లలోనే దాచి పెడుతూ, చక్కేస్తూ సంఘం అభివృద్ధికి తిలోదకాలు ఇస్తూ అన్యాక్రాంతం చేస్తున్నారన్నారు. కావున పై విషయాలను పరిగణలోనికి తీసుకొని ఈ అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి దోపిడి చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలుతీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## పెద్ద బోదిగల్లం రైతులతో ఆర్డీవో సమావేశం..

నక్కపల్లి, డిసెంబర్ 2,ప్రభాతవార్త



ఏపీఐఐసీ భూ సేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితుల కోసం ఆర్అర్ ప్యాకేజీలో భాగంగా మండలంలోని పెద్ద బోదిగల్లం రైతులతో ఆర్డిఓ వివి రమణ సోమవారం చర్చించారు. మండల పరిషత్ కార్యాలయం లో ఆ ప్రాంతపు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ విషయమై పెద్ద బోధిగల్లం వద్ద 170 ఎకరాలు భూమి తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆ పంచాయతీ పరిధిలో పలువురు రైతులతో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఆ గ్రామ సర్పంచ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లతోపాటు పలువురు పెద్దలతో మాట్లాడారు. వారి సమక్షంలో ఆర్డీవో ఎకరాకు 30 లక్షల ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమని చెప్పారు. దీనిపై రైతులు మొదట అభ్యంతరం తెలిపారు. అనంతరం సమాచారం లేకుండా ఎలా భూములు తీసుకుంటానని అధికారులను ప్రశ్నిం చారు. మా జీవితాలకు ఇక్కడ మాకు చిన్న చిన్న భూములు ఉన్నాయని ఇవి తీసుకుంటే ఆధారం పోతుం దన్నారు. భూములు ఇచ్చే విషయంలో కొంత సమయం కావాలని, ఒకవేళ భూములు ఇస్తే మరింత మంచి పరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటిని ప్రభుత్వం తోపాటు మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. దీనిపై గ్రామంలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని ఆర్డిఓ ఎదుట తెలిపారు.

## కూనవరం మండలంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి విస్తృత పర్యటన..!

### త్వరలో టేకులబోరు గ్రామానికి మండల పరిషత్ కార్యాలయం తరలింపు



కూనవరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

కూనవరం మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని త్వరలో టేకులబోరు గ్రామానికి తరలించనున్నారు. ఈ మేరకు అక్కడ నిరుపయోగంగా ఉన్న ఎటిడబ్ల్యూఓ కార్యాలయ భవనంలోకి మార్చనున్నారు. ఇందుకు సంబంధించిన అక్కడి భవనాల మరమ్మత్తు పనులను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పరిశీలించారు. గతంలో స్థానికంగా ఉన్న ఎంపిడీఓ కార్యాలయం శిథిలావస్థలో ఉండటం వలన ఈ ఏడాది వరదల సమయంలో తాత్కాలికంగా జగ్గవరం సచివాల యం భవనంలోకి ఎంపిడీఓ కార్యాలయాన్ని మార్చడం జరిగింది. అప్పటి నుండి కార్యాలయం అక్కడినే కొనసాగుతుంది. సోమవారం రోజున ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ పనులను పరిశీలించారు. అనంతరం జగ్గవరం గ్రామంలో ఉన్న ఎంపిడీఓ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ గ్రామ కార్యదర్సులతో సమావేశం నిర్వహించారు. మండలంలో హౌస్ హోల్డింగ్ జియో ట్యాగింగ్ మరియు ఎన్‌సిపిఐ సర్వేలకు సంబంధించిన వివరాలను అడిగి తెల్సుకున్నారు. సర్వేలను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఇంకా ఇవ్వాల్సిన పింఛన్లు కూడా వెంటనే అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంపిడీఓ కె.ఆర్.విజయ, ఎపిఓ శ్రీకాంత్, పంచాయతీరాజ్ ఎఈ రామకృష్ణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాంబశివరావు ప్రాజెక్టు అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.

## ఘనంగా పోలిపాడ్యమి దీపోత్సవం

సింహాచలం,డిసెంబర్ 2, ప్రభాతవార్త



శ్రీ వరాహలక్ష్మినృసింహస్వామివారి వరహ పుష్కరిణిలో పోలిపాడ్యమి దీపోత్సవం సోమవారం తెల్లవారుజామున కన్నులపండవగా జరిగింది.వేలాదిగా మహిళలు తరలివచ్చి పుష్కరిణిలో దీపాలను వదిలారు. పుష్కరిణి గట్టు వద్ద అరటి దోప్పల్లో దీపాలను వెలిగించి పూజలు చేశారు. కార్తీక మాసం వ్రతాలు ఆరచించిన వారు కూడా పెద్ద సంఖ్యలో దీపారాధనలో పాల్గొన్నారు. సంప్రదాయ కుటుంబాలను చెందినవారు పితృకర్మలు చేసుకున్నారు. ఈఓ వి.త్రినాథ్‌రావు నేతృత్వంలో దేవస్థానం అధికారలు ఏరాట్లు చేశారు. పోలీసు అధికారలు భద్రత పర్యవేక్షించారు

## గంజాయి వ్యాపారుల ఆస్తులను జప్తు చేస్తాం..

పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త:






విశాఖపట్నం రేంజ్ పరిధిలో గంజాయి వ్యాపారుల ఆస్తులను జప్తు చేయుటకు ఇంత వరకు ఆస్తుల గుర్తింపులో సాధించిన పురోగతిని రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి విశాఖపట్నం రేంజ్ పోలీసు కార్యాలయంలో జూమ్ మీటింగ్ నిర్వహించి సోమవారం సమీక్షించారు. గంజాయి వ్యాపారుల ఆస్తులను గుర్తించి, వాటిని జప్తు చేస్తామనీ అయన స్పష్టం చేశారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గంజాయి కట్టడికి తీసుకుంటున్న కఠిన చర్యల్లో భాగంగా గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతూ, పట్టుబడిన నిందితుల ఆస్తులను జప్తు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసు అధికారులు గంజాయి నిందితుల ఆస్తులను గుర్తించే పని చేపట్టారు. ఇందులో భాగంగా రేంజ్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలతో డీఐజీ గోపినాథ్ జట్టి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంత వరకు నమోదైన గంజాయి కేసుల్లో అరెస్టు కాబడిన నిందితులు, వారు గంజాయి వ్యాపారంతో కూడబెట్టిన ఆస్తులను గుర్తించాలన్నారు. నిందితుల పేరున గుర్తించిన ఆస్తులను జప్తు చేసేందుకు చేపట్టిట్టాల్సిన విధి, విధానాలు, నిబంధనలను అధికారులకు వివరించారు. ఆస్తుల జప్తుకు చట్ట పరమైన ఎటువంటి చిక్కులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేంజ్ పరిధిలో ఇంత వరకు నమోదైన కేసుల్లో ఆస్తుల గుర్తింపులో సాధించిన పురోగతిని అధికారులను డీఐజీ అడిగి తెలుసుకొని, అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ జూమ్ మీటింగులో విజయనగరం ఎస్పీ వకుల్ జిందల్, మన్యం జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి, శ్రీకాకుళం ఎస్పీ మహేశ్వర రెడ్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ భర్దర్, అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్, జనవరి నెలలు నుండి కొత్త పింఛన్లు.

కసింకోట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో కశింకోట మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులుపీలా గోవింద సత్యనారాయణ పాల్గొని. కశింకోట మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్నికలలో కష్టపడిన ప్రతిఒక్కరికి నామినేటడ్ పదవుల్లో తగిన గుర్తింపు ఇస్తాం అని అన్నారు. సాగు నీటి సంఘాల ఎన్నికలలో కూటమి మద్దతుదారుల గెలుపుకు కృషిచేయాలని కోరారు.గత వైకాపా హయాంలో సాగు నీటి సంఘాలను నిర్వీర్యం చేసారని అన్నారు. జనవరి నెల నుండి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు.టీడీపీ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలి అని అన్నారు.ఈ సందర్భంగా బూత్ లలో అత్యదిక సభ్యత్వ నమోదు చేసిన నాయకులను ఈ సందర్భంగా సత్కరించారు.నియోజకవర్గంలో 45వేలకు పైగా సభ్యత్వ నమోదు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.పార్టీ శ్రేణులకు 100 రూపాయిలకే 5లక్షల ప్రమాద భీమాను కల్పిస్తున్న ఘనత టీడీపీదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉగ్గిన రమణ మూర్తి, గొంతిన శ్రీనివాసరావు, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్, బుదిరెడ్డి గంగయ్య, కలగా సోమేశ్వరరావు, నైనంశెట్టి రమణారావు, నిమ్మదాల సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన చందన దీక్షలు



సింహాచలం,డిసెంబర్ 2, ప్రభాతవార్త

సింహగిరి పై నృసింహదీక్షలు (చందనమాల ధారణ) వీనుల విందుగా ప్రారంభం అయ్యాయ. సోమవారం తెల్లవారు ఘామున వందలాది మంది నృసింహస్వామి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నరసింహస్వామి దీక్షలు స్వీకరించారు. దేవస్ధానం వారి అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరాహలక్ష్మి నరసింహస్వామివారి చిత్రపటాన్ని ఉంచి వైదిక పెద్దలు,ప్రధాన అర్చకస్వాములు శ్రీనివాసాచార్యులు వేదపండితులు, నృసింహదీక్షలు స్వీకరించడానికి వచ్చిన భక్తులు సమక్షంలో పంచారాత్ర అగమం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం స్వామివారి కంకాణలను భక్తులుకు కట్టి అనంతరం నృసింమ మాల ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్బంగా కార్య నిర్వహణాధికారి వి.త్రినాధ్‌రావు, మాట్లాడుతూ మాలధారణ చేసిన



భక్తులుకు దేవస్ధానము తరుపున తులసిమాల, స్వామివారి చిత్రపతం, చందన మాలలు వేసుకున్న స్వాములుకు సింహగిరిశుని చిత్రపటం, తులసిమాల, మాడ, నియామావళి పుస్తకం,స్వామివారి నాత్యాన్నదానంలో ఉచిత సాపాటు, దేవస్ధానం బస్సులో కోండపైకి, క్రిందకి ఉచిత ప్రయాణ సౌకర్యాం ఏర్పాటు చేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి వి.త్రినాధ్‌రావు తెలిపారు. దీక్షా నియమావళి పుస్తాకాలు ఉచితంగా దేవస్ధానము తరపున అందజేస్తామని అన్నారు.దీక్షలు ఆచరించే భక్తులు బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేవవాలని, నాదిలోకాని, తటాకంలో కాని,బావిలో కాని స్నానమాచరించాలని, నుదుటిన తిరునామంధరించాలని, చందనం రంగు వస్త్రాలు వేసుకోని బ్రహ్మచర్యం పాటించాలని, ప్రాత:కాలంలోను సాయంత్రం సంద్యకాలంలోను, స్వామివారికి సుప్రభాతం సంకీర్తనలు చేయడం, స్వామివారికి నివేదించిన ప్రసాదాన్ని మాద్రమే స్వీకరించాలని, దీక్ష విరమణ రోజున మహపూర్ణాహుతిలో వినియోగించే ద్రవ్యాలును తిరుముడిగా సమ ర్పించాలని నియమాలును నిర్దేశించారు. పదేళ్లలోపు ఆడపిల్లలు, 50 సంవత్సరాలు దాటిన మహిళలు మాత్రమే దీక్షలూ ఆచరించాలని స్త్రీ లకు వయస్సును నిర్దేశించారు.నిన్న మండల నరసింహ దీక్షలు ప్రారంబమయ్యాయ. అదే విధంగా 32 రోజుల దీక్షలుడిశంబరు 12-12-2024న ప్రారంభం కానున్నాయ.శ్రీ వరాహనరసాంహస్వామి వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి వి.త్రినాధ్‌రావు, అర్చకస్వాములు ,సహయ కార్యనిర్వహణాధికారి పులి.రాంబాబు అధ్వర్యంలో చందనస్వామి పూజలు నిర్వహించారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1) మెస్సర్స్ S P ఫుడ్స్, ఫ్లాట్ నెం 102, క్రింద అంతస్తు, శ్రీ మణికంఠ ఆర్కేడ్, నరసింహనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2) శ్రీ కటిపోము పవన్ కళ్యాణ్, తండ్రి: కటిపోము అప్పలరాజు, డోర్ నెం. 29 17 14/2, గొల్లలపాలెం, రామాలయం గుడి దగ్గర, పాత జైల్ రోడ్డు.
3) శ్రీ కటిపోము అప్పలరాజు, తండ్రి: కె. అప్పారావు, డోర్ నెం. 29 17 14/2, గొల్లలపాలెం, రామాలయం గుడి దగ్గర, పాత జైల్ రోడ్డు.

డియర్ సార్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, స్టీల్‌ప్లాంట్-RINL బ్రాంచ్ (2430) నుండి M/s. S P ఫుడ్స్, కటిపోము పవన్ కళ్యాణ్ గారు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
| --- | --- | --- | --- |
| MSME లోన్ అకౌంట్ నెం. 2430768000015 | 14-08-2018 తేదీన రూ.12,00,000.00/- | రూ. 3,14,211.85/- | 10.85% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 24.11.2024 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 3,14,211.85/- (అక్షరాల మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల పదకొండు రూపాయలు మరియు ఎనభై ఐదు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహారించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, అల్లిపురం వార్డు, ఎస్‌బిఐ కాలనీ, ప్రకాశరావుపేట, టి.యస్. నెం. 1673/1P, డోర్ నెం. 29-44-12, మొత్తం 236.95 చ||గ|| స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 33.85 చ||గ|| (24.48 చ||గ|| మరియు ఉమ్మడి ఏరియా 9.37 చ||గ||) వాటా స్థలంతో అందులోని బిల్డింగ్‌లో 450 చ||అ|| ప్లింత్ ఏరియా కలిగిన 1వ అంతస్తులోని మధ్య పోర్షన్. హద్దులు: తూర్పు: అచ్యుతరావు యొక్క ఆస్తి, దక్షిణం: ఇతరులకు చెందిన ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, టైటిల్ హోల్డర్: కటిపోము అప్పలరాజు.

తేది: 29-11-2024, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సంగివలస బ్రాంచ్ - 18887, # 7-42-167/7, ANITS కాలేజ్ రోడ్డు,
విశాఖపట్నం జిల్లా - 531162. ఇ-మెయిల్: sbi.18887@sbi.co.in

**స్వాధీనత ప్రకటన (సెక్షన్ 13(4) ప్రకారం)**

(రూల్-8(1) ప్రకారం) (చర & స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మినీ RACPC, చిట్టివలస, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. శ్రీ గోరంట్ల శ్రీమన్నారాయణ,** తండ్రి : రాంబాబు, ఎఫ్.నెం.103, క్రింది అంతస్తు, గోస్తాని క్యాస్టిల్, బ్లాక్-44, బాలాజీ నగర్, బాసర కాలేజ్ దగ్గర, తగరపువలస గ్రామం, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం - 531163. **2. శ్రీమతి గోరంట్ల సుకన్య,** భర్త : గోరంట్ల శ్రీమన్నారాయణ, ఎఫ్.నెం.103, క్రింది అంతస్తు, గోస్తాని క్యాస్టిల్, బ్లాక్-44, బాలాజీ నగర్, బాసర కాలేజ్ దగ్గర, తగరపువలస గ్రామం, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం - 531163 (Home Loan A/c No: 41352827321, HL TOPUP A/c No:41352829816, SBI Suraksha A/c No: 41386504537) వారు తేది.20-09-2024 నాటికి రూ.39,48,147/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల నూట నలభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.21-09-2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.20-09-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.27-11-2024న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.20-09-2024 నాటికి రూ.39,48,147/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల నూట నలభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.21-09-2024 నుండి భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు-ఏ:** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మున్సిపాలిటీ, ఎస్ఆర్ఓ ఆఫీస్ పరిధిలో, సమీప డోర్ నెం.7/44/193, ఎలక్ట్రికల్ ఆఫీస్ దగ్గర, బ్లాక్ నెం.44, వార్డు నెం.8, విశాఖపట్నం డిస్ట్రిక్ట్, భీమునిపట్నం మున్సిపాలిటీ, భీమునిపట్నం మండలం, తగరపువలస గ్రామం, ప్లాట్ నెం.19, సర్వే నెం.30/2 పార్ట్ లోని 660.5 చ||గ||లు లేదా 554.82 చ||మీ||ల మొత్తంలో 42 చ||గ||లు లేదా 35.28 చ||మీ||ల స్థల విస్తీర్ణంతో "గోస్తాని క్యాస్టిల్" అను పేరు గల అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తు నందు 100 చ||అ||ల కార్ పార్కింగ్‌తో పాటు 1340 చ||అ||ల విస్తీర్ణంతో పూర్తి స్థాయి వరకు గల ఫ్లాట్ నెం.103 రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3158/2013, తేది.31.10.2013 ప్రకారం గోరంట్ల శ్రీమన్నారాయణ, తండ్రి : రాంబాబు గారి పేరున కలదు మరియు భౌతికంగా గల మొత్తం ఆస్తికి **హద్దులు: స్థలం హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.18 లోని బాసర జూనియర్ కాలేజ్, **దక్షిణం :** 30 అ||ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.20, **ఉత్తరం :** మాదాబత్తుల చిన్న అప్పారావు గారు అమ్మిన ఇతరుల భూమి.

**షెడ్యూలు-బి:** గోస్తాని క్యాస్టిల్ అను పేరు గల స్టిల్ట్ + జి + 4 తో కూడిన భవనం క్రింది అంతస్తు నందు 1340 చ||అ||లు, స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ||అ||ల కార్ పార్కింగ్‌తో పాటు గల నివాస యూనిట్ ఫ్లాట్ నెం.103. **క్రింది అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.103 హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** వరండా, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై

తేది : 27-11-2024
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# పన్నుదారుల ముక్కుపిండి వసూళ్ళు చేయండి : కమిషనర్

సాలూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.సత్యనారాయణ సోమవారం ఉదయం ఆయన చాంబర్‌లో వార్డ్ ఎమినిటి సెక్రటరీలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా పట్టణంలో బకాయిపడిన ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఇంకా పెద్ద మార్కెట్ షాపులు లీజులు త్వరితగతిన వసూలు చేయాలని చెప్పారు. అంతేకాకుండా కొళాయి పన్నులు పెద్ద మొత్తం ఉన్న యజమానుదారులపై కోర్టు కేసులు వేసే చర్యలు తీసుకోవాలని ఎమినిటి సెక్రటరీ ఆదేశించారు. లేదంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా అందరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మున్సిపల్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాటు సారాతో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

కురుపాం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



మోటారు సైకిల్‌పై నాటుసారాను తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్.ఐ పి.నారాయణరావు తెలిపారు. సోమవారం ఎస్.ఐ అందించిన వివరాఉ ఇలా ఉన్నాయి. ముందుస్తు సమాచారంతో తన సిబ్బంది ఎఎస్ఐ నరసింహలు హెడ్ కానిస్టేబుళ్లు, దొర, ఆసిరయ్య, సంగమేష్ సిబ్బందితో ముఉగుడా జంక్షన్ వద్ద మాటు వేయగా ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై 240 లీటరు నాటుసారాను ఆరు ట్యూబ్‌లలో నింపి మోటారు సైకిల్ ముందు బాగంలో, మద్య భాగంలో వేసుకుని వస్తుండగా వారిని ఆపి పేరు వివరాలు అడుగుగా నాటు సారాను తరలిస్తున్నారని మోటారు సైకిల్‌ను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్ పంపినట్టు ఎస్.ఐ నారాయణరావు తెలిపారు.

# అంగరంగ వైభవంగా పోలిపాడ్యమి

గరుగుబిల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీకోదండ రామస్వామి వారి దేవస్థానాలో పోలిపాడ్యమి వేడుకలు ఘనంగా నర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చి నాగావళి నది స్నానాలు చేసి తెప్పలను విడిచి పెట్టారు. అర్ధరాత్రి ఒంటి గంట నుంచి అత్యధిక సంఖ్యలో భక్తుఉ విచ్చేసి నాగావి నది స్నానాఉ అచరించి శ్రీ స్వామి వారి దర్శనం చేసుకున్నారు. శ్రీస్వామి వారి దర్శనార్థనం వచ్చిన భక్తలకు దాతలు ప్రమీదేవి, హరికుమార్, సతీష్‌కుమార్,శ్రీ సోమశేఖర్‌శర్మ, కామేశ్వరి దంపతులు సహకారంతో ఉచిత ప్రసాదం పులిహోర శెనగలు వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాఉ విజయవంతం కావడానికి సహకరించిన పోఈసు, ఫైర్, మీడియా ప్రముఖులకు కృతజ్ఞుతు తెఇయజేస్తున్నామని కార్యనిర్వహణాధికారి సూర్యనారాయణ తెలిపారు.

# శిథిలమైన పాఠశాల భవనాన్ని తొలగించండి

చీపురుపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని గుర మండలంలో గ కవచర ప్రాథమిక పాఠశాలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని తొలగించమని మండ విద్యాశాఖాధికారులను కోరినట్లు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నాడు గుర్ల మండలంలో పర్యటించిన అనంతరం ఆయన చీపురుపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ గుర్ల మండలంలోని కలవచర్ల, గుర్ల కోటగండ్రేడు గ్రామాల్లో పర్యటించి స్థానికంగా ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్, జడ్పీ హైస్కూల్, బీసీ వెనుకబడిన తరగతు బాలుర హాస్టల్, గుర్ల కస్తూరిబా గాంధీ బాఇకల విద్యాలయాలను సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక అమలు తీరును, అక్కడగ మౌఇక వసతులను పరిశీలించామన్నారు. అక్కడ గ సమస్యలనుపై సిబ్బందిని, విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే కలవచర ప్రాథమిక పాఠశాల ఉన్నటువంటి శిథిలావస్థకు చేరిన పాత భవనంను పరిశీలించి ప్రమాదకర స్థాయిలో ఉన్నందున తక్షణమే భవనాన్ని కూల్చేందుకు ప్రతిపాదనలు చేయాల్సిందిగా స్థానిక ఎంఈఓకి ఫోన్ చేసి తెఇయజేయడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా నాడు -నేడు పనులకు సంబంధించి నిధులు ఆగిపోవడంతో టాయిలెట్స్ స్కూల్ గేటు, వంటగది, డ్రైనేజీలు తదితర పనులు పెండింగ్‌లో ఉండిపోయాయి. వాటిని చేపట్టాల్సి ఉంది. వాటిపైఔ కూడా సంబందిత అధికారులకు తెలియజేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చామన్నారు.

# సాగునీటి సంఘా ఎన్నికలకు తెలుగుదేశం కార్యకర్తల సిద్ధం కావాలి

రామభద్రపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



ఈ నెల 8వ తేదీన జరగనున్న సాగునీటి ఎన్నికలకు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శి చింతల రామకృష్ణ సూచించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని నీటి సంఘాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడంతో తెలుగుదేశం కార్యకర్త ఐకమత్యంతో పని చేసే సాగునీటి సంఘాలను కైవసం చేసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తున్నదన్నారు. సూపర్‌సిక్స్‌లో ఉపాధ్యాయ ఒక్కటి భర్తీ, ఉచిత గ్యాస్ కనెక్షన్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన సారథ్యంలో నియోజకవర్గంలో అంతా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి కోట్లు అభివృద్ధి పనులు మంజూరు చేశారని గ్రామ పంచాయతీలో సిసి రోడ్ల డ్రైన్లు నిర్మించనున్నట్లు తెలియజేశారు.

# కాలుష్య రహిత సమాజం కోసం విద్యార్థులు నడుం బిగించాలి

గరివిడి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



కాలుష్య రహిత సమాజ ఆవిష్కరణకు విద్యార్థులు నడుంబిగించాలని జిల్లా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్ ప్రసాద్ అన్నారు. స్థానిక అవంతి సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కాలుష్య నియంత్రణ దిన కార్యక్రమం కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం సౌజన్యంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జామువా జయప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవికుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ... కాలుష్య రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్రోలియం వాయువులు, రసాయన పరిశ్రమలు, మోటారు వాహనాలు, సైసెవాహనాలు వంటి వల్లజల, వాయు, నీటి, నేల కాలుష్యం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. మోటారు వాహనాలకు బదులు సైకిలు వినియోగించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.జామువా జయప్రసాద్, అధ్యక్షోపన్యాసం చేయగా, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనాధికారి జి.అనిల్ కుమార్ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# సెంచూరియన్‌లో భక్తి శ్రద్ధలతో కార్తీక దీపారాధన.. పాల్గొన్న విసి పి.కె.మహంతి

నెల్లిమర్ల, డిసెంబరు 2 ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సోమవారం కార్తీక దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. శివుని విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోలి పాడ్యమిని పురస్కరించుకుని విద్యార్థులు,అధ్యాపకులు దీపారాధన చేశారు. దీపారాధన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి.డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్‌ఎన్ వర్మ, డీన్‌లు డాక్టర్ నన్నిడియోల్, డాక్టర్ విజయ్‌బాబు, ఐక్యూ ఎసి హెడ్ ప్రొఫెసర్ ఎంఎల్‌ఎన్ ఆచార్యులు, సిఎస్‌ఇ కోఆర్డినేటర్ కె.జోగినాయుడు, ఎం.శ్రావణి,శ్యామల అలన తేజ , విద్యార్థులు పాల్గొన్నారు.

### పుణ్యక్షేత్రం రామతీర్థంలో....

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలోని ఉమా సదాశివస్వామి ఆలయానికి భక్తులు సోమవారం పోటెత్తారు.పోలి పాడ్యమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని సీతారాములను, ఉమాసదాశివ స్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. శివాలయాలలో ... ఉమాసదాశివ ఆలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమాసదాశివస్వామి ఆలయ అర్చకులు రేవెటి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. మల్లికార్జున శర్మ ఆశీస్సులు తీసుకుని శివమాలధారులు రాష్ట్రంలోని పలు శైవ ఆలయాలకు బయలుదేరి వెళ్లారు.

# ఘనంగా ప్రపంచ కాలుష్య దినోత్సవం

శృంగవరపుకోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :




ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కాలుష్య దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ కేశవరావు పాల్గొని మాట్లాడుతూ వాతావరణంలో కాలుష ం అనేది గాలి, నీరు, నేల జీవులను ప్రతికూలంగా ప్రభావం చేసి హానికరమైన పర్యావరణ పదార్థాలు కాలుష్య కారకాలు, ప్యాక్టరీఉల, వాహనాఉ, చెత్త నుంచి వచ్చే రసాపయనాలు వివిధ వనరుల నుంచి వస్తాయన్నారు. కాలుష్యం అనేది పర్యావరణ వ్యవస్థకు సహజ సమతుల్యం దెబ్బతీస్తుందని తెలియజేశారు. కాలుష్యం నిర్మూలనికి మునమందరం చేయి చేయి కలుపుతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.వాసుదేవరావు, ఐక్యూఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.సుదీర్, ఎన్‌సిసి ఆఫీసర్ వలీకాన్, వైఆర్పీ రెడ్ రిబ్బన్ కోఆర్డినేటర్ చా శ్రీనివాసరావు, లక్ష్మణ్, హైమావతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు

విజయనగరం, డిసెంబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో సుమారు రూ.300 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు రాష్ట్ర ఎనా న్రై వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి శ్రీనివాస్ సోమవారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డుమా, రాజీవ్ విద్యా పింఛన్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ తదితర శాఖల వారీగా పనులను, ఇసుక సరఫరా, బిల్లులు చెల్లింపు తదితర అంశాలపై సమీక్షించారు. ఎస్ఆర్ఈజిఎస్ పథకం కింద చేపట్టిన రహదారులు, కాలువలు, గోకులాల నిర్మాణం తదితర పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మంత్రికి వివరించారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే జిల్లాలో చేపట్టిన సుమారు రూ.200 కోట్ల విలువలైన 2165 పనులను మంజూరు చేయగా, వీటిలో ఇప్పటివరకు 184 పనులు పూర్తయ్యాయని ప్రగతిలో ఉనన పనులను జనవరి మొదటి వారానికి పూర్తి చేస్తామని చెప్పారు. సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబందించి ఈ నెల 5న నోటిఫికేషన్ విడుదల చేస్తామని 8న ఎనికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. మంత్రి కొండపలి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని, అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ప్రజలకు మౌళిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. పను నాణ్యతలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఇపపటికే సుమారు రూ.200 కోట్ల మేర పనులను చేపట్టడం జరిగిందని అందుబాటులో ఉన్న మరో రూ. యాబై కోట్లతో నియోజకవర్గానికి రూ. పది కోటు చొప్పున పెద్ద తారురోడ్డును నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సుమారు రూ.250 కోట్ల విలువలైన మోటీరియల్ కాంపొనెంట్ పనులను ప్రభుత్వం జిల్లకు మంజూరు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2021లో జారీ చేసిన ఆదేశాలను అనుగుణంగా వెండార్స్ ద్వారా ఈ పనులను తీసుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. రహదారుల నిర్మాణం పూర్తయిన వెంటనే గ్రామాల్లో ఇతర మౌళిక వసతులు కల్పనపై దృష్టి పెడతామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డుమా ఇన్‌చార్జి పిడి ఎ.కల్యాణచక్రవర్తి, పంచాయతీ రాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్, ఇతర అధికారులు ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ధర పెంచి రైతు శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి

కొత్తవలస, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుఖాతాలో డబ్బులు జమ చేయడంతో పాటు రైతులకు మద్దతు ధర పెంచి రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సోమవారం ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస మండలం బిలిగొట్టాం గ్రామంలో రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కె) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నెలలు తరబడి డబ్బులు ఇచ్చే వారు కాదని, ఇప్పుడు సీఎం ప్రభుత్వంలో ధాన్యం అమిమన 48 గంటలో డబ్బులు ఖాతాల్ల జమ అవుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు రైతులు ఖాతాల్లో 500 కోట్లకు డబ్బులను జమ చయడం జరిగిందన్నారు. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకునే ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు గొరపలి రాము, విశాఖ పార్లమెంటు బీసీసెల్ ఉపాధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు, మాజీ సర్పంచ్ కోరుపోలు అప్పారావు, విశాఖపార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యఓఉడు లెంక శ్రీను, ఒరిస్సా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు కోసం విద్యార్థినులు రాత్రి వరకు నిరీక్షణే

మక్కువ, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



బస్సులు సకాలంలో రాకపోవడం వల్ల వద్యార్థులు రాత్రి వరకు రోడ్డుపైనే నిరీక్షించాల్సి వస్తోంది. మక్కువ నుంచి పార్వతీపురం వెళ్ళే బస్సు 5.15గంటలకి ఉన్నప్పటికీ వర్షం పడితే రాని పరిస్థితి. అలాగే ంరెండు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలు కారణంగా ఒక్క బస్సు తిరుగుతున్నట్లు దాఖలాలు లేవు. దీంతో అటు ప్రజలకు ఇటు విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. విద్యార్థులు ఇంటికి చేరేవరకు వారి తల్లిదండ్రులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రెండు గ్రామాల్లో 20 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గుర్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త



మండలంలోని గూడెం, పున్నపురెడ్డి పేట గ్రామాల్లో 20 లక్షలు రూపాయలు వ్యయంతో అభివృద్ధి పనులకు దేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్‌నాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హాయాంలో ప్రతి గ్రామాన్ని అభివృదిధ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంఓ నడిపించేందుకు ఎమ్మెల్యే కళా వెంకట్రావు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండ పార్టీ నేతలు చనమ మహేష్, గొర్లె రామునాయుడు, సంచాన సన్యాసినాయుడు, పిళ్ళా అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ మద్యం దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు


మెరకముడిదాం, డిసెంబర్ 2 ప్రభాతవార్త




మండలంలో ఉన్న మెరకముడిదాం, గర్భాం, ఉత్తరావల్లి గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని ప్రతికల్లో వచ్చిన కథనం మేరకు చీపురుపల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సి.హెచ్ చక్రవర్తి ఆయా గ్రామాల్లో విస్తృత దాడులు చేశారు. అయితే ఎటువంటి బెల్ట్‌షాపులు పట్టుబడలేదు. ఈ సందర్భంగా సిఐ చక్రవర్తి మాట్లాడుతూ నవంబర్ నెలకి గాను చీపురుపలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలో బెల్ట్‌షాపు నిర్వాహకులపై 12 కేసులు నమోదు చేసి, 205 మద్యం సీసాలు సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 11 మంది బెల్ట్ నిర్వహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో సిఐ చక్రవర్తితో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులకు, గిరిజనులకు విద్యుత్ సబ్సిడీని కొనసాగించాలి

గజపతినగరం, డిసెంబరు 2 ప్రభాతవార్త




మండలంలోని బంగారమ్మపేట,భూదేవిపేట, పాతబగ్గాం గ్రామాలకు చెందిన దళితులకు, గిరిజనులకు విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సోమవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారంతా నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దళితులకు, గిరిజనులకు విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలని, వేలాది రూపాయిలను వెనక్కు తీసుకోవాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.బిల్లులు కట్టమని వత్తిడి చేయడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.కృష్ణ,లక్ష్మణ, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# అమృత హస్తానికి అందరూ చేయూత నందించాలి : సిఐ

చీపురుపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలోని మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరుపేదల కోసం అమలు జరుగుతున్న నిత్య భోజన పతకమైన అమృత హస్తం పథకానికి ప్రతీ ఒక్కఉఊ మానవతావాది సహకారాన్ని అందజేయాలని చీపురుపల్లి సిఐ శంకరరావు కోరారు. సోమవారం నాడు చీపురుపలి ప్రభుత్వా ఆసుపత్రిలో రోగులు వద్ద సహాయకులుగా ఉన్న 32 మందికి అమృత హస్తం పథకం ద్వారా మధ్యాహ్న బోజనాన్ని సిఐ చేతుల మీదుగా అందజేశారు. ఆసుపత్రిలో రోగులు వద్ద ఉన్న సహాయకులకు భోజనాలు అందిస్తున్న శాశ్వత అమృత హస్తం పథకం దిగ్విజయంగా ఒక సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న తరుణంలో చీపురుపల్లి సిఐ జి.శంకరరావు పిల్ల వైద్యుల నిపుణు నాయక్ చేతు మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సహాయకులుగా ఉ్న వారికి ఒక పూట బోజనాఇ్న అందజేయడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శాశ్వత అమృత హస్తం పథక నిర్వాహకులు బి.వి.గోవిందరాజులు, వి.వి. నారాయణమూర్తి, వి.మోహనరావు, నూరు రవి, ఎం.కృష్ణమూర్తి, హరిప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న కర్రివలస బిటి రోడ్డు

పాచిపెంట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



దశాబ్దాలు కాలం క్రితం నిర్మించిన కర్రివలస బిటి రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని గోతులతో పాదచారులు, వాహనచోదకులకు తీవ్ర ఇక్కట్లు కలుగుతుందని గ్రామస్తులు వాపోయారు. నిత్యం గ్రామం నుంచి అనేక అవసరాల నిమిత్తం దినసరి వేతన కూలీలు అనేక పనులు నిమిత్తం ఏరియా ప్రాంతాకి వెళ్ళి రాత్రి సమయంలో వచ్చినప్పుడు గోతులతో రాకపోకలకు కూలీలు రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పలువురు తెలిపారు. ఒకప్పుడు దేశంపార్టీకి అత్యంత ప్రాముఖ్యత వచ్చిన గ్రామస్తులు గత 15 సంవత్సరాలుగా వైసిపి పార్టీకి మద్దతు పలికినప్పటికీ కనీసం కర్రివలస గ్రామం నుంచి కర్రివలస జంక్షన్ వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణం చేపట్టలేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిదులు మంజూరు చేయాలని గ్రామస్తులు సంబందిత శాసనసభ్యురాలు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి బీటి రోడ్డునిర్మాణం చేపడతారని గ్రామస్తులు ఆశపడుతున్నారు.

# నడిమివీధి సమస్య మంత్రి దృష్టికి

మక్కువ, డిసెంబర్ 2 ప్రభాతవార్త



శంబర గ్రామంలో ఇటీవల రహదారి పనులు జరుగుతున్న పనులో కొంతమంది నడిమి వీధి సమీపంలో రోడ్డు విస్తరణ చేసే క్రమంలో ముగడ అమ్మడమ్మ గృహం కూడా పాక్షికంగా దెబ్బతింటుంది. అమ్మడమ్మ గిరిజనశాఖ మంత్రి స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి దృష్టికి తమ సమస్యను విన్నవించు కోవడానికి మంత్రి సంధ్యారాణిని కలిసింది. అమ్మడమ్మ మంత్రి సంధ్యారాణితో రోడ్డు విస్తరణలో తన ఇలు దెబ్బతిన్న ఫర్వాలేదని విస్తరణ పనులు ఎటువంటి ఆటంకం కలిగించమని ఆమె సంధ్యారాణికి తెలిపారు. మంత్రి సంధ్యారాణి ఆమెతో మాట్లాడి న్యాయం చేస్తామని ఆమెతో తెలిపారు. అమ్మడమ్మ అంగీకారంతో ఒకవైపు లైన్ క్లియర్ అవ్వగా మరోవైపు కూడా క్లియర్ అవ్వబోతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# గిరిప్రతిభలో ఉచిత డిఎస్సీ కోచింగ్ : మంత్రి

సాలూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



ఐటిడిఎ సామాజిక భవనంలో గిరిప్రతిభ ఉచిత డిఎస్సీ కోచింగ్‌ను మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా సోమవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పది వేల ఐదు వందలు మెగా డిఎస్సీ ప్రకటించిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అంటూ ప్రతి యేడాది నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు గిరిప్రతిభలో ఉచిత డిఎస్సీ కోచింగ్‌తో పాటు ఉచిత భోజనం అలాగే పాఠ్య పుస్తకాలు పలు సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాని కోరారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే జగదీశ్వరి, ఎమ్మెల్యేలు జయకృష్ణ, విజచయంద్ర తదితరు పాల్గొన్నారు.

# మార్చి నెలాఖరు నాటికి ఆసుపత్రి పనులు పూర్తి కావాలి : ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి శ్రీనివాస్

గజపతినగరం, డిసెంబరు 2 ప్రభాతవార్త



గజపతినగరం ఏరియా ఆసుపత్రి వంద పడకల భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి, మార్చి నెలాఖరు నాటికి అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ఎంఎస్ ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం ఆయన ఆసుపత్రి భవన నిర్మాణ పనులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని అన్నారు. ఈ కొత్త భవనాల్లో మార్చి నెలాఖరుకల్లా వైద్య సేవలు అందాలని అన్నారు. అవసరమైన మేరకు వైద్యులు అందుబాటులో ఉన్నా భవనాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితి నిప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిలిచిన పనులకునిధులు మంజూరుచేయించి పునఃప్రారంభించామని అన్నారు నిధులు మంజూరు కాకపోయినా, రోగుల అవసరార్థం గుత్తేదారు కోటిన్నర రూపాయిలతో ఒక బ్లాక్ ను త్వరిత గతిన పూర్తిచేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రి భవనాల కన్నా ముందుగా గజపతినగరం ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గుత్తేదారు ఆహ్లాదకర వాతావరణం కల్పించే విధంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ముందుగా మార్చురి, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

### డిఇఇ పై మంత్రి ఆగ్రహం

ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎపి వైద్య విధాన పరిషత్ డిఇఇ నరేంద్ర నాథ్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ సమస్యపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌దృష్టికి తీసుకువెళ్లగా, ఈ విషయమై నరేంద్రనాథ్ రెడ్డి ని మంత్రి కొండపల్లి ప్రశ్నించారు. ఇందుకు బదులుగా ఆయన పలు కారణాలు చెప్పగా విద్యుత్ పనులు కూడా కాంట్రాక్ట్ పనిలో భాగమేనని, మీకు బాధ్యత లేదా అంటూ మండిపడ్డారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఆ పనులు సక్రమంగా జరిగేటట్లు చూడాలని డిఇఇని ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, ఎన్‌సిసి సంస్థ కాంట్రాక్టర్ శ్రీనివాస్, మాజీ జెడ్‌పిటిసి మక్కువ శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పివివి గోపాలరాజు, సర్పంచ్ నరవ కొండమ్మ, నాయకులు వైకుంఠం ప్రదీప్‌కుమార్, శీరంరెడ్డి రామ్‌కుమార్, పాల్గొన్నారు.

# పలు జాగ్రత్తలతో వరి పంట నష్టనివారణ : వ్యవసాయ శాఖ ఎడి మహారాజన్

గజపతినగరం, డిసెంబరు 2 ప్రభాతవార్త



వర్షాలు కురుస్తున్న నేపద్యంలో పండిన వరి చేనును, కోసిన వరి చేనును పరిరక్షించుకునేందుకు రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కె.మహరాజన్ అన్నారు. తద్వారా పంట నష్టాన్ని నివారించుకోవాలని అన్నారు. కోసిన పూర్తిగా ఆరని పనలను తుపాను వాతావరణ నేపథ్యంలో కుప్పలు వేసినప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్ప వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చని అన్నారు. కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లయితే గింజ మొలకెత్తకుండా ఉండడానికి లీటర్ నీటికి 50 గ్రాముల వంతున కల్లు ఉప్పు కలుపుకుని ఉప్పు ద్రావనం పనలపై పడే విధంగా పిచికారీ చేయాలని ఆయన సూచించారు. ఒక వేళ పొలంలో నీరు నిలిచిఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకుని విడగొట్టి ఉప్పుద్రావణం చల్లుకోవాలని అన్నారు. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి నూర్చుకోవాలని ఆయన సూచించారు. కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాని అన్నారు. నూర్చిన ధాన్యం 2.3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పలల్లో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి చెడు వాసన వస్తుందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలిపి ధాన్యం పోగు పెట్టడం వల్ల మొలకెత్తకుండా చెడిపోకుండా నివారించుకోవచ్చని అన్నారు. ఎండ కాసిన తర్వాత ధాన్యాన్ని ఎండబోసి తూర్పార బట్టి నిల్వ చేసుకోవాలని అన్నారు.

## ప్రభుత్వ అటవీ శాఖ అధికారుల కార్తీక వన సమారాధన



కంచిలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ అధికారులు వనసమారాధన కార్యక్రమం కాశీబుగ్గ, మందస అటవీ పరిధిలోని అధికారులు సోమవారం సీతయ్యఫౌండేషన్ వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ మేరకు అక్కడ ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధులు, నిరుపేద విద్యార్థులతో అటవీశాఖ సిబ్బంది సామూహిక వన భోజన కార్యక్రమం చేపడుతూ వనసమారాధన కార్యక్రమంలో ఉసిరి, మారేడు, వేప, తులసి మొదలై ఔషద మొక్కలు వాటి ఉపయోగాలు మరియు కార్తీక వన సమారాధన వలన ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని వనసమారాధన ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ అటవీ పరిధి అధికారి ఎ.మురళీకృష్ణంనాయుడు, డిప్యూటీ ఆర్.ఓ మందస ఐ.రాము, బీటు అధికారులు వెంకటేష్, లక్ష్మణమూర్తి, దుర్గాదేవి, భానుమూర్తి, జోగారావు, సురేష్ పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న కనకాద్రి చెరువు... ముక్కు మూసుకుని వెళ్తున్న ప్రజలు

### -చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు



ప్రభాతవార్త-ఆముదాలవలస :

ఆముదాలవలస పట్టణ ప్రధాన రహదారికి ఆనించి ఉన్న కనకాద్రి చెరువు కంపు కొడుతుందని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. కనకాద్రి చెరువు మొత్తం కొందరు ఆక్రమించుకుని ఇల్లు నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణమండపాలు నిర్మించడంతో కనకాద్రి చెరువు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇళ్ల నుంచి వచ్చిన మురికినీరును ఈ కనకాద్రి చెరువులో కలుషితం అవ్వడం వల్ల ఈ చెరువు నుంచి దుర్వాసన వచ్చి ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందని పట్టణ ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. కనకాద్రి చెరువుకు అనుసరించి ఆర్టీసీ కాంప్లెక్స్ ఉండటం వల్ల ప్రయాణీకులు, విద్యార్థులు ఆ కాంప్లెక్స్‌లోనే ఉండటం వల్ల ఈ దుర్వాసన వల్ల చాలా మంది ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కనకాంద్రి చెరువులో కలవడం వల్ల మరియు చేపలు పట్టేవారు ఈ చెరువులో కోడి మలవిసర్జనతో కూడిన రసాయనిక ఎరువులు చెరువులో కలపడం వల్ల ఈ దుర్వాసన వస్తుంది ఈ చెరువులో చేపలు వేసేవారు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఈ కంపు వలన ప్రజలు జ్వరాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భాయాందోళన చెందుతున్నారు. గతంలో ఆర్టీసీ సిబ్బంది కనకాద్రి చెరువు కంపు కొడుతుందని ప్రయాణీకులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అప్పట్లో 'ప్రభాతవార్త'లో కథనం ప్రచురించడంతో మున్సిపల్ అధికారులు వచ్చి తూతూ మంత్రంగా పనులు చేపట్టి మమ అనిపించి వెళ్లిపోయారని ప్రయాణీకులతో పాటు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అప్పటి నుంచి కంపు తగ్గుతుందని భావించిన పట్టణ వాసులకు కంపు మరింత ఎక్కువైందని ఏ మాత్రం తగ్గలేదని పట్టణ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు కూడా ఎక్కువ సేపు ఆపాలంటే భయమేస్తుందని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. వీరితో పాటు రైల్వే ప్రయాణీకులు ఆముదాలవలస పట్టణంలో వచ్చిన వెంటనే దుర్వాసనతో ముక్కు మూసుకుని వెళ్లవల్సి వస్తుందని రైల్వే ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. కనకాద్రి చెరువుకు అనుసరించి అన్నా క్యాంటీన్ ఉండటం వల్ల భోజనానికి వచ్చిన వారు కూడా ముక్కు మూసుకుని భోజనం చేయవల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీరితో పాటు ఆ సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ కంపు నుంచి విముక్తి కలిగించి ఆముదాలవలస పట్టణాన్ని అందాల నగరంగా తీర్చిదిద్దాలని పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## డిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన హేమలత

వీరఘట్టం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



జిల్లా రెవెన్యూ అధికారిగా కె.హేమలత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబికను మర్యాదపూర్వకంగా కలిశారు. హేమలత గతంలో పార్వతిపురం, పాలకొండ, విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్‌డిఓ) పని చేశారు. గత ఎన్నికల్లో పార్వతీపురం రిటర్నింగ్ అధికారిగా ఎంతో చక్కగా పని చేసి అందరి ప్రశంసలు పొందారు. హేమలత జిల్లా రెవెన్యూ అధికారిగా నియామకం పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అభినందనలు తెలియజేస్తూ జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.10వేలు వితరణ



కోటబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

కోటబొమ్మాళి మండల కేంద్రంలో గల తెలుగుదేశం కార్యాలయం ఆవరణలో పేదల కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు టెక్కలి మండలం తిర్లంగి గ్రామానికి చెందిన గండేటి గౌతమి ప్రసాద్‌లు సోమవారం రూ.10వేలును వితరణగా అందజేశారు. తన కుమార్తె రాగ సంహిత పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు రూ.5లకే భోజనం అందించే నేపథ్యంలో రూ.10వేలును అందజేశానని ఆయన తెలిపారు. ఈ మొత్తాన్ని అన్నా క్యాంటీన్ నిర్వాహకులు లాడి శ్రీనివాస్‌కు అందజేశారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -తడిచిన ధాన్యాన్ని మద్ధతు ధరకే కొనుగోలు చేయాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



ఫెంగల్ తుపాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఫెంగల్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వరిచేలు నేలనంటాయి. రైతు ఆరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి ఏదో రూపంలో రైతు నడ్డి విరుస్తుంది. దీంతో తాము పండించిన పంటను ఒబ్బిడి చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. మండలంలోని గంగరాం, లఖందిడ్డి, యలమంచిలి, హరిశ్చంద్రపురం, చీపుర్లపాడు, ఎత్తురాళ్లపాడు, నిమ్మాడ తదితర గ్రామాల్లో సుమారు 1500 ఎకరాల పైనే వరి పంట నీటిలో నానుతోంది. వర్షం నీరు ముందుకుపోయే పరిస్థితి లేకపోవడంతో వరి చేలు కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పలువురు రైతులు పొలాల్లో తడిచిన వరి చేనును రైతులు గట్లుపై వేసి ఆరబెడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలులో తేమశాతం, నిబంధనలు సడలించాలని, తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

## ఆసుపత్రిలో ఇక నుంచి రోగులకు ఉచిత భోజనం




కోటబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఇక నుంచి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచిత భోజన సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఆయన సోమవారం రోగులకు ఉచిత భోజన పథకాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పొన్నాడ గణేష్‌తో కలిసి ప్రారంభించించి రోగులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నా క్యాంటీన్‌ల ద్వారా కాకుండా సామాజిక ఆసుపత్రిల ద్వారా రోగులకు ఉచిత భోజనం అందిస్తుందన్నారు. అలాగే సంబంధిత గుత్తేదారు అనపాన శ్రీనివాసరావు రోగులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఆయన సూచించారు. దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, దేశం నేతలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, దేవాది సింహాద్రమ్మ, మక్క లక్ష్మణరావు, కోరాడ గోవిందరావు, ముత్తురాజు పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ 'నర్తు'

కవిటి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



కవిటి డయాలసిస్ సెంటర్‌ను ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కవిటి కిడ్నీ డయాలసిస్ సెంటర్‌లో 19 యూనిట్లు ఉన్నాయి. ప్రతి రోజు 60 మందిని డయాలసిస్ చేస్తున్నామని మరియు 80 మంది వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారని తద్వారా రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్సీతో తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి డయాలసిస్ యూనిట్లును పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పలు నిర్మాణాలకు శంకుస్థాపన



హిరమండలం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

హిరమండలం, పాతపట్నం మండలాల్లో కేజీబీవీ స్కూల్‌లో లైబ్రరీ, కంప్యూటర్ గదుల నిర్మాణానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ క్షేత్రస్థాయి అధికారిపై విచారణ

కంచిలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



కంచిలి మండలం సామంత రామచంద్రాపురం ఉపాధిహామీ క్షేత్రస్థాయి అధికారిపై ఉపాధిహామీ అధికారులు విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన కొందరు ఉపాధి పనులపై క్షేత్రస్థాయి అధికారిపై ఫిర్యాదు చేయడంతో ఏపీడీ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ గస్య ధనుంజయరావు విచారణ చేపట్టి వివరాలు నమోదు చేసుకున్నారు.



## చినుకు పడితే చిత్తడే!

### -రాజాం రేషన్ స్టాక్ పాయింట్ రోడ్డు దుస్థితి

రాజాం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రాజాం-బొబ్బిలి రోడ్డులో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ స్టాక్ పాయింట్‌కి వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. చినుకు పడితే స్టాక్ పాయింట్ అంతా బురదమయంగా మారడంతో అటుగా వెళ్లే వాహనాలు, రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ స్టాక్ పాయింట్ నుంచి సుమారుగా 120 రేషన్ డిపోలకు సరుకులు పంపిణీ జరుగుతుంది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఈ బురద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కార్యాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు కోరుతున్నారు.

## ఆసుపత్రి నిర్మాణ పనుల్లో రాజీ పడకండి : ఎమ్మెల్యే 'నిమ్మక'

సీతంపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త



సీతంపేటలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బ్లడ్ బ్యాంకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుంచి సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి కోసం ఎవరూ ముందుకు రావడం లేదని అలాంటి వారు ఎవరైనా సహాయం కోరితే తాను పార్టీలకు అతీతంగా సహాయం చేయడానికి సహకరిస్తానని ఆయన తెలిపారు. అదే విధంగా సీతంపేటలో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బంది కొరత లేకుండా ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు అయ్యే విధంగా చూడాలన్నారు. రోగులకు అందజేసే మెనూ నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు. సీతంపేట ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రం సదరం కేంద్రం అందుబాటులో ఉన్నాయని వీటిని రోగులు సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఎమర్జెన్సీ కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ ఉష, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మనోజ్‌కుమార్, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 53 వినతులు



సీతంపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిధిలోని గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలను సమర్పించారు. సీతంపేట మండలం కుంబి గ్రామానికి చెందిన కూరంగి రామారావు వ్యవసాయ పైపులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. నల్లరాయిగూడ గ్రామానికి చెందిన బి.నూకయ్య గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నబాబు, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈఓ నారాయుడు, జీసిసి మేనేజర్ దాసరి కృష్ణ, ఏపీడీ సన్యాసిరావు, ట్రాన్స్‌కో డీఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియం బ్రాండ్స్ వైపు ఆసక్తి

టెక్కలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ప్రీమియం బ్రాండ్స్ వైపు వినియోగదారులు ఆసక్తి కనబరుస్తున్నారని ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సీఈఓ సంజిత్ పద్ది తెలిపారు. ప్రీమియం సెగ్మెంట్ వృద్ధి ఇంజిన్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది పెరుగుతున్న ఆదాయం, గ్లోబల్ ఎక్స్‌పోజర్లు, వినియోగదారుల అభిరుచులలో మార్పుల వల్ల జరుగుతుందన్నారు. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ పరిశ్రమ విలువ 52.4 బిలియన్ డాలర్లు కాగా జాతీయ జీడీపీలో దాదాపు రెండు శాతం వాటాను కలిగి ఉందన్నారు. వార్షికంగా సుమారురూ.3.4 లక్షల కోట్లు పన్ను ఆదాయాన్ని అందిస్తుందని తెలిపారు. 2019-2023 కాలంలో 2.6 శాతం సీఏజీఆర్ వృద్ధి సాధించినప్పటికీ, ప్రీమియం సెగ్మెంట్ మాత్రం డబుల్ డిజిట్ వృద్ధితో దూసుకుపోయిందని తెలిపారు. 2019లో 42 శాతం మార్కెట్ వాటా ఉన్న ఈ సెగ్మెంట్, 2023 నాటికి దాదాపు 49 శాతం మార్కెట్‌ను ఆక్రమించిందన్నారు.


## ఏపీ టెక్నిషియన్ కోర్సుకు ఉచిత శిక్షణ

ఆముదాలవలస, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఆముదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఉపాధి కోర్సులు నేర్పబడునని నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీల్డ్ టెక్నీషియన్ అండ్ ఎయిర్ కండిషనర్ (ఏసీ టెక్నీషియన్) కోర్సుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టెన్త్‌క్లాస్, డిగ్రీ, బీటెక్ అర్హులని, 18 నుంచి 30 ఏళ్ల లోపు వయస్సు కలిగిన యువకులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సుకు 6 నెలల పాటు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు 7569077449 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## ప్రజా ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలి

శ్రీకాకుళం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



ప్రజా ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలని, ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులను చట్ట ప్రకారం పూర్తిస్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని, త్వరితగతిన చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ప్రజల నుంచి 50 ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియపర్చి చట్ట ప్రకారం చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ మేరకు నడవలేని వృద్ధులు, వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ వెళ్లి వారి సమస్యలు తీసుకుని సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపిస్తానని భరోసా కల్పించారు.

## ఏరియా ఆసుపత్రి నూతన కమిటీ ఎన్నిక

సీతంపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సీతంపేట ఏరియా ఆసుపత్రి కమిటీని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ నియమించారు. మెంబర్లుగా వి.నాగేష్, నిమ్మక చంద్రరావు, బిడ్డక సంధ్యారాణిలను నియమించారు. ఆసుపత్రి అభివృద్ధికి కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని స్పష్టం చేశారు.


# శ్రీకాకుళం వార్త




## బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా జన్మదిన వేడుకలు

రేగిడి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షులు మరియు కేంద్రమంత్రి జగత్ ప్రకాష్ నడ్డా జన్మదినోత్సవం సందర్భంగా విజయనగరం పార్లమెంటరీ జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు మిత్తిరెడ్డి మధుసూదనరావు తన స్వగ్రామం రాజాం సారధి 6వ వార్డులో కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి జేపీ నడ్డా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగిందని 'ప్రభాతవార్త'కు తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులు మధుసూదనరావు మాట్లాడుతూ జేపీ నడ్డా సున్నితమైన వ్యక్తిత్వం, అంకితభావం, తన కర్తవ్య దీక్షతో కార్యనిర్వహణ దక్షతతో నిరంతరం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. తన ఆలోచనలతో దేశంలో అనేక రాష్ట్రాల్లో బిజెపి స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, మరికొన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో కలిసి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నాయకత్వానికి నిదర్శనం అన్నారు. కావున ప్రతి బిజెపి క్రియాశీలక కార్యకర్త నడ్డాను స్ఫూర్తిగా తీసుకుని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

## బాలికల సంరక్షణపై అవగాహన



కంచిలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమం మరియు సాధికారక అధికారిణి మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు కంచిలి రైల్వేస్టేషన్‌లో సోమవారం చైల్డ్ హెల్ప్ డెస్క్ టీం ప్లాట్‌ఫామ్‌లో పాసింజర్స్ మరియు ఆకర్స్, వెండర్స్‌లకు బాలికల రక్షణ గురించి, బాలలపై జరిగే లైంగిక దాడుల నిర్మూలన గురించి, బాలికల అక్రమ రవాణా గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎక్కడైనా ఎప్పుడైనా 0 నుంచి 18 సంవత్సరాల్లోపు ఉండే బాలబాలికలకు రక్షణ మరియు సంరక్షణ అవసరమైన ఎడల 1098కు సమాచారం అందించగలరని తెలిపారు. అలాగే బాలల హక్కులను కాపాడి వారిని సంరక్షించుటకు సభ్యులందరం కృషి చేయాలని చెప్పారు. బాలల రక్షణ, సరంక్షణ అవసరమైనచో తక్షణమే 1098కు సమాచారం అందించాలని తెలియజేశారు. తప్పిపోయిన బాలలు, ఇంటి నుంచి పారిపోయిన బాలలు కనిపిస్తే 1098కు సమాచారం అందించాలని కోరారు. అలాగే కంచిలి నుంచి పలాస వరకు ట్రైన్‌లో ఔట్‌రీచ్ చేయడం జరిగింది. చైల్డ్ హెల్ప్ డెస్క్ సూపర్‌వైజర్ ఆర్.జాస్మిన్‌కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశోక్ వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



మండలం కొఠారి గ్రామానికి చెందిన పాలేపు అగంధరావు (77) అనే వృద్ధుడిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు చెందిన ప్రభుత్వ వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. కొఠారికి చెందిన మాజీ ఎఎంసీ చైర్మన్ సాడి సహదేవరెడ్డి అన్నయ్య తాడి జోగారావు కుమార్తె నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తుండగా విప్ హోదాలో ప్రభుత్వం ఇచ్చిన కారు ఢీకొనడంతో అగంధరావుకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అదే కారులో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు దివ్యాంగుడు. కళ్లు సరిగా కనిపించవని, బస్టాండ్ వద్ద ఉంటూ గ్రామస్తులు పెట్టే ఆహారం తీసుకుని జీవిస్తుంటాడని స్థానికులు తెలిపారు. బెల్లుపడ కాలనీకి చెందిన పాలేపు దివాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ ప్రగడ మణివెంకట రాంప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై శ్రీనివాసరావు చెప్పారు. ఎమ్మెల్యే అశోక్ సోమవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా నిర్మించిన కృష్ణతేజ ఫంక్షన్ హాలును ప్రారంభించి తిరిగి వెళ్తుండగా ఈ సంఘటన చోటు చేసుకోవడం విచారకరం.

## ఫంక్షన్ హాళ్లల్లో మెరుగైన వసతులు కల్పించాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లల్లో వినియోగదారులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ కోరారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా నిర్మించిన కృష్ణతేజ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఇచ్ఛాపురం లాంటి ప్రాంతంలో అధునాతన సదుపాయాలతో ఫంక్షన్ హాల్ నిర్మించి ప్రజలకు అందుబాటు ధరల్లో ఉంచడం శుభపరిణామమని అన్నారు. రాజకీయపార్టీల కార్యక్రమాలకు సరైన వేదికలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇటువంటి ఫంక్షన్ హాళ్లు ఆ లోటును భర్తీ చేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, నిర్వాహకులు సాహుకారి లక్ష్మి, సాహుకారి భానుతేజ (రిక్కి), హిమబిందు, కాళ్ల దిలీప్‌యాదవ్, నందికి జాని, తెలుకల శ్రీనివాస్‌సాహు, సాలిన ఢిల్లీ, సుభాష్ రౌళో, తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్రసోపాధ్యాయులు 'కుదమ'కు భీమిలి కళాసాహితి సత్కారం

కొత్తూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పాతపొన్నుటూరు పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పని చేస్తున్న కుదమ తిరుమలరావును భీమునిపట్నం కళాసాహితి ఘనంగా సత్కరించింది. భీమునిపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో తిరుమలరావు పాల్గొని సాహిత్య అంశాలను పాలుపంచుకున్నారు. అనంతరం తిరుమలరావును అభినందిస్తూ కళాసాహితి అధ్యక్షులు పి.ఆర్.పి.వర్మ, ప్రధాన కార్యదర్శి ఎ.సన్యాసిరాజు, కోశాధికారి కాళ్ల సన్యాసిరావు, ఉపాధ్యక్షులు ఎం.కోటయ్య తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ 38 ఏళ్ల క్రితం భీమునిపట్నంలో తిరుమలరావు ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ గావించారని, ప్రభుత్వ ఉద్యోగిగా నియామకం పొందిన అనంతరం విద్యార్థులకు గుణాత్మక విద్యను అందజేస్తూ జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని పొంది గర్వకారణంగా నిలిచారని అన్నారు. అదనపు సమయాల్లో రచయితగా, చిత్రకారునిగా, గాయకునిగా, నటునిగా సమాజ సేవకునిగా నిరంతరం కృషి చేస్తూ ఆయన పెక్కు సత్ఫలితాలను సాధించుట అభినందనీయమని వారంతా కొనియాడారు. అనంతరం భీమునిపట్నంలో గల పలు పర్యాటక ప్రాంతాలను ప్రత్యేక బస్సులో రచయితలందరికీ సందర్శన గావించారు. గైడ్స్‌గా ఎ.కిశోర్, పి.శ్రీనివాసరావులు వ్యవహరించి ఆ ప్రదేశాల విశిష్టతలను రచయితలందరికీ వివరించారు. బస్సులోను, సభా వేదికపైన తిరుమలరావు ప్రత్యేక గీతాలను ఆలపించి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ అందరి మన్ననలు పొందడం విశేషం.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలి: జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

వీరఘట్టం, డిసెంబర్ 2 ప్రభాతవార్త



జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం కావాలని, ప్రక్రియ సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి సబ్ కలెక్టర్లు, మండల అధికారులతో ధాన్యం కొనుగోలు, పీజీఆర్ఎస్, ఇతర అంశాలపై జేసీ ఎస్.ఎస్. శోభికతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు బాగానే జరుగుతున్నప్పటికీ కొనుగోళ్లు మరింత వేగవంతం కావాలని, ఇందులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులపై నాణ్యమైన పరిష్కారం చూపాలని, వచ్చిన ప్రతి ధరఖాస్తుకు ఎండార్స్‌మెంట్ ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో వువా (వాటర్ యూజర్స్ అసోసియేషన్) ఎన్నికలకు సంబంధించి ఓటర్ జాబితాలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ నెల 5న జాబితా ప్రచురణ కావాలని, 6న గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులు పాల్గొనేలా చేయాలని, పోలింగ్ స్టేషన్లును ముందుగా సిద్ధం చేసుకుని ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. తహశీల్దార్లు నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి ఎస్.కృష్ణ, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, డీ.ఆర్.డి.ఏ పీడీ వై.సత్యం నాయుడు, జిల్లా మత్స్యశాఖాధికారి వి.తిరుపతయ్య, జిల్లా ఉద్యానవన శాఖాధికారి కె.ఎస్.వరప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఓ.ప్రభాకరరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.తిరుమలనాయుడు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

3-12 pg 9.qxd:3-12 pg 9.qxd 1/1/02 6:20 AM Page 1



# గుండెను కాపాడుకోవాలంటే..



మన శరీరంలో ముఖ్యమైన భాగం గుండె. చాలా సున్నితమైన ఈ విషయాన్ని ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి. కానీ, మారుతోన్న జీవనశైలిలో గుండె సంబంధిత సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరం. ప్రత్యేకించి మహిళలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నెలసరి సమస్యలను తగ్గించుకోవడం, పీసీఓఎస్ ను అదుపు చేయడంతో పాటు వైద్యం కూడా తీసుకోవాలంటున్నారు నిపుణులు.

వ్యాయామం ఎలాంటి సమస్యకైనా విరుగుడుగా పనిచేస్తుంది. ఎక్సర్సైజ్ చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తక్కువని కొన్ని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. అందుకే క్రమం తప్పకుండా వర్కవుట్ను రొటీన్‌లో భాగం చేసుకోవడం మంచిది. రోజూ కనీసం పది వేల అడుగులు వేయడం, మెట్లెక్కడం, భోజనం తర్వాత కాసేపు నడవడం.. ఇలా శరీరానికి కాస్త శ్రమ కలిగిస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

- గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం కూడా కీలకమే. ఈ కావలసిన ఎత్తును బట్టి ఎంత బరువు (బీఎంఐ) ఉండాలో నిర్ధారించుకోవాలి. మీ బీఎంఐ ఎంతో తెలుసుకొని.. బరువు పెరగాలా, తగ్గాలా, దాని కోసం ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి?. ఎలాంటి వ్యాయామాలు చేయాలి? వంటి విషయాలన్నీ నిపుణులను అడిగి తెలుసుకుంటే మంచిది. ఇలా బీఎంఐని అదుపులో ఉంచుకోవడం వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుంది
- రక్తంలో చక్కెర స్థాయిలు, బీపీ పరీక్ష చేయించుకోవడం వల్ల ఏమైనా హెచ్చు తగ్గులుంటే డాక్టర్ సలహా మేరకు వాటిని అదుపు చేసుకోవచ్చు.
- చిరుతిండ్లు, నూనె సంబంధిత పదార్థాలంటే ఎవరికైనా ఇష్టమే! కానీ వాటిని అమితంగా తీసుకుంటే మాత్రం బరువు పెరిగిపోయి గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఇలాంటి ఆహార పదార్థాలను పూర్తిగా తీసుకోవడం లేదా వీటిని పూర్తిగా పక్కన పెట్టడం మంచిదట.
- శరీరానికి తగిన పని చెప్పకుండా గంటల తరబడి ఒకేచోట కూర్చుండిపోయే వారిలో గుండె జబ్బులు, మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి శరీరానికి తగినంత వ్యాయామం అందేలా జాగ్రత్తపడాలి.
- మానసిక సమస్యలు కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ధ్యానం, యోగా, శ్వాస సంబంధిత వ్యాయామాలు సహకరిస్తాయి. ఇలా మనం తీసుకునే జాగ్రత్తలన్నీ గుండె ఆరోగ్యాన్ని అందించడమే కాదు.. ప్రత్యుత్పత్తి వ్యవస్థలో లోపాలు, నెలసరి సమస్యలు, ఇతర అనారోగ్యాల నుంచి కూడా విముక్తి కలిగిస్తుంది. కాబట్టి వీటిని గుర్తుపెట్టుకొని పాటిస్తే గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు. ◻

# పచ్చదనాన్ని పెంచే ప్రయత్నం చేస్తూ..



**ఆ ఊరు చుట్టుపక్కల.... మంజుల అంటే ఎవరూ గుర్తుపట్టలేకపోవచ్చు. కానీ, మొక్కల మంజుల అంటే చిన్నా, పెద్ద ఎవరైనా ఆమె గురించి చెబుతారు. ఇష్టంగా తాను వేల మొక్కల్ని పెంచడమే కాదు... మరెంతో మందిలోనూ స్ఫూర్తిని నింపి ఆ దిశగా నడిపిస్తున్నారు. అంగన్వాడీ టీచర్‌గా తన బాధ్యతల్ని నిర్వర్తిస్తూనే అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.**

మాది నెల్లూరు జిల్లా గంగపట్నం. మొక్కలపై ప్రేమ ఎప్పుడు పుట్టిందో స్పష్టంగా చెప్పలేను కానీ.... చిన్నప్పుడే మొదలైంది. ఆరో తరగతి నుంచే స్నేహితులకు మొక్కలు ఇవ్వడం, నా దగ్గర లేనివాటిని వారి నుంచి తీసుకోవడం అలవాటైంది. ఆ ఇష్టం నాతోపాటు పెరిగి పెద్దదయ్యింది. నా పెళ్లయ్యాక కొన్నాళ్లు అద్దె ఇంట్లో ఉన్నాం. అక్కడ పెంచేందుకు స్థలం లేకున్నా కుండీల్లో నాట. అయితే, తరవాత మరో ఇంటికి వెళ్లాల్సి వచ్చినప్పుడు చాలా ఇబ్బంది పడ్డా. దాన్ని నాన్న గమనించారు. నాకోసం పెరటితోట ఏర్పాటు చేసుకునేలా ఇల్లు కొన్నారు. దాంతో నాకు రెక్కలొచ్చినంత సంతోషం కలిగింది. దాన్ని నా ఊహకు తగ్గట్లు అందమైన బృందావనంగా ఏర్పాటు చేసుకున్నాను. ఈ తోటకు నాన్న గుడి రామకృష్ణారెడ్డి(జీఆర్కే గార్డెన్) అని పెట్టా. దశల వారీగా 520చ. గజాల విస్తీర్ణంలో సుమారు 3000 రకాలను నాటేశా.

**అరుదైన రకాలెన్నో....**తోటపనిపై ఇష్టం, లాక్డౌన్‌లో దొరికిన ఖాళీ సమయం, యూట్యూబ్ వీడియోల ఫలితంగా మిద్దె తోటనూ ఏర్పాటు చేశా. ఇప్పుడు నా పెరట్లో అంగుళం తొట్టె నుంచి 100 లీటర్ల డ్రమ్ వరకూ 1000కి పైగా కుండీలు ఉన్నాయి. వాటిల్లో కూరగాయలు, పూల మొక్కలు, లతలు, బోన్సాయ్ వృక్షాలు, సక్యులెంట్స్‌తో పాటు... పండ్లలో సుమారు 100 రకాలు పెంచుతున్నారు. ఇక, రుద్రాక్ష మిరియాలు, ఆల్ స్పైస్, చెర్రీ, జామ, నేరేడుల్లో వైవిధ్యమైన రకాలు, రామలక్ష్మణహనుమ ఫలాలు, ఆలివ్, మిల్క్ ఫ్రూట్, అవకాడో వంటి ప్రత్యేక దేశీ, విదేశీ రకాలు ఉన్నాయి. గుడికి, బడికి, ఫంక్షన్.... ఇలా ఎక్కడికి ఏ పని మీద వెళ్లినా వెంట ఓ మొక్కని తీసుకెళ్తా. బ్యాగులో లంచ్ బాక్సు లేకున్నా... వెంట ఓ మొక్క మాత్రం ఉండాల్సిందే. మాకు భౌతికంగా దూరమైన నాన్న జ్ఞాపకంగా ఓ మామిడి చెట్టుని నాట. అందులోనే ఆయన్ని చూసుకుంటా. అది కూడా నాన్నలాగే నీడనిస్తూ, తియ్యటి పండ్లను ఇస్తుంది. ప్రేమతో పలకరిస్తుంది. మొక్కలు పెంచాలంటే కోరిక మాత్రమే కాదు సహనం, సహకారం కూడా అవసరం. ఈ మొక్కల పర్యవేక్షణలో అమ్మ సుగుణమ్మ సాయం ఎంతో, మావారు, మా అమ్మాయి కూడా నా అభిరుచికి తోడ్పాటునిచ్చేవారే.

**అవగాహన కల్పిస్తూ...** అయితే, ఇలా పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య సంరక్షణకు నేను మాత్రమే కృషిచేస్తే సరిపోదనిపించింది. అందుకే, గత పదిహేనేళ్లుగా అందరికీ అవగాహన కల్పిస్తూ పచ్చదనాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాను. వృత్తిరీత్యా అంగన్వాడీ టీచర్ని. ఇందుకూరు మండలంలో పనిచేస్తున్నారు. ఈ బడికి వచ్చే పిల్లలతో అంగన్‌వాడీ కేంద్ర ప్రాంగణంలో మొక్కలు నాటడం పరిపాటి అయితే, ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ నాతోటి టీచర్లకు మరింత అవగాహన కల్పిస్తున్నా. వీటి పెంపకంతో వచ్చే పండ్లూ, కాయలు, కూరగాయలు పిల్లలకు అందుతాయి. మొక్కల పెంపకంమీద ఆసక్తి, అభిరుచి ఉన్నవారంతా... నెల్లూరు మిద్దె తోటలు పేరుతో వాట్సాప్, ఫేస్ బుక్ బృందాల్లో సభ్యులుగా ఉన్నారు. రెండేళ్ల క్రితం నేనూ అందులో చేరా. అనతి కాలంలోనే కీలక సభ్యురాలిగానూ మారా అప్పటి నుంచి తరచూ సమావేశాలు నిర్వహించడం, కొత్త మొక్కల పరిచయం, విత్తనాలు పంచుకోవడం, పెంపకంలో ఏ సమస్యలు వంటివెన్నో చర్చిస్తూ ఔత్సాహికుల ను ప్రోత్సహిస్తున్నాం. స్థలం లేకున్నా సులువుగా మొక్కల్ని పెంచడం ఎలానో చెబుతాం. సేంద్రియ మందులూ, వినియోగంపై అవగాహన కల్పిస్తాం. అంతేకాదు. నూతన గృహప్రవేశ వేడుకలు చేసినట్లే... సభ్యులంతా కలిసి తల ఒక మొక్కను తీసుకెళ్లి.. ఆసక్తి ఉన్నవారింట్లో నూతన మిద్దె తోట ప్రారంభోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఒకరికొకరం తోడ్పాటునిస్తూ సాగుత ఇంటి, మిద్దెతోటలపై ఆసక్తి చూపుతున్న మహిళల సంఖ్య పెరిగింది.

**పురస్కారాలు....**మొక్కల సంరక్షణ అంటే పసిపిల్లల్ని సాకినట్లే బోలెడంత ఖర్చు ఎందుకు అంటుంటారు. చాలా మంది. ఇంట్లో వాడే పండ్లూ, కూరగాయలు మా తోటలోనివే ఇవి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం. దీనివల్ల అనారోగ్య సమస్యలకు వెచ్చించేలా ఆదా చేస్తున్నట్లే కదా, మిద్దెతోటల పెంపకంలో రాణిస్తున్నందుకు రైతునేస్తం ఫౌండేషన్ శ్రీ తుమ్మేటి రఘోత్తం రెడ్డి పేరుతో పురస్కారం అందించింది ఈ ఏడాది మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించిన తెలుగు పల్లెలకు వెలుగు దివ్వెలు పుస్తకంలో ఇక నా కథకూ చోటు దక్కింది. అన్నీ నాకు రెట్టింపు ఉత్సాహాన్నిస్తున్నాయి. ◻

# కొబ్బరి పీచు పారేస్తున్నారా ?



కొబ్బరికాయలతోపాటే వచ్చే పీచుని పారేస్తున్నారా? పాత్రలు తోమడానికి స్టీల్ స్క్రబ్బర్ కన్నా కొబ్బరి మీచు సౌకర్యంగా ఉంటుంది. ప్లాస్టిక్ స్క్రబ్బర్‌తో పోలిస్తే పర్యావరణహితం కూడా.

- ఇత్తడి పాత్రలో కొబ్బరి పీచును ప్రొట్టులా చేసి వేసి అందులో కొద్దిగా కర్పూరం వేసి మండిస్తే ఇంట్లో దుదర్వాసనలు దూరమవుతాయి. దోమల బెడద కూడా ఉండదు.
- నరిసిన జుట్టుకు ఇది డైలా కూడా ఉపయోగపడుతుంది. ఒక పాత్రలో కొబ్బరి పీచు వేసి నల్లగా మరేంతవరకూ వేయించుకోవాలి. తర్వాత దాన్ని మెత్తగా పొడిగా చేసుకుని అందులో కొబ్బరి నూనె ఆవనూనె వేసి పేస్ట్‌గా చేసుకుని రంగు మారుతుంది.
- కొంతమంది ఆర్థరైటిస్ కారణంగా బాధపడుతుంటారు. అలాంటి వారికి కొబ్బరి ఔషధంలా పనిచేస్తుంది. ఈ పీచుతో టీ తయారు చేసుకొని తాగడం వల్ల దీనిలో ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పులను నయం చేస్తాయి. ◻

# పిల్లల బొమ్మలు పరిశుభ్రంగా..

పాపాయి పుట్టిందనగానే... తనకోసం బోలెడు బొమ్మలు తెచ్చేస్తాం. ఖరీదైన లోషన్లూ, క్రీములు కొని రాస్తాం. జ్యూసు, పాలు, నీళ్లు... తాగడానికి ప్రత్యేకంగా సీసాలు పెడతాం. అంతా బాగుంది కానీ, అన్నీ మంచివేనా? అంటే కాదనే చెబుతున్నాయి పలు అధ్యయనాలు. ఇవన్నీ హానికారక రసాయనాలతో తయారవుతున్నాయనీ, పసివాళ్లకు హానిచేస్తాయనీ వైద్యులూ హెచ్చరిస్తున్నారు.



డైపర్లు, టాల్కం పౌడర్లూ మినహాయింపు కాదు. ఏ వస్తువైనా కొనేటప్పుడే లేబుల్ని సరిచూసుకోవాలి. బేబీ ఆయిల్స్‌కు ప్రత్యామ్నాయంగా సహజ నూనెలు, డైపర్లకు బదులుగా కాటన్ లంగోటీలు... స్థిరిస్తే సరి. ఈ సూత్రాన్ని బొమ్మలు కొనేటప్పుడూ మరిచిపోవద్దు. వాటిలో లెడ్, థాలెట్స్, బీపీఏ, పీవీసీ... వంటి హానికారక రసాయనాలు ఎక్కువగా ఉంటున్నాయి. ప్లాస్టిక్ బాటిళ్లను వినియోగించకుండా... స్టీల్, గాజు రకాలను ఎంచుకోండి. అలానే, ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా రెండు సార్లు శుభ్రం చేశాకే. ◻

ముఖ్యంగా వీటి వినియోగంతో చర్మ, నాడీ సంబంధిత సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శాస్త్రీయ పరిశోధనలు, అందుబాటులో ఉన్న సమాచారం, పెరిగిన అవగాహన... కారణాలు పిల్లల వస్తువులు విషపూరితమవుతున్నాయన్న విషయం అందరిలోనూ ఆందోళన కలిగిస్తుంది. పాలకోసమో, నీళ్లకోసమో వాడే ప్లాస్టిక్ బేబీ బాటిళ్లలో బిస్ఫినాల్ ఎ(బీపీఈ) ఉంటుంది. ఇది వేడి ద్రవపదార్థాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇక, బుజ్జాయిలకు బాడీకేర్ ఉత్పత్తులంటూ ప్రత్యేకంగా అమ్మినా సరే... అందులోనూ సల్ఫేట్లూ, పారాబెన్లూ పుష్కలంగా ఉంటున్నాయట

# మయొనైజ్‌కి బదులుగా..



మయోనైజ్నీ సరైన అభ్యాసంలో తయారు చేయకపోతే ప్రాణాంతకంగా మారుతుందనడానికి ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలే ఉదాహరణ. తాజాగా దీన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకించింది. మరి ఇప్పుడెలా అంటారా? దాన్ని మే రిపించేలా ఈ ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలెన్నో. వాటిలో కొన్ని...

**కాజూ క్రీమ్:** ఓ రెండు కప్పులు తీసుకుని ఒకదానిలో జీడిపప్పుని, మరో దానిలో రెండు ఖర్జూరాలను రాత్రంతా నాననివ్వాలి. ఉదయాన్నే వాటిని కడిగి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. దానికి కాస్త వినెగర్ కూడా చేర్చితే కమ్మగా, తియ్యగా క్రీమీగా ఉంటుంది. జీడిపప్పులో కాపర్, ఫాస్ఫరస్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. హై ప్రొటీన్స్, తగినంత కాల్షియం కూడా దొరుకుతుంది.

**మాస్టార్డ్ సాస్:** ఆవాల్ని కడిగి పెట్టుకోవాలి. ఆపై రెండు పచ్చిమిర్చి, చిన్న అల్లం ముక్క చెంచా ధనియాల పొడి, చిటికెడు పంచదార, రుచికి తగినంత ఉప్పు తీసుకుని మిక్సీలో వేయండి. అవి కాస్త నలిగాక కొన్నినీళ్లు పోసి **మెత్తగా రుబ్బి...** ఆ మిశ్రమంలో నిమ్మరసం పిండితే సరి. మాస్టర్డ్ సాస్ రెడీ శాండ్ విచ్ని దీనితో తినొచ్చు. ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా.

హమన్: ఉడకబెట్టిన సెనగలు, ఆలివ్నూనె, వెల్లుల్లి, ఉల్లి, కొన్ని మిరియాలు, తగినంత ఉప్పు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. దీనికి కాస్త వినెగర్ చేర్చితే భలే రుచిగానూ ఉంటుంది. దానిలో మయొనైజ్ కంటే తక్కువ కెలొరీలు, ఎక్కువ ప్రొటీన్, యాంటీ ఆక్సిడెంట్స్, ఫైబర్ అన్నీ ఉంటాయి. ◻

# అమ్మల బాధలు తీరుస్తారిక్కడ...

మాతృత్వం గొప్ప తగ్గకు పిల్లల పెంపకంలో ఎన్నో సందేహాలు, వ్యక్తిగత వృత్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవడంలో బాబందులు.. అలాగని కంగిపోతే ఈ సిరి సుబ్బునై శోమవ్వాలనుకున్నారు. కోగము చెందిన ఇస్లాం అందుకో వేదికను ఏర్పాటు చేశారు. మరెన్నో సౌకర్యాలనూ అందించా అనే పేరెంట్ కేఫ్



నెలల పాపాయిని వదిలి ఉద్యోగానికి వెళ్తున్నాడనే అపరాధ భావం ఓ అమ్మది... పిల్లాడు ఫోన్ వదలడు లేయడే ఆందోళన. పెళ్లి అంటూ పిల్లల్ని వదులుకున్నానే వేదన క...జసన్నీ చూడడానికి చిన్న విషయాల్లా, ప్రతి ఇంట్లో కనిపించే సాధారణ సమస్యల్లా అనిపిస్తున్నా.. సరైన పరిష్కారం దొరకకపోతే ఎన్నో చిక్కుల్ని ఎదుర్కోవాలి. మాంటిస్సోరి ఎడ్యుకేటర్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ కో ఇరవైఏళ్ల పాటు పనిచేశారు. ఈ కోరికనే పిల్లల్ని పెంచేటప్పుడు అమ్మలు పడే ఇబ్బందుల్ని గమనించారామె. చిన్న చిన్న పరిష్కారాలు సైతం తెలియక సతమతమవ్వడు చూశారు. నిజానికి ఏ బాధైనా పంచుకుంటే పోతుందంటారు. మరి చెప్పుకొంటే వినేవాళ్లు, అర్థం చేసు కునే వ్యక్తులూ, సలహాలిచ్చే వాళ్లూ ఉందా! దానికోసమే హ్యాపీ మామీస్ ప్లాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగం గానే పేరెంట్స్ కే ఉన్నారు. ఇక్కడ పిల్లలకు సురక్షిత, ప్రేమపూర్వక వాతావరణాన్ని కల్పిస్తూనే తల్లులకు మార్గదర్శకత్వాన్ని అందిస్తారు. నిద్ర కరువైతే వచ్చి హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. తమ అనుభవాలను పంచుకోవచ్చు: సలహాలు పొందొచ్చు. ఈ అవకాశం కొత్తగా అమ్మయిన వారికే అనుకునేరు. టీనేజీ పిల్లలున్న మదర్స్ వరకూ ఎవరైనా రావొచ్చు. అంతేకాదు. ఇక్కడ సభ్యత్వం తీసుకున్నవారికి పేరెంటింగ్ సపోర్ట్ మాత్రమే దొరుకుతుందని అనుకోవద్దు. సెల్ఫ్‌కేర్, హెల్త్‌కేర్నీ నిర్వహిస్తున్నారు. లైఫ్‌సెల్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా మార్నింగ్ వాకర్స్ క్లబ్, జిమ్ పార్టనర్స్‌తో అనుసంధానం చేస్తారు. ఉపాధి శిక్షణ, ఉద్యోగ అవకాశాలనూ అందిస్తారు. వ్యాపారాలు చేసేవారికి వారి ఉత్పత్తులను అమ్ముకునేందుకు ప్లాట్ఫామ్ని ఇస్తారు. ఈ పనులన్నీ అమ్మలపై ఒత్తిడిని తగ్గించి ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయనేది సభ నమ్మకం. నిజమే కదూ! ◻

# పాదాలు పొడిబారితే..

**చాలామందికి కాళ్లు, పాదాల వద్ద ఉంటే చర్మం పొడిగా మారి పొలుసుల్లా ఊడిపోతుంటుంది.** ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. వాటిని కవర్ చేయడానికి చాలా ఇబ్బందులు పడుతుంటారు. అయితే ఇంట్లో లభ్యమయ్యే సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించే కాళ్లు, పాదాల వద్ద ఉండే చర్మాన్ని తిరిగి పొందండి. మృదువుగా మార్చుకోవచ్చంటున్నారు. నిపుణులు.



బాగా వేడిగా ఉన్న నీటితో స్నానం చేయడం; ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి వెళ్లకు, రసాయనాలు అధికంగా ఉన్న సబ్బులు వాడడానికి, శీతల గాలులు.. వంటి కారణాల వల్ల కాళ్లు, పాదాల వద్ద ఉన్న చర్మం తేమను కోల్పోయి పొడిబారినట్లుగా.. పొలుసుల్లా రాలిపోతుంటాయి. తగినంత తేమను తిరిగి అందించడం ద్వారా అక్కడి చర్మాన్ని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావచ్చు.

**ఓట్స్‌తో......** కొద్దిగా ఓటికి తగినన్ని రోజ్వాటర్ జత చేసి పేస్ట్లో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కాళ్లు, పాదాలపై అప్లై చేసి కాసేపు మృదువుగా మర్దన చేయాలి. తర్వాత 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లని నీళ్లతో కడిగేసుకోవాలి. అనంతరం పొడి వస్త్రంతో తుడుచుకొని మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఇలా రోజుకి 3 సార్ల చొప్పున 15 రోజుల నుంచి నెల రోజుల పాటు చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. ఇక్కడ కూడా రోజ్వాటర్కి బదులుగా పచ్చిపాలు ఉపయోగించుకోవచ్చు.



**యాపిల్ సైడర్ వెనిగర్ తో...** ఐకెట్ గోరువెచ్చని నీళ్లలో అరకప్పు యాపిల్ సైడర్ వెనిగర్ వేసి బాగా కలపాలి. ఇందులో 15 నుంచి 20 నిమిషాల పాటు పాదాల్ని ముంచి ఉంచాలి. తర్వాత పాదాల్ని బయటికి తీసి చర్మం పైపొరల్లో ఉన్న మృతకణాలు పోయేలా చేతులతోనే మృదువుగా రుద్దుకోవాలి. ఆపై మరోసారి కాళ్లు కడుక్కోని ఆరక మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ఉంటే మృతకణాలు తొలగిపోతాయి. అలాగే చర్మం తేమను సంతరించుకుంటుంది.




**పెట్రోలియం జెల్లీతో...** కాళ్లు, పాదాలు శుభ్రంగా కడుక్కొని ఆరనివ్వాలి. తర్వాత పెట్రోలియం జెల్లీ అప్లై చేసుకొని చర్మం లోపలి పొరల్లోకి ఇంకేలా మృదువుగా మర్దన చేసుకోవాలి. ఈ చిట్కా రోజూ రాత్రి నిద్రించే ముందు క్రమం తప్పకుండా పాటించడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. పెట్రోలియం జెల్లీ చర్మానికి సహజసిద్ధంగా తేమను అందించడమే కాకుండా పొడిబారిన చర్మాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడంలో సమర్థంగా పనిచేస్తుంది. ◻

# మార్గశిర మాసం



ఆదినారాయణుడు సూర్యుడు వృశ్చిక రాశి నుండి ధనురాశిలోనికి ప్రవేశించే సమయం నుంచి ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో మహావిష్ణువు వద్ద ఆవునేతితో దీపాన్ని వెలిగించి.. విష్ణు సహస్ర నామం, భగవద్గీత పారాయణ చేస్తారో వారికి విష్ణు కటాక్షం లభిస్తుందని విష్ణు పురాణం చెప్తుంది. తెలుగు మాసాల్లో ఒకొక్క మాసం ఒకొక్క విశిష్టతను కలిగి ఉన్నాయి. కార్తీక మాసం నుంచి నేడు మార్గశిర మాసంలో అడుగు పెడం.. ఈ నేపథ్యంలో హిందూ సనాతన ధర్మంలో మార్గశిర మాసం ప్రాముఖ్యత విశిష్ట తెలుసుకుందాం.. హేమంత ఋతువులోని మొదటి మాసం మార్గశిరం.. మృగశిర నక్షత్రం.. పూర్ణిమ కలయిక వలన ఈ మాసానికి మార్గశిరమని పేరు. ఈ మాసం గురించి శ్రీకృష్ణ పరమాత్ముడు.. మాసానాం మార్గశీర్షాహం.. మాసాలలో మార్గశిర మాసాన్ని నేనే అని స్వయంగా చెప్పాడు. ఈ మాసంలో చేసే పూజ, హోమం, అభిషేకం, ఇలా ఏ దైవకార్యం చేసినా దానిని స్వయంగా తనే స్వీకరిస్తానని ప్రకటించాడు. శుద్ధ పాడ్యమి నుండి ఈ మాసమంతా శ్రీ మహా విష్ణువుని పూజిస్తారు. ప్రాతః కాలం ఆచరించే స్నానాన్ని మాఘ స్నానాలు అంటారు.



శ్రీ మహా విష్ణువుకి ప్రీతికరమైన ఈ మాసంలో విష్ణు సహస్రనామ పఠనం అనంతకోటి పుణ్య ఫలితాలనందిస్తుంది. గురువారం చేసే పూజలు అత్యంత విశిష్టమైనవిగా పురాణాలు పేర్కొన్నాయి. జ్యోతిష్యాన్ని అనుసరించి ఈ నెలను.. సౌరమాన ప్రకారం ధనుర్మాసమని, చంద్రమానం ప్రకారం మార్గశిర మాసమని అంటారు. ఆధ్యాత్మికంగా కూడా ప్రసిద్ధిగాంచింది. ఆధ్యాత్మికం గా ప్రసిద్ధమైన ఈ మాసంలో ప్రకృతి సౌందర్యాన్ని, శాంతిని సంతరిస్తుంది. ◻

ఆధ్యాత్మికం

# కర్పూరం ఎందుకంటే...

**లడ్డూ మిఠాయిల రుచి కుంటే కూడా వాటిల్లో కర్పూరం వాసన మరీమరీ ఆకట్టుకుంటుంది. ఆ "సుగంధ పరిమళంలో ఒక తాజాదనం ఉంటుంది. అది మనల్ని ఎక్కడికో తీసుకెళ్తుంది. కానీ ఈ ఘాటైన వాసన ఆరోగ్యపరంగా మంచిదేనా అనే సందేహం కలగటమూ సహజం. ఇంతకీ ఎందుకు, ఎంతవరకూ వాడాలో చూద్దాం...**

కర్పూరుం సిన్నమోమం కర్పూర చెట్టు నుంచి తయారవుతుంది. ఇది లడ్డూ, ఖీర్, హల్వా, బర్ఫీ అంటే స్వీట్ల రుచిని రెట్టింపు చేస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కొన్ని భాగాల్లో ఐదు భోజనం తర్వాత అరుగుదల సమస్య తలెత్తకుండా కాస్త కర్పూరం సేవిస్తారు. కుమపువ్వుల కర్పూరాన్ని కూడా చాలా తక్కువ పరిమాణంలో వాడాలి. మోతాదు మించితే విషతుల్యమై వాంతులు, వికారం, తల తిరగటం వంటి సమస్యలొస్తాయి. పిల్లలకు మరీ ప్రమాదం. దాగే సెంట్లు, కలరా ఉండలు వంటివాటిల్లో ఉపయోగించే కర్పూరం వంటకు నిషిద్ధం. సాయనాలు, హానిచేసే పదార్థాలు లేకుండా ఆహారం కోసం తయారుచేసిన కర్పూరాన్ని మాత్రమే. వాడాలి.



దీన్ని మిఠాయిలోనే కాదు.. సౌందర్యసాధనాలు, సుగంధద్రవ్యాలు, మందులు, అత్తర్లలోనూ జయోగిస్తారు. క్రిమినాశినిగానూ పని చేస్తుంది. ఆహ్లాదం గొల్పుతూ స్వచ్ఛతను, తాజాదనాన్ని ఈ పరిమళం వ్యతిరేక శక్తులను పోగొట్టి ఆధ్యాత్మికతను పెంచుతుందని నమ్ముతారు. ద్వారం డబ్బా మూత గట్టిగా గించుకుంటే ఆవిరైపోతుంది. ◻

# దర్శకుడిగా 25యేళ్ల జర్నీ

నేను ఊహించని ఎన్నోఅద్భుతాలు నా కెరీర్ లో జరిగాయి. దర్శకుడిగా 25యేళ్ల జర్నీ చాలా ఆనందాన్ని ఇచ్చింది. నన్ను ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులకు, మీడియాకి, ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాతలకు, నటీనటులకు, టెక్నిషియన్స్‌కు అందరికీ కృతజ్ఞతలు అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ శ్రీను వైట్ల. నీ కోసం చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు శ్రీనువైట్ల. మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ఈ చిత్రం అందరి ప్రశంసలు అందుకొని ఘన విజయాన్ని సాధించింది.

**దర్శకుడిగా 25 ఏళ్ల జర్నీ ఎలా అనిపిస్తోంది?** చాలా చాలా ఆనందంగా వుంది. డైరెక్టర్ కావాలని నా చిన్నప్పటి నుంచి కోరిక. చిన్న వయసులోనే సినిమాల కోసం చెన్నై వెళ్లాను. డైరెక్టర్ కావాలనే పాషన్, ఇంట్రస్ట్ వుంది తప్పా 25యేళ్లు దర్శకుడిగా వుంటానని నిజంగా ఆరోజు ఊహించలేదు. నేను ఊహించని ఎన్నో అద్భుతాలు నా కెరీర్‌లో జరిగాయి. **25 ఏళ్ల జర్నీలో ఇంకా సాధించాల్సిన లక్ష్యం ఏదైనా మిగిలిందా?** టు బి ఫ్రాంక్..25యేళ్లు అయ్యిందని అంటున్నారు. కానీ నేను నమ్మలేకపోతున్నాను. నిన్నమొన్నలానే వుంది నాకు. అనుభవంతో పాటు నాలో పాషన్ ఇంకా పెరుగుతోంది. నేను సాధించింది ఎక్కువని అనుకోను. ఇంకా మంచి మంచి సినిమాలు చేయాలనే కోరిక బలంగా వుంది. ఇంకా చాలా తీయాలని వుంది. **నీ కోసం సినిమా జర్నీ గురించి?** నాతొలి సినిమా ఆగిపోవడంతో డిస్సా పాయింట్ అయ్యాను. రవితేజ నా ఫ్రెండ్. ఆ టైంలో నన్ను బాగా ఎంకరేజ్‌చేశారు. నా ట్యాలెంట్ పై తనకి చాలా నమ్మకం. అప్పుడు ఒకథ రాసుకొని తక్కువ బడ్జెట్‌లో చేయాలని అనుకున్నాను. కొంత మంది కొత్తనిర్మాతలు వచ్చారు. అలా నీకోసం సినిమా స్టార్ట్‌చేశాం. **నీ కోసం సినిమాని రవితేజతో చేయడానికి కారణం?** రవితేజ వెరీ ట్యాలెంటెడ్. అప్పటికే ఆయన సింధూరం సినిమా చేశారు. తన ట్యాలెంట్‌పై నాకు బాగా నమ్మకంవుంది. ఆ కథకు తనే హీరో అనుకున్నాను. తనకి నాపై అదే అభిప్రాయం వుంది. ఇద్దరం కలసి కష్టపడి ఆ సినిమా చేశాం. **నీ కోసం సినిమాలో మీకు మోస్ట్ మెమర బుల్ మూమెంట్స్?** నాగార్జున డైరెక్షన్ ఆఫర్ చేయడం, రామోజీ రావుకి సినిమా నచ్చడం, ఆయన రిలీజ్‌చేయడం, అన్ని అవార్డ్సు రావడం ఇవన్నీ మెమర బుల్ మూమెంట్స్. మీ జర్నీలో టాప్ 5 మూవీస్ చెప్పమంటే?ఆనందం, వెంకీ, రెడీ, దూకుడు, ఢీ. **అజిత్‌తో దూకుడు రీమేక్ చేస్తారని అప్పట్లో వినిపించింది? ఆ ప్రాజెక్ట్ చేయకపోవ డానికి కారణం?** సరిగ్గా అదే సమ యంలో బాద్ షా చేశాను. దాని వలన ఆ రిమేక్ కుదర లేదు. బాద్ షా పెద్ద హిట్ కావడం వలన దూకుడు రిమేక్ చేయలేక పోయాననే రిగ్రేట్ లేదు.


డైరెక్టర్ శ్రీను వైట్ల

# 'డియర్ కృష్ణ' మీట్ ది ప్రెస్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్ పై రూపొందుతోన్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ డియర్ కృష్ణ. ఈ సినిమా ద్వారా పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా పరిచయమవుతున్నారు. దినేష్ బాబు స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ కృష్ణుడికి, కృష్ణ భక్తుడికి మధ్య జరిగిన ఒక మిరాకిల్‌ని ప్రేరణగా తీసుకొని, వాస్తవ సంఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. అక్షయ్‌హీరోగా పరిచయం అవుతున్న డియర్ కృష్ణ చిత్రంలో యువ సంచలనం, ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఐశ్వర్య కూడా మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. రచయిత, నిర్మాత పి.ఎన్.బలరామ్ మాట్లాడుతూ, నేను ఈసినిమాకి నిర్మాతగా భావించట్లేదు. కృష్ణుడి సందేశాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న వ్యక్తిగానే భావిస్తున్నాను. మా కుటుంబం శ్రీ కృష్ణుడిని ఎంతగానో ఆరాధిస్తాము. ఆయన ఆశీస్సులు మాకు ఎప్పుడూ ఉంటాయి. కృష్ణుడి వల్ల మా కుటుంబంలో జరిగిన మిరాకిల్‌నే కథగా తీసుకొని, డియర్ కృష్ణ సినిమాని రూపొందించడం జరిగింది. అదేంటంటే మా కుమారుడు అక్షయ్ అత్యంత రేర్ డిసీజ్ నుంచి, డాక్టర్లే ఆశ్చర్యపోయేలా ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈసినిమాలో అక్షయ్ నే హీరోగా నటించాడు. ఈ చిత్రం కోసం మేము స్టార్స్‌ని తీసుకోవాలి అనుకోలేదు.ఎందుకంటే కృష్ణుడే సూపర్ స్టార్, కంటెంటే సూపర్‌స్టార్ మమ్మల్ని, మా సినిమాని కృష్ణుడే నడిపిస్తాడు అన్నారు. కథానాయకుడు అక్షయ్ మాట్లాడుతూ, నా జీవితంలో జరిగిన మిరాకిల్ ప్రేరణగా తీసు కొని రూపొందుతోన్న ఈచిత్రంలో నేను నటించడం సంతోషంగా ఉంది. మా కుటుంబానికి, కృష్ణుడికి మధ్య నడిచే ప్రేమకథే ఈ చిత్రం. మా నాన్న నాకు జన్మని ఇవ్వడమే కాదు, పునర్జన్మను కూడా ఇచ్చారు. ఆయన వల్లే నేను ఈరోజు ఇలా మీ ముందు ఉన్నాను. విజయ్ 69వ సినిమా షూటింగ్‌లో ఉండటం వల్ల మమిత ఈ ప్రెస్ మీట్‌కి రాలేక పోయింది. త్వరలో జరిగే ఇతర ప్రమోషనల్ ఈవెంట్స్‌లో ఆమె పాల్గొంటుంది అన్నారు. కథానాయిక ఐశ్వర్య మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకు డు దినేష్‌బాబుకి, నిర్మాతబలరామ్‌కి కృతజ్ఞతలు. అక్షయ్, మమిత, లోహిత్ లాంటి ఎందరో ప్రతిభగల నటీనటులు ఉన్న ఈ సినిమాలో భాగం కావడం సంతోషంగా ఉంది అన్నారు. సీనియర్ నటుడు లోహిత్ మాట్లాడుతూ, ఇది అద్భుతమైన ప్రేమ కథ. అయితే అన్ని ప్రేమ కథల లాంటిదికాదిది. ఒక కుటుంబం కృష్ణుడిని ప్రేమిస్తే వచ్చిన కథ. ఇలాంటి వాస్తవ కథను సినిమాగా తీసుకొస్తున్నబలరామ్ కి ధన్యవాదాలు అన్నారు. చీఫ్ అసోసియేట్, అడిషనల్ డైలాగ్ రైటర్ నాగ నందేశ్వర్ గిడుతురి(నందు) మాట్లాడుతూ, నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా చేసుకొని పీఎన్ బలరామ్ అద్భుతమైన కథ అందించారు. ఆ కథను అంతే అద్భుతంగా దర్శకుడు దినేష్ తెర మీదకు తీసుకొస్తున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుంది అన్నారు. గీత రచయిత గిరిపట్ల మాట్లాడు తూ, ఈ సినిమాలో మూడు అద్భుతమైన పాటలు రాసే లభించింది. ఆమూడు పాటల్లో ఒక పాటను లెజెండరీ సింగర్ ఎస్.పి.బాల సుబ్రహ్మణ్యం పాడటం అదృష్టంగా భావిస్తున్నాను.



# 'శ్రీ సీతారామ జననం'కు 80 వసంతాలు

నటసామ్రాట్, లెజెండరీ అక్కినేని నాగేశ్వరరావు కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం శ్రీ సీతా రామజననం 80 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రంతో అత్యంత పిన్న వయస్కుడైన తొలి కథానాయకుడిగా చరిత్ర సృష్టించారు ఎయన్నార్. తొలి చిత్రం తోనే కథానాయకునిగా శ్రీ రాముని పాత్ర ధరించిన ఏకైక నటుడిగా ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పొందారు. ఘంటసాల బలరామయ్య దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పద్యాలని ఎయన్నార్ సొంతగా పాడారు. 80 ఏళ్ల క్రితం శ్రీ సీతారామజననం చిత్రంతో కథానాయకుడిగా వెండితెరపై ప్రారంభమైన అక్కినేనినాగేశ్వరరావు ప్రయాణం కోట్లాదిమంది హృదయాలను హత్తుకుంటూ, స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఎయన్నార్ అసమానమైన వారసత్వం ప్రకాశిస్తూనే ఉంది. అందరి హృదయాలను తాకుతూ, తరతరాలుగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తుంది. ఎయన్నార్ సినీ ప్రస్థానం భారతీయ సినీ చరిత్రలో ఎప్పటికీ లిఖించి ఉంటుంది.



# 'పుష్ప 2' ది రూల్ నుంచి ఫీలింగ్స్ సాంగ్

క్రియేటివ్ జీనియస్ సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ పతాకంపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం పుష్ప 2. 2021లో విడుదల అయిన పుష్ప 1 చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సునీల్, ఫహాద్ ఫాసిల్, జగపతి బాబు, రావు రమేష్, అనసూయ భరద్వాజ్, ధనుంజయ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. ఈ చిత్రానికి నవీన్ ఎర్నేని, రవిశంకర్ యెలమంచిలి నిర్మిస్తున్నారు. కాగా ఈ చిత్రం నుండి నేడు పీలింగ్స్ సాంగ్ విడుదల కావడం జరిగింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించినా ఈ పాటకు చంద్ర బోస్ లిరిక్స్ రాయగా శంకర్ బాబు కందుకూరి, లక్ష్మి దాస తమ స్వరాన్ని జోడించి ఈ పాటను పాడడం జరిగింది. ఈ లిరికల్ సాంగ్ చూస్తుంటే అల్లు అర్జున్, రష్మిక మందన్నతో కలిసి ఎంతో ఎనర్జిటిక్‌గా



డాన్స్ స్టెప్పులు వేసినట్లు తెలుస్తుంది. ఈ పాటలో వింటేజ్ అల్లు అర్జున్‌ను చూస్తారు. మలయాళం లిరిక్స్‌తో మొదలై ఆ తర్వాత తెలుగు లిరిక్స్‌తో కొనసాగుతుంది. ఇప్పటికే ఈ చిత్రం నుండి మూడు పాటలు విడుదల కాగా అన్ని పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మరోసారి ఈ సాంగ్‌తో చిత్ర బృందం ప్రేక్షకుల ను అలరించనుంది.

# యువి క్రియేషన్స్‌లో వరుణ్‌తేజ్

మెగాప్రిన్స్ వరుణ్ తేజ్, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ ఓ ఎక్సయిటింగ్ న్యూ ఎంటర్టైనర్ కోసం చేతులు కలిపారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనుంది. మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్‌కి ఇది ఫస్ట్ వెంచర్. వరుణ్ తేజ్ గతంలో బ్లాక్ బస్టర్ కంచె కోసం ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో జతకట్టారు. ఈ చిత్రం విమర్శకులు, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది. యువి క్రియేషన్స్‌లో బ్లాక్ బస్టర్ ఎక్స్‌ప్రెస్ రాజాని అందించిన డైరెక్టర్ మేర్లపాక గాంధీ ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి ఒక యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం మార్చి 2025లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. డైరెక్టర్ మేర్లపాక గాంధీ అద్భుతమైన స్క్రిప్ట్‌ని రెడీ చేసిన ఈ ప్రాజెక్ట్‌లో వరుణ్ తేజ్ ఫ్రెష్ అండ్ యూనిక్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.




హెబ్బా పటేల్ నయా లుక్

# 'సారంగపాణి జాతకం' రెండో పాట రిలీజ్

మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన సినిమా సారంగపాణి జాతకం. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. జెంటిల్‌మన్, సమ్మోహనం విజయాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. డిసెంబర్ 20న థియేటర్లలోకి వస్తుంది సినిమా. టైటిల్ సాంగ్ సారంగో సారంగో.. కొన్ని రోజుల క్రితం విడుదలైంది. రెండో పాట సంచారి.. సంచారి...ని విడుదల చేశారు. సంచారి సంచారి... ఎటువైపో నీ దారి, చిరునామా లేని లేఖలా.. చెలి కాటుక చీకటి రేఖలా అంటూ సాగిన ఈ గీతాన్ని సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి రాశారు. వివేక్ సాగర్ స్వరపరచిన అందమైన బాణీకి సంజీత్ హెగ్డే గాత్రం తోడు కావడంతో పాటలో విరహ వేదన అందంగా ఆవిష్కృతం అయింది. సంచారి సంచారి... పాట గురించి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ, ఎటువంటి కథలోనైనా భావోద్వేగం లేక పోతే ఆ కథకు పరిపూర్ణత ఉండదు, సారంగపాణి జాతకం లాంటి పూర్తి నిడివి హాస్యరస చిత్రంలో కూడా! ముఖ్యంగా సారంగపాణి జాతకం సినిమాలో ప్రధానమైన అంశం ప్రేమ. తాను ప్రాణంగా ప్రేమించిన అమ్మాయికి, తన నమ్మకానికి మధ్య నలిగిపోయిన వ్యక్తి కథే సారంగపాణి జాతకం. సంచారి అనే పాట తన నమ్మకం వల్ల తాను ప్రాణంగా ప్రేమించే అమ్మాయిని కోల్పోయే సందర్భంలో వస్తుంది. కొంత విరహ వేదన, కొంత ఆ అమ్మాయిని కోల్పోతాననే తపన వేదన మేళవించిన గీతమిది. ద్వితీయార్థంలో కీలకమైన సందర్భంలో వచ్చిన తర్వాత కథ గమనాన్ని మారుస్తుంది.అమ్మాయిని పొందాలనే అతని కోరికను బలంగా మార్చి, ఆఖరి ఆటంకాన్ని ఎదుర్కోవడానికి ప్రేరేపిస్తుంది. ఈ పాటకు కథలో మంచి ప్రాముఖ్యం ఉంటుంది. నాకు చాలా చాలా ఇష్టమైన పాటల్లో ఇదొకటి. సంజీత్ హెగ్డే అద్భుతంగా పాడిన పాట. రామజోగయ్య శాస్త్రి ఎంత బాగా రాస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు అన్నారు. ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయ కృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివ న్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి మేకప్ చీఫ్: ఆర్.కె వ్యామజాల, కాస్ట్యూమ్ చీఫ్: ఎన్. మనోజ్ కుమార్.



# షార్ట్ ఫిలిం అవార్డ్స్‌లో 'సత్య'

హార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన సత్య. ఈ షార్ట్ ఫిలిం ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్సు 2024లో పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో అవార్డు గెల్చుకుంది. ఈ అవార్డు గెల్చుకున్న హ్యాపీ మూవ్‌మెంట్‌ను టీమ్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నారు. సత్య షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్ గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాతలుగా వ్యవహరించారు. విజయకృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా సత్య ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది.



# 'ముఫాసా: ది లయన్ కింగ్' ప్రెస్ మీట్

మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ముఫాసా: ది లయన్ కింగ్ డిసెంబర్ 20, 2024న ఇండియాలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. బారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం 2019లో లైవ్‌యాక్షన్ ది లయన్ కింగ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ ప్రేక్షకులని అలరించబోతోంది. ముఫాసాకి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఇస్తున్నారు. మహేష్ బాబు వాయిస్ ఓవర్‌లో రిలీజైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు అభిమానులకు స్పెషల్ ట్రీట్ ఇస్తూ సూపర్ స్టార్ మహేష్ బాబు అద్భుతమైన పోస్టర్‌ను నమ్రతా శిరోద్కర్ ఘట్టమనేని గ్రాండ్ మీడియా ఈవెంట్‌లో లాంచ్ చేశారు. టాకా పాత్రకు వాయిస్ హీరో సత్యదేవ్, టిమోన్ పాత్ర వాయిస్ ఇచ్చిన అలీ ఈ వేడుకలో పాల్గొన్నారు. పుంబా పాత్రకు బ్రహ్మానందం, కిరోస్ పాత్రకు అయ్యప్ప పి శర్మ వాయిస్ అందించారు. ప్రెస్ మీట్‌లో నమ్రతా శిరోద్కర్ ఘట్టమనేని మాట్లాడుతూ, డిస్నీ టీంకి థాంక్ యూ. చాలా శ్రద్ధతో ఈ ప్రాజెక్ట్‌ని చేశారు. ఇలాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని డబ్ చేయడం ఒక ఛాలెంజ్, డిస్నీ టీం చాలా ఎఫెర్ట్ పెట్టి అద్భుతంగా తెలుగు ఆడియన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ఎమోషనల్ రైడ్. మహేష్ బాబు చాలా ఎంజాయ్ చేస్తూ డబ్బింగ్ చెప్పారు. సినిమా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మన వాయిస్ డిస్నీ లైబ్రేరీలో వుండడం అనేది గ్రేట్ ఎచీవ్మెంట్. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిన్న క్యారెక్టర్ చేశాను. ఓ సీన్‌లో మహేష్ నాభుజంపై చెయ్యి వేస్తూ మాట్లాడతారు. అప్పుడు నా ఆనందానికి అవధులు లేవు. తర్వాత సరిలేరు నికెవ్వరులో ఒక క్యారెక్టర్ చేశాను. ఇప్పుడు ఆయనతో కలసి టాకా అనే క్యారెక్టర్‌కి వాయిస్ చెప్పడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమాకి డబ్బింగ్ చెప్పిన తర్వాత ఆ ఎమోషన్‌లో వుండటం వలన యాని మల్స్‌ని చూస్తే తమ్ముడు అన్న అనే ఫీలింగ్ కలిగేది (నవ్వుతూ). ముఫాసా అంత ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. మహేష్ పంచస్ అద్భుతంగా పేలాయి. సినిమాని చాలా ఎంజాయ్ చేస్తారు అన్నారు. యాక్టర్ అలీ మాట్లాడుతూ, డిస్నీ వారికి ధన్యవాదాలు. ఈ ప్రాజెక్ట్ డబ్బింగ్ చెప్పడం వెరీ స్పెషల్. ది లయన్ కింగ్ సినిమా మన అందరికీనచ్చింది. ఇప్పుడుముఫాసా కూడా చాలా అద్భుతంగా వచ్చింది. మహేష్ ముఫాసాకి డబ్బింగ్ చెప్పడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. టిమోన్ పాత్రకు డబ్బింగ్ చెప్పడం నా అదృష్టం. డిస్నీ లైబ్రేరీలో నా వాయిస్ రెండు వందల సంవత్సరాలు వుండిపోతుంది. ఒక యాక్టర్‌కి కావాల్సినది ఇదే. తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అన్నారు.



3-12pg10exB.qxd:3-12pg10exB.qxd 1/1/02 6:15 AM Page 1



ఆట




# 'పింక్' టెస్టుకు రెడీ

## తుది జట్టులో కీలక మార్పులు

## బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా ఛేంజింగ్

## ఆస్ట్రేలియాతో 6 నుంచి రెండో టెస్టు

**ఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి జరగనుంది. తొలి టెస్టులో ఘన విజయం సాధించిన భారత్.. రెండో టెస్టుకు మాత్రం తుది జట్టులో మూడు మార్పులు చేస్తోంది. పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో గెలిచి 5 టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది. ఇదే జోష్‌లో రెండో టెస్టుకు సిద్ధమవుతోంది. ఈ సిరీస్‌లోనే కీలకమైన టెస్టుగా భావిస్తున్న పింక్ బాల్ టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. ఈ టెస్టే టీమిండియాకు కీలకంగా మారింది. గత పర్యటనలో భారత జట్టు ఇదే వేదికపై జరిగిన పింక్ బాల్ టెస్టులో చిత్తుగా ఓడింది. రెండో ఇన్నింగ్స్‌లో 36 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. అయితే, ఈసారి మాత్రం అలా జరగకూడదనే ఉద్దేశంతో టీమిండియా ఆటగాళ్లు ముమ్మర సాధన చేస్తున్నారు. ఈ నేపద్యంలోనే తొలి టెస్టుకు దూరమైన కెప్టెన్ రోహిత్ శర్మ రెండో టెస్టుకు అందుబాటులోకి వచ్చాడు. జట్టుకు ఇదొక శుభ పరిణామం కాగా, తొలి టెస్టుకు దూరమైన వన్ డౌన్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా కోలుకున్నాడు. దీంతో ఆడిలైడ్ టెస్టు కోసం టీమిండియా తుది జట్టులో పలు మార్పులు చేసే దిశగా సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. తొలి టెస్టుతో పోలిస్తే.. రెండో టెస్టుకు భారత తుది జట్టులో మూడు మార్పులు చోటు చేసుకుంటాయనే ప్రచారం క్రికెట్ వర్గాల్లో నెలకొంది. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు, శుభ్‌మన్ గిల్ కూడా తుది జట్టులోకి రానున్నారు. దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్‌ల స్థానాలను రోహిత్, శుభమన్‌లతో భర్తీ చేస్తారనే టాక్ నడుస్తోంది. ఇక ఏకైక స్పిన్నర్‌గా పెర్త్ టెస్టులో ఆడిన వాషింగ్టన్ సుందర్ బెంచ్‌కే పరిమితం కావొచ్చని తెలుస్తోంది. అతడికి బదులు అనుభవం ఉన్న రవీంద్ర జడేజా వైపే మేనేజ్‌మెంట్ మొగ్గ చూపే అవకాశం ఉంది.

ఈ మూడు మార్పులు చేస్తే.. జట్టు సమతూకంగా మారుతుందని సెలక్టర్లు భావిస్తున్నారు. అంతేకాకుండా టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా మార్పులు చోటు చేసుకుంటాయని తెలుస్తోంది. యశస్వి జైస్వాల్‌తో పాటు, రోహిత్ శర్మ ఓపెనర్‌గా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీలు ఆడే దిశగా మారుపలు చేస్తున్నారు. పెర్త్ టెస్టులో ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం కన్పిస్తోంది.

కాగా డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది. పింక్ బాల్‌తో ఈ టెస్టు జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఈ డే/నైట్ టెస్టు ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.



## కామన్వెల్త్ కరాటేలో పతకాల మోత మోగించిన తెలంగాణ

### భారత్ ఖాతాలో 2 స్వర్ణాలు, రెండు కాంస్య పతకాలు

**ఢిల్లీ:** కరాటే చాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు మెరిశారు. దక్షిణాఫ్రికాలోని దర్బన్ వేదికగా గత నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన 11వ కామన్‌వెల్త్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలుముగిశాయి. ఈకరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ కరాటే క్రీడాకారులు పతకాల మోత మోగించారు. ఆడుతున్న తొలి టోర్నీలోనే రాష్ట్రానికి చెందిన రామినేని రోహన్, అమ్రది విశాల్ రెడ్డి, తాళపత్రి ఆరాధ్య పతకాలు గెలిచి చరిత్ర సృష్టించారు. ఈ పోటీల్లో భాగంగా 63 కిలోల విభాగంలో రోహన్ స్వర్ణం గెలవగా, 57కిలోల కేటగిరిలో విశాల్‌కాంస్యం నెగ్గాడు. అలాగే 42కిలోలవిభాగంలో ఆరాధ్య స్వర్ణం గెలిచింది. అంతేగాక ఆమె అండర్-14 విభాగంలోనూ కాంస్యం సొంతం చేసుకుంది.



## ప్రపంచ చెస్ ఛాపియన్‌లో మళ్లీ డ్రా

### రసవత్తరంగా గుకేశ్, లిరెన్ మధ్య టోర్నీ

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో డ్రా ల పర్వం కొనసాగుతోంది. గుకేశ్, లిరెన్ మధ్య జరుగుతున్న ఈ మెగా టోర్నీ మరో రౌండ్‌ను ఇరువురు ఆటగాళ్లు డ్రాగా ముగించారు. తొలి మ్యాచ్‌లో లిరెన్ నెగ్గగా మూడో మ్యాచ్‌లో గుకేశ్ గెలిచాడు. ఇక 2, 4, 5వ మ్యాచ్‌లు డ్రా కాగా తాజాగా వరుసగా మూడో మ్యాచ్ లోనూ అదే ఫలితం పునరావృతమైంది. 46 ఎత్తుల తర్వాత డ్రాకు ఇరువురూ అంగీకరించారు.

6 గేమ్‌లు గుకేశ్, లిరెన్ తలా 3 పాయింట్లతో (ముందుగా 7.5 పాయింట్లకు చేరినవారు విజేతగా నిలుస్తారు) కొనసాగుతున్నారు. కాగా మరో 8 గేమ్‌లు మిగిలున్న ఈ టోర్నీలో 8 మ్యాచ్‌ల తర్వాత ఇరువురికి సమాన పాయింట్లు ఉంటే అప్పుడు టై బ్రేక్ గేమ్స్‌కు అదనపు రోజును కేటాయించే అవకాశముంది. దాదాపు సగం దశకు చేరుకున్నప్పటికీ గుకేశ్, లిరెన్ ఇద్దరూ డ్రా లకు మొగ్గుచూపుతుండటంతో రాబోయే మ్యాచ్‌లలో పోరు మరింత రసవత్తరంగా ఉండటం ఖాయంగా కన్పిస్తోంది.

# తొలి టి20లో పాక్ గెలుపు

### జింబాబ్వేపై 57 పరుగుల తేడాతో విజయం

**ఢిల్లీ:** జింబాబ్వేతో జరుగుతున్న తొలి టీ20లో పాకిస్థాన్ శుభారంభం చేసింది. బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో 57 పరుగుల తేడాడో ఆతిధ్య జింబాబ్వేపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ ఇన్నింగ్స్‌లో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 165 పరుగులు చేసి స్వల్ప స్కోరుకే ఆగిపోయింది. ఓమైర్ యాసఫ్ 16 పరుగులు, సైమ్ ఆయూబ్ 24 పరుగులు, ఉస్మాన్ ఖాన్ 30 బంతుల్లో 39 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు, సల్మాన్ అఘా 13 పరుగులు చేసి ఔటయ్యారు. ఆఖర్లో తయ్యబ్ తాహీర్ 25 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్, ఇర్ఫాన్ ఖాన్ 15 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్ల స్కోరును వేగంగా రాబట్ట అజేయంగా నిలిచారు. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ సగరవ సికిందర్ రాజా, వెల్లింగ్టన్ మనకద్జ, ర్యాన్ బర్గ్ తలో వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన జింబాబ్వే 15.3 ఓవర్లలో 108 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన సికిందర్ రజా 28 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, తదివనషీ మరుమని 20 బంతుల్లో 33 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో రాణించారు. ఇక మిగిలిన 9 మందిలో ఏ ఒక్కరూ కనీసం 10 పరుగులైనా చేయలేకపోయారు. పాకిస్థాన్ బౌలర్లలో అబ్రార్ అహ్మద్ 3 వికెట్లు, సుఫియా 3 వికెట్లు దక్కించుకోగా, రవూఫ్ 2 వికెట్లు పడగొట్టాడు. దీంతో మూడు మ్యాచ్ల సిరీస్‌లో పాకిస్థాన్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. కాగా మూడు వన్డేలు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల కోసం పాకిస్థాన్ జట్టు జింబాబ్వేలో పర్యటిస్తోంది. తొలి టీ20కు ముందు జరిగిన మూడు మ్యాచ్ వన్డే సిరీస్‌ను పాకిస్థాన్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డే గెలిచి సంచలనం సృష్టించిన జింబాబ్వే ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి సిరీస్‌ను కోల్పోయింది.






## వరల్డ్ టెన్నిస్ టూర్‌లో..

## తెలంగాణ అమ్మాయి రిషితకు సింగిల్స్ టైటిల్



**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే వరల్డ్ టెన్నిస్ టూర్ జూనియర్-జే 100 బాలికల సింగిల్స్ టైటిల్‌ను తెలంగాణ అమ్మాయి బసిరెడ్డి రిషితరెడ్డి కైవసం చేసుకుంది. ఢిల్లీలో మూడు రోజుల పాటు జరిగిన ఈ టోర్నీలో భాగంగా ముగిసిన గర్ల్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో రిషిత 4-6, 6-4, 6-3తో రష్యాకు చెందిన నెల్లి ఇవానోవాను చిత్తుచేసింది. ఈ టోర్నీ తొలి రౌండ్ నుంచి ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తూ ఆమె ఫైనల్‌కు చేరింది. ఇక తదుపరి తుది పోరులో రిషిత తొలి సెట్‌ను కోల్పోయింది. అయినప్పటికీ తర్వాత పుంజుకుని రష్యా అమ్మాయిని ఓడించింది. ఐటీఎఫ్ జూనియర్ ర్యాంకింగ్స్‌లో భాగంగా తెలంగాణలో అగ్రస్థానంలో ఉన్న రిషిత, భారత్‌లో 3వ ర్యాంకును కలిగి ఉంది. కాగా ఈ నెల 16, 19 తేదీలలో జరుగబోయే ఇంటర్నేషనల్ లాన్ టెన్నిస్ క్లబ్ రాడ్ లీవర్ క్లబ్‌లో రిషిత భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించనుంది.

---

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, నవంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి నెమ్మదించడంతో దాని ప్రభావం ఆరంభంలో సూచీలపై పడింది. దీంతో నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్ సూచీలు, మధ్యాహ్నం తర్వాత రాణించాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ మళ్లీ 80 వేల పాయింట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 79,743.87 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన కొద్దిసేపటికే మరింత నష్టాల్లోకి జారుకుని 79,308 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత కోలుకుని లాభాల్లోకి వచ్చిన సూచి చివరికి 445.29 పాయింట్ల లాభంతో 80,248.08 వద్ద ముగిసింది. నిఫ్టీ 144.95 పాయింట్ల లాభంతో 24,276.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 11 పైసలు క్షీణించి 84.71 వద్ద ముగిసింది. సిమెంట్ ధరలు పెరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్ (3.93 శాతం) ప్రధానంగా లాభపడింది. ఆపై జేఎస్ డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72,68 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2659 డాలర్

## అప్పర్ సర్క్యూట్‌లో సుజ్లాన్ షేర్లు

**ముంబై, డిసెంబరు 2:** సుజ్లాన్ ఎనర్జీ స్టాక్ సోమవారం 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి ఒక్కోటి రూ.66.12 స్థాయి వద్ద ఎన్ఎస్ఈలో ప్రయాణాన్ని ముగించాయి. దీంతో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.91,140 కోట్లకు చేరుకుంది. అయితే భారత స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న ఒడిదొడుకులతో పాటు అమెరికా అధ్యక్షుడిగా ఎంపికైన ట్రంప్ రెన్యూవబుల్ ఎనర్జీకి వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ రంగంలోని అనేక కంపెనీల షేర్లు కొంత కుదుపుకు గురైన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం స్టాక్ ఈ షాక్ నుంచి తిరిగి తేరుకుని వేగంగా దూసుకుపోవటం ప్రారంభించింది. సుజ్లాన్ స్టాక్ రేటింగ్ మార్చిన బ్రోకరేజ్.. కొత్త టార్గెట్ ధర గడచిన గత ఐదు రోజుల్లో సుజ్లాన్ ఎనర్జీ షేరు 2.72 పడిపోయింది. గత నెలలో షేరు 0.30 క్షీణతను చూసింది. సుజ్లాన్ ఎనర్జీ షేర్లు 6 నెలల్లో 32.24 రాబడిని అందించగా.. 2024లో ఇప్పటి వరకు పెట్టుబడిదారులు 72 శాతం మేర రాబడిని అందుకున్నారు. ఇక దీర్ఘకాలం విషయానికి వస్తే ఐదేళ్ల లో ఈ ఎనర్జీ స్టాక్ తన ఇన్వెస్టర్లకు 3173 శాతం భారీ రాబడిని అందించి మల్టీబ్యాగర్ గెయిన్స్ తెచ్చిపెట్టింది. బ్రోకరేజీల మాట ఇదే.. ఈ తరుణంలో సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ షేర్లపై ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జేఎం ఫైనాన్షియల్ తన అంచనాలను వెల్లడించింది. ముందుగా రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీ షేర్లకు తీగ్రరేటింగ్ అందిస్తూ ఒక్కో షేరుకు టార్గెట్ ధరను రూ.81గా ఫిక్స్ చేసింది. సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ తన వృద్ధి సామర్థంపై మార్కెట్లకు ఇన్వెస్టర్లకు ఆశాజనక సంకేతాలను పంపుతోం దని బ్రోకరేజ్ వెల్లడించింది. వ్యాపార వృద్ధి, భౌగోళిక విస్తరణ కోసం సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ సానుకూల చర్యలు తీసుకుంటోందని బ్రోకరేజ్ వెల్లడించింది. ప్రస్తుతం రెన్యూవబుల్ ఎనర్జీ కోసం కొనసాగుతున్న బూమ్ రానున్న 34 ఏళ్ల పాటు కొనసాగుతుందని ఇంధన రంగంలోని నిపుణులు చెబుతున్నారు.






## 11% పెరిగిన ఇళ్ల ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు వార్షిక ప్రాతిపదికన సగటున 11 శాతం మేర (హౌసింగ్ ధరలు) పెరిగినట్లు ఓ నివేదిక వెల్లడించింది. జులై-సెప్టెంబర్ త్రైమా సికంలో అత్యధికంగా ఢిల్లీరాజధాని ప్రాంతంలో ఈ పెరుగుదల 32శాతంగా నమో దైంది. ఆయా నగరాల్లో వార్షిక ప్రాతిపదికన సగటున గృహాల ధరలు 11 శాతం పెరిగాయని, ఇంత చదరపు అడుగు సగటు రూ.11 వేలకు చేరిందని (కార్పెట్ ఏరియాను పరిశీలిస్తుంది) నివేదిక. 2021 నుంచి వరుసగా 15వ త్రైమాసికం లోనూ ఈ పెరుగుదల నమోదైందని, ఢిల్లీలో అత్యధికంగా ఈ పెరుగుదల 32 శాతం మేర పెరిగి సగటు ధర రూ.11,438కి చేరిందని నివేదిక పేర్కొంది. బెంగళూరులో ఒక్కో ఎస్ఎఫ్టి రూ.9,471 నుంచి రూ.11,743కు చేరిందని నివేదిక. త్రైమాసికంలోనూ ఈ పెరుగుదల నమోదైందని, అమ్మకానికి 10 లక్షల ఇళ్లు దేశంలో 8 ప్రధాన నగరాల్లో 10 లక్షల యూనిట్లు విక్రయం కావాల్సి ఉందని నివేదిక నివేదిస్తుంది. వార్షిక ప్రతిపదికన ఈ సంఖ్య తగ్గుతూ వస్తోందని అత్యధికంగా ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్ లోనే దాదాపు 40 శాతం ఇళ్లు అమ్ముడవ్వాల్సి ఉందని నివేదిక పేర్కొంది. హైదరాబాద్‌లో ఈ తరహా ఇళ్ల వార్షిక ప్రాతిపదికన 28 శాతం పెరిగినప్పటికీ, త్రైమాసిక ప్రాతిపదికన తగ్గుముఖం పట్టినట్లు నివేదిక.

## రిలయన్స్, ఓఎన్‌జిసిలకు బిగ్ రిలీఫ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న విండ్ ఫాల్ ట్యాక్స్‌ను రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంటుంది. ఒప్పందం గత క్రమంగా కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ఎట్టకేలకు తన నిర్ణయాన్ని ప్రకటించింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తాజా నిర్ణయంతో రిలయన్స్, ఓఎన్‌జీసీలకు భారీ ఊరట లభించినట్లయింది. దీంతో ఆయా కంపెనీల రిఫైనింగ్ మార్జిన్లు పెరుగుతున్నాయి. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్), క్రూడ్ ఉత్పత్తులు ఎగుమతులపై 2022 జులై 1 నుంచి కేంద్రం విండో ఫాల్ ట్యాక్స్ విధిస్తోంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో ఆయా కంపెనీలకు పెద్దఎత్తున లాభాలు వస్తుండడంపై విధించే పన్నునే విండ్ ఫాల్ ట్యాక్స్‌గా ప్రకటించింది. రెండువారాల సగటు చమురు ధరల ఆధారంగా ప్రతి 15 రోజులకోసారి ప్రభుత్వం ఈ రేట్లను సవరిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో విండ్‌ఫాల్ ట్యాక్స్ రద్దు చేయాలని కేంద్రం నిర్ణయానికొచ్చింది. దీనితోపాటు పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై ప్రభుత్వం విధిస్తున్న రోడ్డు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్సును కూడా రద్దు చేసింది. విండ్‌ఫాల్ రద్దు వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 1.30 శాతం లాభంతో రూ.1309 వద్ద ట్రేడవుతోంది.



## ఒకే రోజు 3,200 ఓలా స్టోర్లు..

**ముంబై, డిసెంబరు 2:** భారతదేశంలో ఇవి రంగంలో పెద్ద మార్పులు జరుగుతున్నాము. ఈ క్రమంలో పోటీ సైతం ఎక్కువగానే ఉన్నందున దీనిని తట్టుకునేందుకు, కస్టమర్లకు మరింతగా చేరువకావాలని ఓలా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ తనస్టోర్ల ఏర్పాటుతో పాటు సర్వీస్ మెరుగుపరచటంపై దూకుడు పెంచింది. దేశంలో అతిపెద్ద ఇవి టూవీలర్ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ డిసెంబర్ 20, 2024 నాటికి తన స్టోర్ నెట్‌వర్క్‌ను 4,000కి పెంచింది. 3,200కి పైగా కొత్త స్టోర్లు తెరవబోతున్నందున ఓలా దేశంలోని అన్ని పిన్‌కోడ్‌లను కవర్ చేస్తూ అతిపెద్ద ఇవి పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. ఇది దేశంలో యాక్సెస్, వృద్ధి, స్వీకరణను ప్రోత్సహిస్తుంది. దేశవ్యాప్తంగా కంపెనీ సర్వీస్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తూ, కొత్తగా ప్రారంభించిన అన్ని స్టోర్‌లు సర్వీస్ ఫెసిలిటీలతో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. దీంతో కంపెనీ తన స్టోర్లను ఏకంగా నాలుగు రెట్ల వేగంతో విస్తరించింది. దేశం ప్రస్తుతం ఎలక్ట్రిక్ మొబిలిటీవైపు వేగంగా కదులుతోందని ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ భవిష్ అగర్వాల్ పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా తాము స్టోర్ నెట్ వర్క్ విస్తరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో విస్తృత డి2సి నెట్ వర్క్‌తో పాటు నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్ కింద టచ్‌పాయింట్‌లు, టైర్-1 నగరాలను దాటి దేశం మొత్తాన్ని కవర్ చేయనున్నట్లు వెల్లడించారు. వీటి ధరలు సాధారణ మధ్య తరగతి వినియోగదారులకు అందుబాటులో రూ.40వేల నుంచి రూ.65 వేల మధ్య ఉంటాయని కంపెనీ వెల్లడించింది. ఇది గ్రామీణ, సెమీ అర్బన్ కస్టమర్లను టార్గెట్ చేసి విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి డెలివరీలను 2025 ఏప్రిల్-మే మధ్య నుంచి ప్రారంభించాలని చూస్తోంది. కస్టమర్లు కేవలం రూ.499 చెల్లించి తమ ఇవిని బుక్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది. కంపెనీ ప్రస్తుతం అమ్మకాలతో పాటు యూజర్ ఎక్స్ పీరియన్స్ మెరుగుపరచటంపై దృష్టిసారించినట్లు ప్రకటించింది. ఇప్పుడు 'ఇవి' స్వీకరణను వేగవంతం చేయడానికి రోల్‌అవుట్ ప్లాన్‌ను రెట్టింపు చేస్తోంది. భారీస్టోర్ విస్తరణ, సేవా కేంద్రాలతో పాటు, కంపెనీ ఇటీవల ప్రారంభించిన హైపర్‌సర్వీస్ చొరవకు ఊపందుకుంటుంది. అదనంగా ఓలా 2025చివరి నాటికి సేల్స్‌అండ్‌సర్వీస్‌లో 10 వేలమంది భాగస్వాములను ఆన్‌బోర్డ్‌చేయడానికి నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టింది.




# వాణిజ్యం

## అదానీ గ్రీన్ ఎనర్జీ ర్యాలీ

**ముంబై, డిసెంబరు 2:** అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ షేర్లు తమ బలమైన ర్యాలీని కొనసాగిస్తున్నాయి. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో అదానీ గ్రీన్ కంపెనీ షేర్లలోని దూకుడు ర్యాలీ కూడా కొనసాగింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేర్లు దాదాపు 9 శాతానికి పైగా పెరిగి రూ.1447.70 స్థాయికి చేరుకున్నాయి. దీంతో అదానీ స్టాక్ కేవలం నాలుగు ట్రేడింగ్ సెషన్ల లోనే పెట్టుబడిదారులకు 61 శాతం రాబడిని తెచ్చిపెట్టింది. అయితే దీనికి కారణంగా గ్రూప్ సీఎఫ్ఓ జుగేషిందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలేనని తెలుస్తోంది. వచ్చే ఏడాది ఏప్రిల్ మరియు జూన్ మధ్య కాలంలో రద్దు చేసిన డాలర్ బాండ్‌ను పునరుద్ధరించడాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇతర గ్రూప్ సంస్థలు కూడా ఏడాదిలోపు పబ్లిక్ బాండ్ విక్రయాలను అన్వేషించవచ్చని సింగ్ స్పష్టం చేశారు. అయితే దీనికి కొద్దిరోజుల ముందు అదానీ గ్రీన్ కంపెనీపై అమెరికాలో లంచాల ఆరోపణలు దర్యాప్తులో రావటంతో కంపెనీ తన 600 మిలియన్ డాలర్ల బాండ్ విక్రయాలను ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం గౌతమ్ అదానీ, ఇతర గ్రూప్ ఇతర గ్రూప్ ఎగ్జిక్యూటివ్‌లపై ఎలాంటి లంచం ఆరోపణలు లేవని భారతీయ కంపెనీ పేర్కొంది. ఇదే క్రమంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో కంపెనీలు రాబోయే 12 నెలల వరకు అన్ని రుణ సేవల అవసరాలను కవర్ చేయడానికి తగినంత లిక్విడిటీని కలిగి ఉన్నాయని సీఎఫ్ఓ వెల్లడించారు. దీంతో అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ షేర్లు రికార్డు సమయంలోనే లంచాల ఆరోపణలతో చూసిన నష్టాలను తిరిగి కవర్ చేశాయి. దీంతో ఇన్వెస్టర్లు సైతం హర్షం వ్యక్తంచేస్తున్నారు. కంపెనీ అమెరికా కోర్టు ఆరోపణలను ఇప్పటికే ఖండించిన సంగతి తెలిసిందే. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్.. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ఉన్నప్పటికీ అదానీగ్రూప్ లిస్టెడ్ స్టాక్స్ హవా మాత్రం బులిష్ గానే కొనసాగుతోంది. ఏపిసెజ్ ఇన్వెస్టర్ డే2024 లో పాల్గొన్న బ్రోకరేజీలు బలమైన వృద్ధి అంచనాల మధ్య అదానీ పోర్ట్స్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ షేర్లకు 63 శాతం వరకు పెరగవచ్చని తమ టార్గెట్ ధరలను అందించాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.